తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-1-2019 శనివారం సంపుటి : 24 సంచిక : 344 పేజీలు :16 వెల : 6.50

Lalithaa
లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-1-2019 శనివారం సంపుటి : 24 సంచిక : 344 పేజీలు :16 వెల : 6.50

పేదలకు సంక్రాంతి కానుక

ఈ నెల నుంచే పింఛన్ల పెంపు



54,14,592 మందికి లబ్ధి
దివ్యాంగులకు రు.1500ల నుండి రూ.3వేలకు పెంపు
డయాలసిస్ రోగులకు ఇక రూ. 3వేలు

అమరావతి, జనవరి 11, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదవారికి పెద్ద కానుకనందించారు. ఫింఛన్లు రు.2వేలకు పెంచుతూ సిఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రకటనతో దివ్యాంగులకు ఇచ్చే ఫింఛచన్ మొత్తం రు.1500ల నుండి రు.3వేలకు పెరగనుంది. 80శాతం వైకల్యమున్న దివ్యాంగులకు, ట్రాన్స్‌జెండర్లకు ప్రస్తుతం రు.1500గా వున్న పింఛన్ మొఉత్తం ఇప్పుడు రు.3వేలు కాబోతోంది. డయాలసిస్ రోగులకు ఇచ్చే ఫింఛన్ రు.2500 నుండి రు.3,500లకు పెరగనుంది. జనవరి నెలనుండే పెంచిన ఫింఛన్ చెల్లింపుతో 54,14,592 మంది ఫింఛన్ దారులకు లబ్ధి చేకూరనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014లో అధికారానికి వచ్చే ముందు ఫింఛన్ నెలకు రు.200 మాత్రమే వుండేది. ముఖ్యమంత్రిగా ఆయన ప్రమాణస్వీకారం చేయగానే రు.1000లకు పెంచుతూ నిర్ణయం ప్రకటించడంతో పేదల్లో భరోసా పెరిగింది. కేంద్రం ఇంతకాలం ఆర్థికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తగినంత నిధులివ్వకున్నా ఉన్న వనరులను సమర్ధంగా వినియోగించుకుంటూ సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారు సిఎం చంద్రబాబు. 2014 అక్టోబర్2న గాంధీజయంతి రోజునప్రారంభమైన ఎన్‌టిఆర్ భరోసాపథకం తాజా పెంపుతో ≫13



ఐకానిక్ బ్రిడ్జి నమూనా

'కృష్ణ'పై భారీ బ్రిడ్జి
పవిత్ర సంగమం నుండి అమరావతిదాకా
ప్రాజెక్టువ్యయం రూ. 1387 కోట్లు

విజయవాడ, జనవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర విభజనానంతరం నిధుల లేమితో సతమతమవుతున్నప్పటికి తెలుగుదేశం ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ఇప్పటికే రాజధాని అమరావతి నిర్మాణంతో ప్రపంచస్థాయిలో రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ఈ మేరకు రాజధాని అమరావతిని కలుపుతూ పవిత్ర సంగమం వద్ద నుండి రు.1387 కోట్ల వ్యయంతో నిర్మించబోయే ఐకానిక్ బ్రిడ్జ్‌కు శంకుస్థాపన చేయనున్నారు. 3.20 కి.మీ పొడవున ఆరులైన్లతో వంతెన నిర్మించనున్నారు. దీనిపై నడకకోసం రు.2.5 మీటర్ల వెడల్పున రహదారినిర్మిస్తారు. కేబుళ్ల ఆధారంగా ≫13

రూ.70వేల కోట్ల పెట్టుబడులు

అదాని గ్రూప్‌ల కంపెనీరాక
భారీడేటా పార్కు ఒప్పందం
లక్షమందికి ఉపాధి అవకాశాలు
విశాఖలో 500 ఎకరాల్లో పవర్ ప్రాజెక్టు
మొదటిదశలో 50వేల కోట్ల ఖర్చు



అదాని గ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకుంటున్న సిఎం చంద్రబాబు

అమరావతి,జనవరి11,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : దేశంలోనే రిలయన్స్ గ్రూప్‌లతో పోటీపడుతున్న అదాని గ్రూప్‌లకు చెందిన భారీపరిశ్రమలను ఏపిలో నెలకొల్పడానికి ఆగ్రూప్‌ల చైర్మన్ గౌతం అదాని రూ.70వేల కోట్లతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో శుక్రవారం ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అదాని గ్రూప్‌లతో ఏపిలో విశాఖపట్టణంలో 500 ఎకరాల్లో పవర్ ప్రాజెక్టు,అమరావతిలో బిల్డింగ్ డేటాపార్కు,సోలార్ డెవలప్‌మెంట్ డేటాసెంటర్ పార్కులను నెలకొల్పనున్నట్లు ఒప్పందం చేసుకున్నారు.మొదటి ఫేజ్ క్రింద రూ.10వేల కోట్లనుంచి రూ.50వేల కోట్లు ఖర్చు చేయనున్నారు.20 ఏండ్లలో రూ.70వేల కోట్లు ఖర్చుచేయడానికి అదాని గ్రూప్ సంస్థలు ముందు కొచ్చాయి. అదాని గ్రూప్‌ల అధినేత గౌతం అదాని ప్రధానమంత్రి నరే ంద్రమోదీకి అత్యంత సన్నిహితుడు 1988లో గుజరాత్,అహ్మదాబాద్‌లో భారీ పెట్టుబడులతో పరిశ్రమలను ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా రిలయన్స్ గ్రూప్‌లు అదాని గ్రూప్‌లు వ్యాపారరీత్యా పోటీపడుతున్నారు.అదాని గ్రూప్‌ల రాకకోసం ముఖ్యమంత్రి తనయుడు రాష్ట్ర ఐటీ శాఖమంత్రి లోకేష్ అదాని గ్రూప్‌ల యాజమాన్యంతో సంప్రదింపులుచేస్తూ విశాఖ, అమరావతి నిర్మాణాలు, అభివృద్ధి అనతికాలంలోనే ఆశించిన అభివృద్ధిపై గౌతం అధానితో అతిరహస్యంగా చర్చలు జరిపి ఆ గ్రూపుల పరిశ్రమలను ఏపిలో నెలకొల్పడానికి ఒప్పందాల వ్యవహారాన్ని గోప్యంగా ఉంచారు.గౌతం అదాని ఆయన సతీమణి డాక్టర్ ప్రీతి జి.అదానీలు ఏపి పరిపాలనా విధానం,ఏపిలో పెట్టుబడులు,ఏపిలో నెలకొల్పుతున్న పరిశ్రమలు తదితరాలపై ఆరాతీసి నాలుగున్నరేళ్ళలో దేశంలో ఏరాష్ట్రంలో జరగని అభివృద్ధి జరిగిందని భావించి గౌతం అధాని ఏపిలో డేటా సెంటర్‌ను నెలకొల్పుతున్నారు.అసాధారణ రీతిలోఅదాని ఏపిలో పరిశ్రమల ఏర్పాటుపై ≫13

అంతర్రాష్ట్ర ఉపాధ్యాయుల బదలీలకు శ్రీకారం
ఎపి, తెలంగాణల్లో 37మంది బదలీ

అమరావతి,జనవరి11,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: అంతర్ రాష్ట్ర ఉపాధ్యాయుల బదిలీలకు విభజన చట్టం అమలు హామీకమిటీ, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగున్నరేళ్ళ తర్వాత అంతర్ రాష్ట్ర ఉపాధ్యాయుల బదిలీలకు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శ్రీకారం చుట్టారు. విభజన చట్టం అమల్లో భాగంగా ప్రభుత్వంలో అన్ని శాఖలకు చెందిన ఐఎఎస్,ఐపిఎస్‌లు మొదలుకొని నాల్గవ తరగతి ఉద్యోగుల బదిలీలు పూర్తిచేసి దాదాపు నాలుగేళ్ళయినా,పాపం రెండు రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీల విషయంలో రెండు ప్రభుత్వాలు నిర్లక్ష్యంతో తీవ్రజాప్యం చేశారు.రెండు రాష్ట్రాలకు చెందిన ప్రాంతాలు ఉమ్మడిగా ఉన్న సమయంలో ఏపికి చెందిన పలువురు జీవనాధారంకై హైదరాబాదులో స్థిరపడ్డారు.అంతేకాకుండా చాలా సంఖ్యలో వివాహాలు చేసుకొన్న వారు రెండు రాష్ట్రాల్లో పనిచేస్తున్నారు.ప్రత్యేకించి రాయలసీమ జిల్లాలకు చెందిన చాలామంది నిరుదోగ్య యువత వివిధ పోటీ పరీక్షలకు వెళ్ళి చివరికి ఉపాధ్యాయ పోస్టులకు పరీక్షల్లో ఎంపికై తెలంగాణ జిల్లాల్లో పనిచేస్తున్నారు.రాష్ట్ర విభజనతో ఉపాధ్యాయుల బదిలీల పై రెండు ప్రభుత్వాలు గాలికి వదిలేశాయి.వాస్తవంగా ఈ ఉపాధ్యాయులు ఇరు రాష్ట్రాల్లో వివాహాలు చేసుకోవడం,నాన్ లోకల్ కోటా కింద ఎంపికైన ఉపాధ్యాయులు ఎప్పిటికైనా 610 జీవోతో తమసొంత ప్రాంతాలకు ≫13



నిందితుడు శ్రీనివాస్‌ను జైలుకు తరలిస్తున్న దృశ్యం

జగన్ కేసులో నిందితుడు
కోర్టుకు హాజరు
7 రోజుల పాటు ఎన్ఐఏ కస్టడీకిస్తూ ఆదేశాలు

విజయవాడ సిటీ,జనవరి 11,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రతిపక్షనాయకులు జగన్మోహనరెడ్డిపై హత్యాయత్నం కేసులో నిందితుడైన శ్రీనివాస్‌ను శుక్రవారం ఎన్ఐఎ అధికారులు విజయవాడ ఇన్‌ఛార్జి మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి శ్రీనివాస్‌కు ఈ నెల 25 వరకు రిమాండును విధించారు. ఈ నేపథ్యంలో శ్రీనివాస్‌ను తదుపరి విచారణ నిమిత్తం 7రోజుల పాటు తమ కస్టడీకివ్వాల్సిందిగా కోరుతూ ఎన్ఐ ఛీఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారి న్యాయమూర్తి ముందు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా పిటీషన్‌ను దాఖలు చేశారు. దానిపై న్యాయమూర్తి కేసులో నిందితుడైన శ్రీనివాస్‌ను వివరణ కోరగా,తన కేసును వాదించడానికి తాను న్యాయవాదిని ఏర్పాటు చేసుకున్నానని, తన న్యాయవాది సమక్షంలో తనను విచారిస్తే తనకెటువంటి అభ్యంతరంలేదని ఎన్ఐఎ అధికారులు ≫13

అడకత్తెరలో సిబిఐ

సంస్థలో అంతర్యుద్ధం
నాటకీయ మలుపులు
సిడిఐ డైరెక్టర్ అలోక్‌వర్మ రాజీనామా
ఆస్తానాపై ఎఫ్ఐఆర్ కొట్టివేతకు ఢిల్లీ హైకోర్టు తిరస్కృతి
10వారాల్లోపు దర్యాప్తుచేయాలని ఆదేశం



న్యూఢిల్లీ, జనవరి 11: సిబిఐ డైరెక్టర్అలోక్‌వర్మ, ఆయన డిప్యూటి రాకేష్ ఆస్తానాలమధ్య నెలకొన్న అగాథం చివరకు ఆ సంస్థను సమగ్ర ప్రక్షాళన చేయాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. రెండురోజులక్రితమే సుప్రీంకోర్టు సెలవుపై వెళ్లాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించిన సిబిఐ డైరెక్టర్ అలోక్‌వర్మను తిరిగి నియమిస్తూ ఆదేశాలచ్చినా ఆయన్ను కొనసాగించాలా వద్దా అన్నది ఎంపిక కమిటీకి వదిలేసింది. దీనితో రెండురోజులపాటు అత్యవసరంగా సమావేశంఅ యిన ఎంపిక కమిటీ ఆయన్ను తొలగించింది. ఈ పరిణామాలకు వ్యాకులతచెందిన డైరెక్టర్ అలోక్‌వర్మ రాజీనామా లేఖను వ్యక్తిగత నియామకాలు, శిక్షణ శాఖకార్యదర్శికి పంపించారు. సిబిఐ డైరెక్టర్‌గా ఆయన్ను తొలగించి ఫైర్‌సర్వీసెస్, సివిల్ డిఫెన్స్,హోంగార్డుల విబాగానికి డైరెక్టర్ జనరల్‌గా నియమిస్తూ డిఒపిటి ఆదేశాలు జారీచేసింది. డైరెక్టర్ తన రాజీనామాలేఖలో సహజన్యాయానికి గండిపడిందని వ్యాఖ్యానించారు. మొత్తం న్యాయపరమైన జోక్యంతో మరోవైపు స్పెషల్ డైరెక్టర్ఆసా_నాపై నమోదయిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసేందుకు ఢిల్లీ హైకోర్టు తిరస్కరించి,ఆయనపై దర్యాప్తును కొనసాగించాలని ఆదేశించింది. సిబిఐ డిప్యూటి ఎస్‌పి దేవేందర్‌కుమార్, మధ్యవర్తి మనోజ్‌ప్రసాద్‌లపై కూడా ఎఫ్ఐఆర్ కొట్టివేసేందుకు తిరస్కరించడంతో సిబిఐలో ఈ అంతర్యుద్ధం కొత్తమలుపులు తిరిగినట్లయింది. కోర్టు మధ్యంతర రక్షణనిచ్చేందుకుసైతం తిరస్కరించింది. అయితే సిబిఐని మాత్రం రెండువారాలపాటు యధాతధ స్థితిని కొనసాగించాలని ఆదేశించింది. సిబిఐ డైరెక్టర్‌గా అలోక్‌వర్మను తప్పించిన తర్వాత జరిగినపరిణామాల నేపథ్యంలో మరోపక్క ఆస_నా తనకు రక్షణ కల్పించాలని, తన అరెస్టును నిలిపివేయాలనికోరుతూ దాఖలుచేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు జస్టిస్ నజ్మి వాజిరి సిడిఐ డిఎస్‌పి దేవేందర్‌కుమార్, మధ్యవర్తి మనోజ్‌ప్రసాద్‌లపై ఎఫ్ఆర్‌ను కొట్టివేసేదిలేదని స్పష్టంచేసారు. ఆస్తానా, దేవేందర్‌కుమార్‌లపై పదివారాల్లోపు దర్యాప్తుపూర్తిచేయాలని ఆదేశించారు. నేరం రుజువయ్యేంతవరకూ న్యాయస్థానం ప్రతి వ్యక్తిని అమాయకునిగానే భావిస్తుందని వ్యాఖ్యలుచేసింది. ఎఫ్ఐఆర్‌లోన మోదుచేసిన అంశాలు విచారణ చేయదగినవేనని నేరంరుజువయ్యేంతవరకూ అమాయకునిగానే పరిగణించాల్సి ఉందని విశ్లేషించింది. ఆస్తానా, కుమార్,ప్రసాద్‌లు తమపై దాఖలుచేసిన ఎఫ్ఐఆర్‌ను సవాల్‌చేస్తూ దాఖలుచేసిన పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పు ఇపుడు సిబిఐలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆస్తానాను నేరపూరిత కుట్ర, అవినీతి, అనైతిక ప్రవర్తన అభియోగాలపై కేసులునమోదు చేసారు. అవినీతినిరోధకచట్టంపరిధిలోకూడా పలుసెక్షన్లకింద నమోదుచేసిన సంగతి తెలిసిందే.హైదరాబాద్‌కేంద్రంగా ఉన్న బిజినెస్‌మెన్ సతీష్ బాబు సానా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ ≫13



జర్నలిస్టు హత్యకేసులో డేరాబాబా దోషి
మరో ముగ్గురూ దోషులేనని తీర్పు.. 17న శిక్షలు ఖరారు 13వ



హెచ్1బి వీసా అభ్యర్థులకు
అమెరికా పౌరసత్వం!
వీసా ఆంక్షల సడలింపునకు ట్రంప్ యోచన

న్యూఢిల్లీ, జనవరి 11: అమెరికాలో ఉన్న ప్రవాసభారతీయుల్లో హెచ్1బీ వీసా వర్కర్లకు అమెరికా పౌరసత్వం కల్పిస్తామని అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మామీ ఇచ్చారు. హెచ్1బి వీసా కింద అమెరికా కంపెనీలు విదేశీ ఉద్యోగులను, వృత్తినైపుణ్యం ఉన్న కొలువుల్లో నియమించుకునేందుకు అవకాశాలు కల్పిస్తోంది. శుక్రవారం డొనాల్డ్‌ట్రంప్ మాట్లాడుతూ తన పాలనా యంత్రాంగం హెచ్1బి వీసా పథకంలో మార్పులు తీసుకువస్తున్నదని వెల్లడించారు. పౌరసత్వంలోనికి నేరుగా అనుమతించేవిధానాన్ని కూడాపరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. కాంగ్రెస్ ప్రతినిదులసభలో డెమొక్రాట్లనుండి మెక్సికో సరిహద్దుగోడ నిర్మాణంపై తీవ్ర అభ్యంతరాలు, వ్యతిరేకత ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇపుడు హెచ్‌వన్‌బి వీసా కొంత వెసులుబాటునిస్తుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

హెచ్1బిఉన్న ఉద్యోగులు అమెరికాలో ఉన్నవారికి విదిగా పౌరసత్వం లభిస్తుందని, అంతేకాకుండా వీసావిధానం సరళీ కృతంచేస్తున్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా విదేశాలకు సంబంధించి నంతవరకూ ప్రతిభ ఉన్న అత్యంత నైపుణ్యం కలిగిన ఉద్యోగులను అమెరికాలో అవకాశాలిచ్చేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు ట్రంప్ పేర్కొ న్నారు. అంతేకాకుండాప్రస్తుత వీసావిధానాన్ని సమూలంగాప్రక్షాళన చేస్తామని వెల్లడించారు. అమెరికాలో షట్‌డౌన్ నాలుగోవారంలోనికి ప్రవేశించింది. ట్రంప్ డిమాండ్‌కు అనుగుణంగా 5.7 బిలియన్ డాలర్లతో గోడ నిర్మాణంపై ట్రంప్ వెనక్కి తగ్గకపోవడం, డెమొక్రాట్లు సైతం ఈ నిధులమంజూరుకు అడ్డుకట్టవేయడం వంటిపరిణామాల నేపథ్యంలో హెచ్1బి వీసా సడలింపులు నిరసనను సద్దుమణిగేలా చేస్తాయని చెపుతున్నారు.



పందాలకు
కోళ్లు సై..
జోరుగా పోలీస్ హెచ్చరికల ప్రచారం
అయినా సాగుతున్న యత్నాలు

పాలకొల్లు, జనవరి 11, ప్రభాతవార్త: పశ్చిమగోదావరిజిల్లాలో కోడిపందాలకు ఏర్పాట్లు సాగిపోతున్నాయి. ఇప్పటికే పందాలకు పందెంకోళ్లను పందెంరాయుళ్లు సిద్ధం చేసుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బోగి, సంక్రాంతి, మఖరసంక్రాంతి, కనుమ, ముక్కనుమ నాలుగు రోజుల పాటు కోడిపందాలు నిర్వహించడం ఏటా వస్తున్న సాంప్రదాయం తెల్సిందే. ఏటా కోడిపందాలకు అనుమతులు లేవనటం, తర్వాత రాజకీయనాయకుల గ్రీన్‌సిగ్నల్‌తో పోలీసులు చేతులెత్తేయడంతో పందాలు నిర్వహించడం షరా మామూలైపోతోంది. జిల్లాలో నరసాపురం, పాలకొల్లు, భీమవరం, యలమంచిలి, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, తాడేపల్లిగూడెం, తణుకు, లింగపాలెం, నల్లజర్ల, టినర్సాపురం,గణపవరం, దెందులూరు, ఉంగుటూరు తదితర మండలాల్లో కోడి పందాలు జోరుగా సాగుతుంటాయి. ఇప్పటికే భరులను వేళం పాటలో పెట్టుకుంటున్నట్లు తెల్సింది. బరులు రూ.50లక్షల దాకా వేళంపాట పలుకుతుంటాయని తెలుస్తోంది.కాకి, డేగ, పర్ల, నెమలి తదితర పేర్లతో పెంచే కోడిపుంజుల ధరలు కూడా రూ.5వేల నుండి రూ.50వేలకు పైబడి ధరలు పలుకుతుంటాయి. ఇప్పటికే కొందరు ఆన్‌లైన్ ద్వారాను, కొందరు ప్రత్యక్షంగాను కోడిపుంజలను కొనుగోలు చేసుకుంటున్నారు. ఈ సారి కూడా పందాల బరుల ప్రాంతంలో పేకాట, గుండాట, కోతాట, మద్యం విక్రయాలు యధేచ్ఛగా సాగుతాయని ప్రచారం సాగుతోంది.

కోట్లాదిరూపాయిలు చేతులు మారతాయనితెలుస్తోంది. ఇదేవిదంగా తూర్పు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోకూడా యదేచ్ఛగా పందాలనిర్వహణకు ఏర్పాట్లు సాగుతున్నాయని ప్రచారం సాగుతోంది. ఎన్నికల సంవత్సరంలో ≫13

తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మూర్ఖులు మాత్రమే చేస్తుంటారు.

- విలియం కాంటన్

ధూమపానాన్ని నియంత్రించలేమా?


ధర్మాధర్మాలు తెలియవనికావు. ఒకటి ఒంటబట్టడంలేదు. మరొకటి వదిలి పెట్టడంలేదు. పొగాకు విషయంలోపాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతున్నది. పొగాకు వినియోగం, ఎంతటి అనర్థాలకు దారితీస్తున్నదో ఎన్నికోట్ల కుటుంబాల ఉసురు తీస్తున్నదో పాలకులకు తెలియంది కాదు. సిగరెట్లు, బీడీలు,చుట్టలు తాగడంవల్ల భారతావనిలోక్లోటాదిమంది అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలవుతున్నారు.మరెందరో కృంగి కృశించి మంచానికే పరిమితమై శాశ్వత రోగపీడితులై పరలోకానికి పయనం కడుతున్న విషయం తెలియంది కాదు.అయినా ఒక పక్క పొగాకును ప్రోత్సహిస్తూ మరొకపక్క నిషేధించేందుకు అడుగులు వేయడం ఎంతవరకూ సమంజసమో అర్థం కాదు. పాలకులు ఇలాంటి విషయాలు నిర్ణయాలు తీసుకునేటపుడు సమగ్ర అధ్యయనంచేసి తాము చేసే చట్టాలవల్ల ఎందరికి బాధకలుగుతుంది? మరెందరికి ఊరటకలుగుతుందనే విషయాన్ని పరిశీలించి,పరిశోధించి నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? తదితర అంశాలు పరిగణనలోనికి తీసుకుని అడుగులు వేయాలి. అంతేకాదు తాము చేసే చట్టాల అమలు సాధక బాధకాలు సాధ్యా సాధ్యాలు అసలా చట్టాన్ని అమలుచేసే సామర్థ్యం అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టంచేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధిస్తూ గతంలో కేంద్ర ప్రభుత్వంచేసిన చట్టం సమగ్ర అధ్యయనం అనంతరం విడుదలచేసారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే మరొకటి పిశాచి. అందులో మరోవాదనకు తావులేదు. మద్యపానాన్ని పెంచిపోషిస్తూ ఆదాయవనరుగా మలుచుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో చట్టంచేయడం నియంత్రించేం దుకు చర్యలు చేపట్టడం కొంతలో కొంతమేలని చెప్పవచ్చు. మద్యపానం కంటే ధూమపానం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నదనేది కాదనలేని వాస్తవం. బీడి సిగిరెట్లు తాగేవారే కాదు వారు పీల్చి వదలిన పొగతో మరెందరో రోగపీడితులౌతున్నారు. ఊపిరితిత్తుల కేన్సర్,గుండెజబ్బులు మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువని వైద్యనిపుణుల అధ్యయనంలో తేలింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 120కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారు. భారతదేశానికి సంబంధించి దాదాపు 20 కోట్లమందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీ తాగేవారే ఎక్కువమంది ఉన్నారు. బీడీలు సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై తర్వాత అలవాటుగా మారిపోతున్నాయి. 15ఏళ్ల వయసులోనే ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది వీటివల్ల రోగాలబారిన పడుతుంటే లక్షలాదిమంది అసువులు బాస్తున్నారు. మరో ఐదేళ్లలో ఏటా పది పదిహేనులక్షల మందివరకూ ఈ వ్యవసనానికి బలికాక తప్పదని వైద్యనిపుణుల అధ్యయనంలో వెల్లడి అయింది. సిగరెట్‌పొగలో 4800కిపైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణం అవుతున్నాయి. గత రెండుమూడు దశాబ్దాలుగా ఈ పొగను పారద్రోలేందుకు పాలకులు శ్రద్ధకనబరుస్తున్నారు. అందుకు అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారికుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో బీడీ కట్టలపై భయంకొలిపే పుర్రెబొమ్మ, శవంబొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీచేసారు. దీనితో దేశవ్యాప్తంగా బీడికార్మికుల నుంచి తీవ్రవ్యతిరేకత వ్యక్తం అయింది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. వాస్తవంగా బీడిపరిశ్రమప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న లక్షలాదిమంది గిరిజన కుటుంబాల బీడి ఆకుల సేకరణ ప్రధాన ఆదాయవనరుల్లో ఒకటి. దశాబ్దాలుగా అవి కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడి వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకమే అనిపిస్తుంది. దీనితో వారంతా సంఘటితమై ఎదురుతిరగడం రాజకీయ ఒత్తిళ్లు తోడు కావడంతో విరమించుకున్నారు. మళ్లీ కొన్నాళ్ల తర్వాత బహిరంగప్రదేశాల్లో అయినా ధూమపానాన్ని నిషేధించాలన్న తలంపుతో 2003 పొగాకు ఉత్పత్తుల చట్టం ప్రకారం నోటిఫికేషన్ జారీచేసారు. దీనిపై పలు వ్యాపార సంస్థలు ముఖ్యంగా హోటళ్ల సంఘం న్యాయస్థానాల్లో కేసులు వేసాయి. ఈ ఉత్తర్వులు అమలు చేయడం సాధ్యంకాదని అప్పట్లో బీహార్, మహారాష్ట్ర తేల్చిచెప్పాయి. మరికొన్ని రాష్ట్రాలు గడువును పొడిగించాయి. చట్టంలో కూడా బహిరంగప్రదేశాల్లో రోడ్లు చేర్చకపోవడం పెద్ద లోపంగా కనిపించింది. ఇక పొగాకు ఉత్పత్తులపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. భారత దేశంలో ఏటా దాదాపు 30వేల కోట్ల రూపాయలకు పైగా పొగాకు వ్యాపారం జరుగుతున్నదని అంచనా. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కూడా గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి ఖమ్మం తదితర జిల్లాల్లో ఉచితంగాపొగాకు నేటికీ పండిస్తున్నారు. ప్రభుత్వమే ప్రోత్సాహకాలిచ్చి మరీ పొగాకు పంట సాగుచేసేందుకు అలవాటుచేసారు. ఎక్కడికక్కడ పొగాకు బ్యారన్లు వెలిసాయి. రైతులతోపాటు మరెందరో రైతుకూలీలుగా దీనిపై ఆధారపడి జీవిస్తున్నారు. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ఏమాత్రం ప్రయోజనం ఉండదు.

ముడుపుల సంస్కృతితో కాంగ్రెస్‌వారు సైనిక దళాలకు దశాబ్దాలుగా నష్టం కలిగించారు. లోపాయికారీ ఒప్పందం కుదిరితేనే ఆ సర్కారులో కొనుగోళ్లు జరిగేవి.




నరేంద్రమోడీ
ప్రధానమంత్రి

స్వలింగ సంపర్కం, వివాహేతర సంబంధాలను సైన్యంలో అనుమతించడం కుదరదు.చట్టానికి ఎవరూ అతీతం కాదు. సైన్యం సంప్రదాయ విధానాలను పాటిస్తుంది.



జనరల్ బిపిన్ రావత్
భారత సైన్యాధిపతి

ప్రజావాక్కు



జాతీయ పౌరుల పట్టిక

బంగ్లాదేశ్ ఆవిర్భావానికి ముందు అసోమ్‌లో అక్రమంగా ప్రవేశించిన వలసదారులను గుర్తించేందుకు ఎన్డీయే ప్రభుత్వం జాతీయ పౌరుల పట్టిక చేయించడం మంచి చర్యే అయినా అధికారుల వైఫల్యం కారణంగా ఈ కార్య క్రమం విఫల మైంది. ఎన్.ఆర్.సిలో పేర్లు నమోదు చేయించుకోలేకపోయిన నలభై లక్షల మందిలో అత్యధికులు హిందువులుకాగా, అక్రమ వలసదారులందరికీ ఎన్ఆర్‌సిలో చోటు లభించడం కారణంగా ఎవరో స్వదేశీయులో, ఎవరు పొరుగుదేశాల వలసదారులో తెలుసుకునే అవకాశం లేకపోయింది.దాంతో నాలికే కరుచుకున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు పౌరసత్వ సవరణ బిల్లును ఆమోదింపచేసి వలసదారులను గుర్తించాలి ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ బిల్లుకు రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత ఎదురై శాంతిభద్రతలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఇటువంటి సున్నితత్వ అంశాలలో ప్రభుత్వాలు రాజకీయాలను పక్కన పెట్టి మరింత జగరూకతతో వ్యవహరించాలి.

- పి.ప్రతాప్, శ్రీకాకుళం

చట్టసభలకు నాయిబ్రాహ్మణులు!

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70సంవత్సరాలైనా ఇంత వరకు ఆంధ్రప్రదేశ్ (తెలుగు రాష్ట్రం)లో నాయిబ్రాహ్మణ కులస్తులు చట్టసభలలో ఇంతవరకు అడుగుపెట్టకపోవడం ఒక చరిత్ర. పక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక,బీహార్‌లలో ముఖ్య మంత్రులుగా, కేంద్ర మంత్రులుగా యం.పి, యం. యల్.ఏలుగా పనిచేస్తున్నారు. మన ఇరు తెలుగు రాష్ట్రాల నుండి ఒక్కరంటే ఒక్కరు కూడా అడుగు పెట్టలేదు. రాష్ట్రంలో నాయిబ్రాహ్మణ సహకార సంఘాలు సుమారు పదివేలకుపైగానే ఉన్నాయి. ఈ సంఘాలను గుర్తించి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. అలాగే ప్రభుత్వ అద్దెగదులు, కరెంటు రాయితీలు ఇవ్వాలి.

-పరిటాల శ్రీనివాసరావు, పరిటాల

రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం

నేడు రిజర్వేషన్స్ అనే పదానికి అర్థం లేకుండాపోతుంది. బి.ఆర్.అంబేద్కర్ ఆదివాసీ దళిత బడుగు బలహీన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్స్ నేడు అగ్రవర్ణాలకు అవకాశం మారుతున్నాయి.కేంద్రప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్స్ బిల్లు పార్లమెంటు ఉభయసభలో ఆమోదించి పాస్ చేసింది. ఈ పరిణామక్రమం ఆదివాసీలకు దళితులకూ వారి అభివృద్ధికి జీవన విధానానికి ఆటకంగా మారింది.

-పూనెం రామకృష్ణ దొర,భద్రాద్రి కొత్తగూడెం

సేంద్రియ క్రిమిసంహారక మందులు

దేశంలో ఏటా విషపూరిత క్రిమిసంహారక మందుల ద్వారా దాదాపుగా ఇరవైవేల మంది మరణిస్తున్నారని, లక్షలాది మంది పరోక్షంగా తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ తాజానివేదికలో పేర్కొన్న అంశాలపట్ల ప్రభుత్వం తక్షణం స్పందించాల్సి ఉంది. అన్ని నిబంధనలకు విరుద్ధగా ఎలాంటి రక్షణ వ్యవస్థ లేకుండా ఈ తరహాలో పురుగుల మందుల వినియోగం జరుగుతోందంటే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణాలోపం, నియంత్రణా చర్యల లేమి ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అలాగే విషపూరిత క్రిమిసంహారక మందుల మిశ్రమాలు,మోతాదులు,రసాయనాల వినియోగంలో రైతులకు అవగాహన ల్పించడంలో, నిబంధనలకు నీళ్లొదిలి హానికలిగించే రసాయనాలను తయారు చేస్తున్న సంస్థలపై నిషేధం విధించడంలో వ్యవసాయ శాఖ పూర్తిగా విఫలమైంది. ఇప్పటికే బెల్జియం, ఫిన్లాండ్, న్యూజిలాండ్ వంటి చిన్న దేశాలు సేంద్రియ పద్ధతిలో క్రిమిసంహారక మందులను తయారు చేయడంలో చక్కని ప్రగతి సాధించాయన్న సదరు నివేదిక పట్ల ప్రభుత్వం కర్తవ్యన్ముఖులు కావాలి.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

పథకాల అమలులో నిర్లక్ష్యం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతుబంధు పథకం అధికారుల నిర్లక్ష్యధోరణి కారణంగా నత్తనడకన సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 50లక్షల మంది రైతులు ఈ పథకం కింద ఒదు చేసుకోగా పథకం ప్రారంభించిన మూడు నెలలో ఇప్పటి వరకు కేవలం 20 లక్షల మందికి పాక్షికంగా ఆన్‌లైన్ ద్వారా నగదును బదిలీ చేసారు. వీరికి పూర్తిస్థాయి నగదుతోపాటు మిగిలిన 30 లక్షల మందికి ఎప్పటికి నగదు బదిలీ అవుతుందనే విషయంలో వ్యవసాయశాఖ అధికారులు ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు.

-ఎన్.కృష్ణవంశి, హైదరాబాద్

సమర్థులను ఎన్నుకోండి

రాజకీయ నాయకులకి ప్రజల కష్టాలు ఎన్నికలప్పుడు గుర్తుకువస్తాయి. నోట్లరద్దు అయినప్పుడు ప్రజలు బారులు తీరారు. చాలా మంది పిట్టల్లా రాలిపోయారు. ఎవ్వరూ పట్టించుకోలేదు. కొందరు స్వామిజీలు హిందువులను నవీకరించి, పలానా పార్టీకి ఓటు వేయండని చెప్పడం దారుణం. కనుక ప్రజలు బాగా ఆలోచించాలి. ఓట్లు వేయాలి. ప్రలోభాలకు లొంగకూడదు.లి.

- వి.శశికళ, విశాఖజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ఏలినవారి నిర్వాకంతో వెక్కిరిస్తున్న ధరలు

వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే కొందరు దళారులు ఉన్నారనేది కూడా నిజం. అలా వ్యవహరిస్తే అందుకు వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి ప్రజల ఓట్లతో పదవులు ఎక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌఖ్యాలను అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే వారికి అర్థమవుతుంది. అలాగే ప్రజల సొమ్మును నెలనెలా జీతభత్యాల రూపేణ తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇదేదో విమర్శల కోసం రాయడం లేదు. ధరలు అదుపు తప్పడానికి ఎవరి పాత్ర ఎంతో అద్దం పట్టే ప్రయత్నమే ఇది.

దామెర్ల సాయిబాబ

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. మొన్నటివరకు తెలంగాణాలో శాసనసభ ఎన్నికలు, ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు దేశవ్యాప్తంగా వ్యూహ, ప్రతివ్యూహాలతో రాజకీయపార్టీల నేతలు మునిగితేలుతుంటే మరొకపక్క పెరిగిన ధరలతో సామాన్యుడు అతలాకుతలమవుతున్నాడు. ధరల నియంత్రణ విషయంలో పాలకులు చెప్పున్న మాటలకు ఆచరణకు పొంతనలేదోమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఆ చట్టాలను అమలు చేయించే సత్తా పాలకులకు లేకపోవడం, అమలు చేయాలనే చిత్తశుద్ధి అధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారుతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మాచట్టాన్ని కూడా ప్రయోగించడానికి వెనుకాడం పాలకులు చేస్తున్న ప్రగల్భాలను చూసి సామాన్యులు సైతం ముక్కున వేలువేసుకుంటున్నారు. ఇప్పుడే కాదు అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ అధికారంలో ఏ పార్టీ ఉన్నా అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. కానీ నల్లబజారు వ్యాపారులకు మాత్రం రానురాను భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. గతంలో ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గజగజలాడిన సందర్భాలు కోకొల్లలు. కానీ ఇప్పుడు నల్లబజారు వ్యాపారులను ఇబ్బంది పెట్టే అధికారులను శంకరగిరిమాన్యాలు పట్టిస్తున్నారనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. అందుకే పాలకుల అరుపులు తప్ప చర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు ఈ అక్రమ వ్యాపారులతో మమేకం కావడమే. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. పెట్రోల్ బంకులనే తీసుకొందాం. ఏ నాయకులకు చెందినవో ఆయాప్రాంతాల ప్రజలను అడిగినా బహిరంగానే చెపుతారు.లాభసాటిగా ఉండే దాదాపు అన్నీ వ్యాపారాల్లో ఇదే పరిస్థితి. ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. మరొకమాటలో చెప్పాలంటే చుక్కాని పెట్టి చూసినా అలాంటి వారు దొరకకపోవచ్చునేమో. డబ్బే సంపాదన ధ్యేయంగా మారిపోతున్నది. ఎన్నికలు కూడా అలాగే రూపాంతరం చెందుతున్నాయి. మొన్న జరిగిన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నివేల కోట్లు ఖర్చు అయ్యాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దీంతో బడావ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. ఎన్నికల్లో చందాల రూపంలో అందించడం, ఆ తర్వాత అవి రాబట్టుకోవడం కోసం ఇష్టానుసారంగా ధరలు పెంచి అమ్ముకోవడం పరిపాటి అయింది. చివరికి ఈ భారమంతా ప్రజలపై పడుతుందనేది కాదనలేని వాస్తవం. దీంతో ఎన్ని కేసులు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీచేయలేవనే ధీమా ఈ అక్రమ వ్యాపారుల్లో పెరిగిపోయింది. ద్రవ్యోల్బణంతో పాటు మార్కెట్ మాయాజాలం కొత్తగా వచ్చిన జిఎస్‌టి విధానం అన్ని కలిపి నిత్యావసర సరుకుల ధరలు సైతం సామాన్యుడు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. అయితే రైతుల గడపదాటి ఉత్పత్తులు బయటకు వెళ్లిన మరుక్షణమే ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నంతకాలం ఒక వ్యూహం ప్రకారం కొందరు బడా వర్తకులు సిండికేటుగా ఏర్పడి ధరలను వారు అనుకున్నట్లు నియంత్రించగలుగుతున్నారు. ఏ వస్తువు ధర తీసుకున్నా, ఈ వ్యత్యాసం సుస్పష్టంగాకన్పిస్తున్నది. అయితే ధరలు పెరుగుతాయని అంచనా ఉన్న రైతులు ఆర్థిక వెసులుబాటు ఉంటే తమ పంటలను కనీసం రెండుమూడు నెలలు అయినా నిల్వ చేసుకుంటున్నారు. కానీ రెక్కాడితే కానీ డొక్కాడని చిన్నా,బక్కరైతులు పొలాల్లో ఏర్పాటు చేసిన కళ్లాల నుంచే నేరుగా అమ్ముకుంటున్నారు. వాస్తవంగా చూస్తే రైతుల వద్ద పంట ఉన్నప్పుడు ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేయగలిగితే ఈ పరిస్థితులను నియంత్రించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తే, చేయించగలిగితే కొంతవరకు అయినా అటు రైతులకు, ఇటు

ఒక్క మాట

వినియోగదారులకు కష్టాలు తగ్గుతాయి. కానీ ఆ వ్యవస్థ విఫలం కావడంతోనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఈ వ్యవస్థ ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘచరిత్ర ఉంది. ఇటు ధరలు అదుపు చేసి, అదే సమయంలో రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర అందించి మరొకపక్క పేద, బడుగు వర్గాలకు నిత్యావసర వస్తువులను సబ్సిడీతో అందించే ఉద్దేశ్యంతో ఒక శతాబ్దంకిందే ఒక వ్యవస్థను ఏర్పాటు చేశారు. కాలక్రమేణా అది ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. 1880లో మనదేశంలో తీవ్రక్షామం ఏర్పడి ఆకలి తీర్చుకోవడానికి సరుకులు లభించక, లభించినా కొనే ఆర్థికస్థోమత లేక ఆకలితో ప్రాణాలను వదలడం వల్ల బ్రిటిష్ ప్రభుత్వం అధికారికంగా ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆహార కొరతలకు మూలమైన కరవులు ఎందుకు వస్తున్నాయి? వాటిని ఎలా నిరోధించాలి? ఆహార ధాన్యాలు ప్రజలకు సరసమైన ధరల్లో ఎలా అందుబాటులో ఉంచాలి? తదితర అంశాలపై అధ్యయనం చేసి ఆ కమిటీ నిర్దిష్టమైన సూచనలతో ఒక నివేదిక అందించింది. అయితే ఆ తర్వాత అంత పెద్దగా కరవులు రాకపోవడంతో ఆ నివేదికను అటకెక్కించారు. కానీ 1943లో వచ్చిన భయంకర కరవు దేశాన్ని అతలాకుతలం చేసింది. ఆ క్షామంలో భారతదేశంలో అంతకు ముందు ఎన్నడూ లేనివిధంగా లక్షలాది మంది అసువులు బాసారు. ఒక్క బెంగాల్‌లోనే ముప్పైలక్షల మందికిపైగా ఆకలిచావులకు గురయ్యారు. పరిస్థితి చేయిదాటిపోవడంతో బ్రిటిష్ పాలకులు బంబేలెత్తారు. గతంలో ఆ కమిటీ చేసిన ప్రతిపాదన బయటకు తీసారు. అప్పటి నుంచి ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం వాటిని అమలు చేయడం ఆరంభించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా వాటిని కొనసాగించారు. దేశంలో టీ, కాఫీ వాడకం పెరిగిపోవడంతో చక్కెర కొరత ఏర్పడడం, దానిని కూడా రేషనింగ్‌లో చేర్చారు. దళారుల వ్యవస్థను నియంత్రించేందుకు ధరలను వారి ఇష్టానుసారంగా పెంచకుండా, అలాగే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసే సమయంలో తగ్గించకుండా రైతులకు గిట్టుబాటు ధరలు లభించాలని, ముఖ్యంగా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలకు కొనేందుకు భారత ఆహార సంస్థను ఏర్పాటు చేశారు. అలాగే నల్లబజారులకు సరుకులు తరలించకుండా చర్యలు చేపట్టారు. నిత్యావసర వస్తువుల చట్టాన్ని తీసుకువచ్చారు. ఇదంతా ఒక చరిత్ర. అయినా ధరలను నియంత్రించలేకపోతు న్నారు. చట్టాల్లో కొన్ని లొసుగులు ఉండవచ్చు. వాటికంటే మించి రాజకీయ జోక్యం, అవినీతి, అధికారుల అసమర్థత వ్యవస్థనే నిర్వీర్యం చేస్తున్నది. ప్రజాపంపిణీ వ్యవస్థ కొందరి కల్పతరువుగా మారిపోయింది. మధ్యవర్తులు లేకుండా రైతులే తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకునే రైతుబజార్లు సరికొత్త వ్యవస్థను ప్రవేశపెట్టారు. శతకోటి దరిద్ర్యాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులే రైతుల అవతారం ఎత్తారు. ఇదంతా అధికారులకు తెలియందికాదు. ఎవరు రైతో, ఎవరు కాదో పెద్దగా పరిశోధన చేయాల్సిన అంశం కూడా కాదు. పావు ఎకరం ఉన్నట్టు, లేక ఒక ఎకరం ఉన్నట్టు పాసుపుస్తకం సంపాదించి ఏడాదిపొడవునా అన్నిరకాల కూరగాయాలు అమ్ముకుంటుంటే రైతోకాదో అర్థంకావడానికి పెద్దతెలివితేటలు అక్కర్లేదు. తమ చిన్నపొట్టకు శ్రీరామరక్ష అనుకునే అధికారుల వల్లే ఇది జరుగుతుందనేది కాదనలేని విషయం. ఎక్కడ కూరగాయల మార్కెట్లో చూసినా దళారుల పరిస్థితి ఎలా ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. రేట్లు ఎందుకు పెంచుతున్నారో? వీరిని అదుపు చేయాల్సిన అధికారులు ఎవరో? ఎక్కడ ఉంటారో సామాన్యులకు ఎవరికీ తెలియదు. అసలు ఫిర్యాదులు ఎవరికి చేయాలో తెలియని విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. ధరలు అదుపు తప్పడానికి ఇలాంటి కారణాలు ఎన్నో ఉన్నాయి. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలు కూడా గోరుచుట్టుపై రోకలిపోటుగా తయారవుతున్నది. మిగితా అన్నిరంగాలకంటే వ్యవసాయరంగంపై ఈ పెంపు తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా ఈ డీజిల్, పెట్రోల్ ధరల పెంపు, అన్నిరకాల నిత్యావసర వస్తువులు, కూరగాయాలతోపాటు నిర్మాణరంగంపై కూడా తీవ్ర ప్రభావం పడుతున్నది. చివరిగా ఒక్కమాట. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే కొందరు దళారులు ఉన్నారనేది కూడా నిజం. అలా వ్యవహరిస్తే అందుకు వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి ప్రజల ఓట్లతో పదవులు ఎక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌఖ్యాలను అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే వారికి అర్థమవుతుంది. అలాగే ప్రజల సొమ్మును నెలనెలా జీతభత్యాల రూపేణ తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇదేదో విమర్శల కోసం రాయడం లేదు. ధరలు అదుపు తప్పడానికి ఎవరి పాత్ర ఎంతో అద్దం పట్టే ప్రయత్నమే ఇది. ●

సాక్షులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానిదే!

సి.ప్రతాప్

న్యాయవ్యవస్థలో ఎలాంటి కేసులోనైనా సాక్షుల పాత్ర అత్యంత విలువైంది. న్యాయస్థానాల్లో కేసుల విచారణ సక్రమంగా సాగాలన్నా, అవి త్వరితగతిన పరిష్కారం కావాలన్నా, సకాలంలో తీర్పులు వెలువడి, దోషులకు కఠిన శిక్షలు పడాలన్నా సాక్షులే కీలకం. నేరం జరిగిందన్న అనుమానాలు బలీయమై, సాక్షులు లేక సాక్ష్యాధారాలు లభించనప్పుడు మాత్రమే నేరం జరిగినప్పుడున్న పరిస్థితుల ఆధారంగా న్యాయస్థానాలు దోష నిర్ధారణ చేస్తాయి. న్యాయవ్యవస్థలో ఇంతటి ముఖ్య భూమికపోషిస్తున్న సాక్షులకు మనదేశంలో కట్టుదిట్టమైన రక్షణవ్యవస్థ, నిబంధనలు లేవు! ఇప్పటి వరకు లేదు. నేరం జరిగాక, బెయిల్‌పై విడుదల అయ్యాక, తమ అధికారం, పలుకబడి, మందీమార్బల్యం ఉపయోగించి సాక్ష్యాధారాలను మార్చివేసి, శిక్షల నుండి నిర్భయంగా తప్పించుకున్న ఘరానా మనుష్యులు ఎందరో మనకు కనిపిస్తారు. ఇటువంటి పరిస్థితులు మారి, సాక్షులను రక్షించి, వారు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, నిర్భయంగా న్యాయస్థానాలకు వచ్చి తమ సాక్ష్యం ఇచ్చే పరిస్థితులు తీసుకురావాలని న్యాయకోవిదులు ఎప్పటి నుండో కోరుతున్నారు. అనేక న్యాయకమిటీలు గత రెండు దశాబ్దాలుగా ఈ విషయంలో కీలక సిఫార్సులు చేసినా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరం. బ్రిటన్ అమెరికా, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ వంటి దేశాల్లో సాక్షుల రక్షణకు ప్రత్యేక చటాటలున్నాయి. తమకుంటే ప్రమాదాన్ని బట్టి విచారణ సమయంలో లేదా విచారణ పూర్తయిన కొన్నాళ్లవరకూ లేదా జీవితాంతం రక్షణ కల్పించాలని సాక్షులు కోరిన పక్షంలో వారికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి రక్షణ కల్పిస్తుంది. అత్యాధునిక రక్షణా వ్యవస్థ ఆధారంగా వారి కదలికలు, వారికి పొంచి వుంటే ప్రమాదాలను పసిగట్టి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం పోలీసు వ్యవస్థ మరింత క్రియాశీలకంగా పనిచేస్తోంది. విచారణలో ఉన్న లేక విచారణ పూర్తయిన తర్వాత కొంతకాలం వరకు సాక్షులకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే, రక్షణ కల్పించడంలో విఫలమైనందుకు శాఖాపరంగా తత్సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకునే వీలును సదరు చట్టాలు కల్పిస్తున్నాయి. మనదేశంలో అయితే పరిస్థితులు విభిన్నంగా ఉన్నాయి. సాక్ష్యం చెప్పేవారు లేకపోవడం, వచ్చినా విచారణ దశలో వెనక్కు తగ్గడం లేదా బెదిరింపులకు భయపడి స్వరం మార్చడం వంటి కారణాల వల్ల మన న్యాయస్థానాల్లో కేసులు ఏళ్లతరబడి పెండింగ్‌పడుతున్నాయి. ఆ తరహా కేసుల్లో నేరగాళ్లు శిక్షపడకుండా తప్పించుకుంటున్న సందర్భాలు కూడా ఉంటున్నాయి. కొన్ని కీలక కేసులలో సాక్షుల పత్తా లేకుండా పోవడం లేదా అనుమానస్పద పరిస్థితులలో మరణించడం వంటివి జరిగి ముద్దాయిలు శిక్షల నుండి దర్జాగా తప్పించుకున్న సంఘటనలు కోకొల్లలు. ●

అద్భుత గురువు-అసమాన శిష్యుడు



యర్రమిల్లి విజయలక్ష్మి

పారమార్థికాశయాలతో, మహోత్తమ తపఃశ్చర్యలతో, ఆత్మ సందర్శన శక్తి సామర్థ్యాలతో కూడిన ప్రాచీన భారత జాతీయ జీవన గంగా ప్రవాహమైన శ్రీరామకృష్ణులను భగవత్సందర్శనా కాంక్షతో తపిస్తున్న నరేంద్రుడనే యువకుడు నవీన భారత జాతీయ జీవన యమునా ప్రవాహంలా వచ్చి కలిసాడు. భవిష్యత్‌లో భారత పునరుజ్జీవనమనే మహత్తర కార్యసిద్ధికి శుభారంభమైన ఈ కలయిక భారతదేశ చరిత్రలోనే ఒక అపూర్వ ఘట్టమైంది అద్భుత గురువు-అసమాన శిష్యుడిగా పరమ పవిత్రమైన గురుశిష్య పరంపరకు శ్రీరామకృష్ణ-వివేకానందులు సాటిలేని ఉదాహరణగా నిలిచారు.

“నరేంద్రుడు వేదాలలో చెప్పబడిన హోమపక్షి వంటివాడు. ఆ పక్షి మహోన్నత స్థానంలో నివసిస్తుంది. రోజుల పర్యంతం ఆ పక్షిగుడ్లు ఎత్తు నుంచి కిందకు పడిపోతుంటాయి. అయితే పతన వేగం వలన పుట్టిన ఉష్ణంచేత కింద పడేలోపు మార్గ మధ్యంలోనే పిల్లలై పైకెగిరిపోతాయి. నరేంద్రుడు అట్లాగే లోకాతీతాల నుండి వచ్చాడు. మాయ తనను బంధించకముందే మోక్షసాధానికి ఎగిరిపోతాడు.’ అనేవారాయన. నరేంద్రుడి పారమార్థిక ప్రతిభాశయాన్ని చూసి “నీలో శివుడు వున్నాడు. నాలో శక్తి వుంది. ఇవి రెండూ ఒక్కటే” అని నరేంద్రుడు గురుశుశ్రూష చెయ్యబోతే నిరాకరించేవారు. నరేంద్రుడికి అద్వైత వేదాంత రహస్యాలను ఉపదేశించేవారు.

శ్రీరామకృష్ణుల వ్యక్తిత్వాన్ని, బోధనలను కలబోసి గ్రహించగలిగాడు నరేంద్రుడు. శ్రీరామకృష్ణుల సద్గురు చరణ సహవాసం పొందిన 6 సంవత్సరాల కాలంలో జీవితంలో అఖండానందప్రదమైన మహోత్తమ దిశగా పరిగణించాడు. ఘోర తపస్సు చేసి ఆత్మ సామ్రాజ్యానికి అధిపతియై తాను సంపాదించిన దివ్యశక్తులను తల్లి ఆజ్ఞమేరకు ప్రియశిష్యుడికి ధారపోసారు శ్రీరామకృష్ణులు. శ్రీరామకృష్ణుల బోధనల ఆధారంగా వివేకానందు లోక నూతన తాత్త్విక సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఈ కొత్త సృష్టిని అనుష్ఠాన వేదాంతమన్నారు. గతంలో ఇదమిత్థంగా పరిమితంగా వున్న వేదాంతం వివేకానందుల కృషితో మరింతగా వికసించి విశ్వమత ధర్మానికి దారి చూపేదైంది. అన్ని మతాలు, అన్ని మార్గాలు, యోగాలు, ప్రయత్నాలు అన్నీ ఒకే గమ్యానికి చేరుస్తాయి. ప్రతి మనిషి విశ్వాసం సత్యమార్గమే. ఇదే వివేకానందులు సూచించి నూతన వేదాంత మార్గం. భారతదేశపు సంక్షిప్త స్వరూపంగా వివేకనందుడు రూపొందించాడు.



నేడు స్వామివివేకానంద జయంతి

మన దేశానికి మాత్రమే కాక సమస్త ప్రపంచానికి శ్రీరామకృష్ణుల ఆదర్శం శాంతిని, ఆనందాన్ని ఇవ్వగలదని వివేకానందుడు భావించారు. గురుదేవుల ఆదర్శాన్ని లోకానికి చాటిచెప్పటమే తమ జీవిత లక్ష్యంగా ఎన్నుకున్నారు. శ్రీరామకృష్ణులు కూడా తన శిష్యులందరిలో వివేకానందునే ఈ బృహత్తర కార్యసాధనకు ప్రధాన సాధనంగా ఎన్నుకున్నారు. తాము మోగించిన జ్ఞాన దివిటీని ప్రపంచం నలుమూలలకు తీసుకుపోగల సమర్థ కార్యకర్తగా అతనిని తీర్చిదిద్దారు. ‘ఆత్మనో మోక్షార్థం జగత్ హితాయచ’ అన్న స్వామీజి వాక్యమే అనంతర కాలంలో ఏర్పడిన రామకృష్ణ మఠ నియమ సూత్రంగా వుంది. ఆత్మముక్తి.. జగత్ హితం అనేవి రెండు విడివిడి మాటలుగా కనిపించవచ్చు. కానీ అవి రెండూ ఒక ఆదర్శమే. ఉపనిషత్ రూపంలో మన సనాతన ధర్మం ఏకత్వాన్నే బోధిస్తోంది. ఏకత్వంలో నేను, ఇతరులన్న భేదం లేదు కనుక ఆత్మకు ముక్తి, హితవు అన్నా జగత్తుకి హితం అన్నా ఒక్కటే అన్నది మన ఉపనిషత్తుల ఉదాత్త సందేశం. అయినా ఆచరణ లోపం వల్ల సమాజాన్ని అనేక రుగ్మతలు పీడిస్తున్నాయి. ప్రపంచం అశాంతి నిలయంగా వుంది. ఘర్షణలు తగ్గించటానికి సామరస్య సాధనకు జరుగుతున్న ప్రయత్నాలు సఫలం కావటం లేదు. ఈ సమస్తం భగవత్ స్వరూపమన్న దృష్టిని అలవరుచుకోలేక భేద భావాలతో జీవిస్తున్నాం. ఈ ఏకత్వ భావన సర్వులూ పొందాలనే శ్రీ స్వామీజీ దీక్ష, దక్షలతో కృషి చేసారు. నేను, నాది అనేదే స్వార్థం. ఆధ్యాత్మిక స్వార్థం కూడా పనికి రాదు. అన్ని విధాల అనర్థదాయకమైన స్వార్థమనే గట్టి గూడును చీల్చుకుని మనం బయటపడాలి. “మీలో ప్రతి ఒక్కరూ లోక శ్రేయస్సుకోసం జీవితాన్ని అర్పించాలి. భారతమాత అధమం ఒక వెయ్యి మందైనా యువకుల త్యాగం కోరుతోంది. కావల్సింది పౌరుషంగల యువకుల త్యాగం. కావల్సింది త్యాగం. శాంతం/నిరాడంబరత, అచంచలమైన కృషి పేరు ప్రతిష్ఠలకోసం ఉబలాటం కాదు” అంటారాయన. ఆయన బోధనలు విశ్వమానవ కోటికి తరతరాలకు తరగని సందేశ సంపదలు. శ్రీరామకృష్ణుల నిర్యాణం తరువాత దిక్కు తెలియక చెల్లాచెదురైపోతున్న శిష్యుల్ని సంఘటితపరిచి మఠాన్ని ఏర్పాటు చేసాడు. విరజా హోమం నిర్వర్తించి తాను సోదర శిష్యులు సన్యాస దీక్ష స్వీకరించారు. పరివ్రాజక సంచారం ప్రారంభించి మొదట కాశీక్షేత్రం సందర్శించాడు. సముద్రాన్ని ఈది కన్యాకుమారి అగ్రం చేరి తీవ్ర ధ్యానమగ్నులై భవిష్యత్ భారతాన్ని దర్శించాడు. సనాతన ధర్మ స్వరూపమైన భారతీయ విజ్ఞాన దీప్తులను ఖండ ఖండాంతరాలకు వ్యాపింపచెయ్యాలన్న మహా సంకల్పాన్ని అప్పుడే ఏర్పరచుకున్నాడు.

‘ఉత్తిష్ఠత ఉగ్రత ప్రాప్యవరాన్ని బోధిత’ లెండి... మేల్కొనండి... పరమ పదం చేరుకునేవరకూ ఆగకండి. యావత్ ప్రపంచానికి వివేకానందులందించిన సందేశం ఇదే. ●

సన్నగా ఉంటేనే ఆరోగ్యం కాదు



◆సన్నగా తక్కువ బరువుతో ఉండటమే సరైన ఆరోగ్యమనే భ్రమలో ఉండవద్దని కూడా నిపుణులు అంటున్నారు. మానసి కంగా ఒత్తిడిని అనుభవిస్తున్న వారు బ్రేక్‌ఫాస్ట్‌ని వదిలి వేయటం అసలు మంచిదికాదు. వీరు అల్పాహారం తీసుకోలేక పోయినా కనీసం ఒక పండుని అయినా తినటం మంచిది. దీనివలన ఆకలి, ఆరోగ్యం పెరుగుతాయి. పొద్దున్న ఏమీ తినకుండా స్కూలుకి వెళ్లే పిల్లలు చదువులో ఎక్కువ ప్రతిభని కనబర్చకపోవటం కూడా పరిశోధకులు గమనించారు. ఉదయం ఆహారం తీసుకోక పోవటం మెటబాలిజం రేటుని ప్రభావితం చేయడమే కాకుండా ఏకాగ్రతను తగ్గిస్తుంది. ఎంత హడావుడిలో ఉన్నా పిల్లలకు ఉదయం టిఫిను పెట్టకుండా స్కూలుకి పంపకూడదు. మొలకెత్తిన, ఉడికించిన గింజలు, ఉడికించిన గుడ్డు, ఇడ్లీ, ఉప్మా, చపాతీ ఇవే కాదు, పళ్లను కూడా ఉదయపు అల్పాహారంగా తీసుకోవచ్చు.

◆పొద్దున్నే తృణధాన్యాలను అల్పాహారంగా తీసుకున్న మహిళలు ఇతర ఆహారాన్ని తీసుకున్న వారికంటే నాజూకుగా ఉన్నట్టు గమనించారు. ఈ ఆహారంలో కొవ్వు కేలరీలు తక్కువగా ఉండి, పీచు, ప్రొటీన్లు ఎక్కువశాతంలో ఉంటాయి. ఈ కారణంగా త్వరగా చక్కగా జీర్ణమవుతాయి. వీటితో పాటు పాలు తీసుకుంటే కాల్షియం లభించి అది శరీర బరువుని నియంత్రించడంలో సహాయం చేస్తుంది. ఇపుడు చాలా ఇళ్లలో ఉదయపు ఆహారంగా బ్రెడ్‌ని తీసుకుంటున్నారు. ప్లెయిన్ బ్రెడ్డే కాకుండా పలురకాల బ్రెడ్‌లు మార్కెట్‌లో దొరుకుతున్నాయి. బ్రెడ్‌తో పాటు గుడ్డుని ఉడికించి, ఆమ్లెట్ వేసుకుని బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవటం కూడా మంచి పద్దతే.



◆గుడ్డులో ఖనిజాలు, విటమిన్లు ఎక్కువగా ఉండి కొవ్వు తక్కువగా ఉంటుంది. గుడ్డులో ఉండే కొవ్వు ప్రధానంగా పచ్చసొనలోనే ఉంటుంది. ఇది 450 మిల్లీగ్రాముల వరకు ఉంటుంది. సాధారణ కొలెస్ట్రాల్ ఉన్నవారు ప్రతిరోజు ఉదయం ఒక గుడ్డుని తినవచ్చు.

◆అదే మధుమేహం ఉన్నవారైతే వారానికి రెండు గుడ్లు తీసుకోవచ్చు. గుడ్డులోని పచ్చసొన వేడి అని, అరగటం కాస్త కష్టమని ఆయుర్వేదం అంటుంది. అదే తెల్లసొన మాత్రం చలువ చేస్తుంది, ప్రొటీన్లు ఎక్కువగా కలిగి ఉంటుంది. గుడ్డు తెల్లసొనలో 16శాతం ప్రొటీన్లు ఉంటే పచ్చసొనలో తొమ్మిదిశాతం మాత్రమే ఉంటాయి.

◆ఇక పళ్లు-నీరు శాతం ఎక్కువ కలిగి ఉండే పళ్లు శరీరంలోని వ్యర్థాలను తొలగించేందుకు చక్కగా పనిచేస్తాయి. పళ్లనుంచి మనకు మెదడు చురుగ్గా పనిచేయడానికి తగిన గ్లూకోజ్ కూడా లభిస్తుంది. అల్పాహారంగా తీసుకోదగిన పళ్లలో యాపిల్, అరటిపళ్లు, బొప్పాయి ప్రధానమైనవి.

◆యాపిల్‌లో ఉండే ఫ్రూట్ షుగర్ మలబద్ధకాన్ని నివారించడంలో విశేషంగా పనిచేస్తుంది. దీనిలో ఇతర ఏ పండులోనూ లేనంత స్థాయిలో ప్రాస్ఫేటు దొరుకుతుంది. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, అమినో యాసిడ్లు కూడా పుష్కలంగా ఉన్నాయి.

◆అరటిపండు కూడా మలబద్ధకాన్ని నివారిస్తుంది. మూత్రం సాఫీగా జారీ అయ్యేలా చేస్తుంది. ఇందులో ఉన్న పెక్టిన్ కారణంగా ఇది కొలెస్ట్రాల్‌ని తగ్గించగలుగుతుంది. యాపిల్స్‌లో కంటే అరటిపండులో పెక్టిన్ హెచ్చుస్థాయిలో ఉంటుంది. ఒక పండిన అరటిపండులో 100కేలరీలు, తగిన మోతాదులో పీచు లభిస్తాయి.

◆ఇక బొప్పాయి, ఇందులో కెరొటెనాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. జీర్ణవ్యవస్థను శుభ్రం చేయటంలో ముఖ్యపాత్రని పోషిస్తుంది. మూత్ర వ్యవస్థకు ఆరోగ్యాన్ని ఇస్తుంది. అజీర్తి సమస్యలను తొలగిస్తుంది. పొద్దున్నే బొప్పాయిని తినటం శరీరానికి మరింత మంచిది. ఎందుకంటే ఉదయం పూట శరీరంలో ఉండే ఆమ్లతత్వాన్ని తగ్గించగలుతుంది.

◆అయితే పళ్లరసానికి బదులు పళ్లను నేరుగా తినటమే మంచిది. ఎందుకంటే పళ్లరసాల ద్వారా మనం కొంత పీచు పదార్థాన్ని వదులుకోవలసి వస్తుంది. మరికొన్ని పోషకాలు కూడా కోల్పోతాము.

◆పళ్ల, కూరగాయల రసాల్లో శరీరానికి హానిచేసే ఫ్రీ రాడికల్స్ నుంచి మనల్ని కాపాడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. సిట్రస్ పళ్లరసంలో మనకు విటమిన్-సి పుష్కలంగా లభిస్తుంది. అదే ఆకుపచ్చని కూరగాయల్లో అయితే విటమిన్ ఇ దొరుకుతుంది.

◆రుచికరమైన, బలవర్థకమైన అల్పాహారాన్ని తీసుకోవటం ద్వారా పొద్దున్నే ఉండే బద్ధకాలు, దిగుళ్లు ఏమైనా ఉంటే పటాపంచలైపోయి ఉత్సాహకెరటాలే అవుతారు మీరు అని ఆహార నిపుణులు ఊరిస్తున్నారు మరి.

కాబట్టి ఎన్ని పనుల ఒత్తిళ్లలో ఉన్నా టిఫిన్ తినటాన్ని కూడా ఒక పనిలా పెట్టుకుని చేయాల్సిందే.

తిండి తగ్గిస్తే బరువు తగ్గుతాము కదా అనే ఉద్దేశం, పనిఒత్తిడి, అశ్రద్ధ- ఇలా కారణం ఏదైతేనేం చాలామంది మహిళలు పొద్దుటపూట తినాల్సిన అల్పాహారాన్ని మానేస్తుంటారు. అయితే ఇదంతా వారి శారీరక, మానసిక శక్తి సామర్థ్యాలపై ప్రభావాన్ని చూపుతుంది. ఎందుకంటే రోజంతా మీరు ఎంత ఆహారం తీసుకున్నా పొద్దున్నే తీసుకునే ఆహారం మరింత ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అంతేకాదు, బరువు తగ్గేందుకు అప్పుడప్పుడు టిఫిన్లు మానేస్తే మంచిదే అనుకునే వారు ఆ తరువాత కాలంలో ఉదయం క్రమం తప్పకుండా టిఫిన్ చేసేవారికంటే అదనంగా బరువు పెరుగుతారని ఆరోగ్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.



28వ పాశురం

కఱవై గళ్ పిన్ శెన్ఱు కానమ్ శేర్‌న్దుణ్బోమ్,
అఱివొన్ఱు మిల్లాద ఆయ్‌కులత్తు ఉన్దన్నై
ప్పిఱది పెఱున్దనై పుణ్ణియమ్ యాముడై యోమ్,
కుఱైవొన్ఱు మిల్లాద కోవిన్దా! ఉన్దన్నోడు
ఉఱవేల్ నమక్కు, ఇంగు ఒళిక్క ఒళియాదు,
అఱియాద పిళ్లైకళోం అన్బినాల్, ఉన్దన్నై
శిఱు పేరళైత్తనవుమ్ శీఱి యరుళాదే,
ఇఱైవా! నీ తారాయ్ పఱై యేలో రెమ్బావాయ్॥



ఇరవై ఎనిమిదవ పాట
అడవిలోన బోయి, ఆకులముమేము
పశులకాసెడి పరమ పామరులమయ్య మేము,
గురువును శుశ్రూష లెరుగని గ్రుడ్డి వారము మేము,

తిరుప్పావై

భుజియించుటేగాని, వారిని భజియించి యెరుగము
పరమ పదమును వీడి పాల సంద్రము వీడి
పూర్వజన్మల మా పుణ్యమేమోగాని
పుట్టితివి మా ఇంట పురుషోత్తమా!
పట్టి వీడగ వలదు ప్రాణేశ్వరా!
అజ్ఞానులము మేము, ఆగ్రహించకు మమ్ము,
చిన్నపేరుతో పిలువ చిన్నబోకు, తప్పులెన్నబోకు,
సర్వమునీవని సర్వేషు నీవని
నమ్మి వస్తిమి కడతేర్చవయ్య గోవిందా!
మేము నోచిన మా నోము పండుచుండ.

భావం: పశువులను అడవిలోనికి తీసుకెళ్లి వాటిని మేపి మా పోషణ చేసుకొను గోపకులములో పుట్టిన వారము. కృష్ణుడు మాతో పెరగటమే మేము చేసుకొన్న పుణ్యము నీతో సంబంధము పోగొట్టుకోజాలము. ఓ గోవిందా అని స్వామియని ప్రేమతో నిన్న చిన్నచిన్న పేర్లతో పిలుస్తున్నందుకు మాపై కోపగించుకోకు. లోక మర్యాద తెలియని పిల్లలము. పరయను వాయిద్యమును మాకు ఇమ్ము అనుచు గోపికలు కృష్ణున్ని అడుగుతున్నారు.

ఫలం: అరిషడ్వర్గాలు నశించడం ❐


కానుక

♣ చర్మవ్యాధులు సోకిన భాగాలపై తులసి గుజ్జును రాస్తే స్వస్థత కల్గి చర్మవ్యాధి నయం అవుతుంది. అంతే కాదు. ప్రతిరోజు నాలుగు తులసి ఆకులు తింటే ఎటువంటి చర్మవ్యాధులు మన దరికిచేరవు.

♣ రావిచెట్ల పండ్లను నమిలి, తిని మంచినీళ్ళు సేవించాలి. ఈ విధముగా మూడు వారాలు చేసిన యెడల ఉబ్బసవ్యాధి పూర్తిగా నివారణఅవుతుంది. ❐

ఉమ్మనీరు తక్కువైతే..?

గర్భిణుల్లో శిశువు ఎదుగుదలకు తోడ్పడేది ఉమ్మనీరు. ఈ ఉమ్మనీరు ఎక్కువైనా, తక్కువైనా ఎలాంటి సమస్యలు ఎదుర్కోవాలో తెలుసుకుందాం.



ఉమ్మనీరు ఎక్కువైనప్పుడు గర్భిణీల్లో శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారుతుంది. పొట్టసాగడం వల్ల సమస్యలు ఏర్పడతాయి. గర్భిణులకు గుండెల్లో దడ కూడా ఉంటుంది. కాళ్లవాపులు కూడా వస్తాయి. కాళ్ళనరాలు కూడా ఉబ్బుతాయి. పైల్స్ కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. గర్భిణులకు బిపి కూడా ఉండవచ్చు. ఉమ్మనీరు ఎక్కువైనప్పుడు పొట్ట ఉబ్బినట్టు ఉంటుంది. పొట్టపై చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. అబ్డామిన్ కొలతలు కూడా బాగా పెరుగుతాయి.

గర్భిణులకు అల్ట్రాసౌండ్ పరీక్ష చేస్తే కడుపులో ఉమ్మనీరు లెవెల్స్ తెలుస్తాయి. దీంతో పాటు పుట్టబోయే బిడ్డకు వెన్నెముక, గుండె సంబంధిత సమస్యలు కూడా తెలుసుకోవచ్చు. వీరు షుగర్ టెస్ట్ చేసుకోవాలి. ఓవరీస్ సిస్ట్ ఉంటే పొట్ట పెద్దగా ఉంటుంది. స్కాన్ చేసినప్పుడు వెంటనే తెలిసిపోతుంది.

ప్రసవ సమయంలో ఉమ్మనీరు ఎక్కువగా ఉంటే కాన్పు సమయంలో తల్లికి ఫిట్స్ రావచ్చు. బిపి కూడా వస్తుంది. కొన్నిసార్లు బేబీ అడ్డంగా మారడం, తలపైకి ఉండడం జరుగుతుంది. ఉమ్మనీరు ఎక్కువైతే కొన్నిసార్లు నెలలు నిండకముందే డెలివరీ అయ్యే అవకాశాలు ఉంటాయి. కాన్పు సమయంలో బ్లీడింగ్ కూడా అవుతుంది. వాటర్ లీక్ కూడా అవ్వచ్చు. శిశువు పేగు బయటకు రావచ్చు. గర్భాశయం తొందరగా మూసుకోదు. డెలివరీ సమయం లో నొప్పులు సరిగా రాకపోవచ్చు. లోపల మాయ ఉండిపోవడం జరుగుతుంది. ఇన్‌ఫెక్షన్లు కూడా వస్తాయి. రక్తహీనత ఏర్పడు తుంది. శిశువు అవయవాల లోపంతో పుట్టే అవకాశాలు ఉన్నా యి. ఈ సమస్యను అధిగమించ దానికి కావలసిన శక్తి గర్భిణులకు కావాల్సి ఉంటుంది. దానికి వారు క్రమం తప్పకుండా ఎండు ద్రాక్షను తీసుకోవడం వల్ల కావల సిన శక్తి అందుతుంది. ❐

మరో ఉద్యోగం చేయవచ్చు

మేడమ్ నేను కంప్యూటర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను. నాకు స్పాండిలోసిస్ సమస్య ఉంది. ఉద్యోగం సరిగా చేయలేకపోతున్నాను. చాలా వత్తిడిగా ఉంది. ఆరోగ్యం కూడా పాడయిపోతోంది. నేను ఏం చేసి ఈ సమస్యల నుండి బయటపడాలి? - శ్రీలత, హైద్రాబాద్

మీరు తప్పక ఈ సమస్య నుండి బయట పడగలరు. ధైర్యంగా ఉండండి. ముందుగా మీరు ఈ వత్తిడి నుండి బయటపడాలి. ఆరోగ్య మే మహాభాగ్యం.

ఈ ఉద్యోగం చేయలేకపోతే, వేరే ఉదో ్యగం చూసుకోవచ్చు. మీకు తప్పక దొరుకుతుంది. ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. సానుకూలంగా ఆలోచించాలి. వ్యతిరేక ఆలోచనల వల్ల ఆరోగ్యం పాడయిపోతుంది. ముందుగా విశ్రాంతి తీసుకోవాలి. చక్కగా నిద్ర పోవాలి. ఎల్లప్పుడు సంతోషంగా ఉల్లాసంగా ఉండాలి. జీవితం అమూల్యమైన వరం. ప్రతిక్షణం విలువైంది. వర్తమానంలో జీవించాలి. శరీరాన్ని జాగ్రత్తగా చూచుకోవాలి. నోప్పి ఉందంటే, విశ్రాంతి నివ్వాలి. నోప్పి వెంటనే తగ్గిపోతుంది. నొప్పి పెరగకూడదు. వెంటనే విశ్రాంతి ద్వారా తగ్గించివేయాలి. మందులు అవసరం లేదు. మానసికంగా ప్రశాంతంగా ఉండాలి. ఇది తప్పని సరి. భవిష్యత్ గురించి ఆందోళన వద్దు. గతం గురించి ఆలోచించనవసరం లేదు. ఈ రోజే ముఖ్యం. అప్పుడూ అంతా ఎంతో ఆనందంగా ఉంటుంది. మంచి భోజనం, మంచి నిద్ర,ఇష్టమైన పనిచేస్తూ ఉంటే, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారు. ఆనందమే గమ్యం.



డా॥ ఎం. శారద
సైకాలజీ ప్రొఫెసర్

హాస్టల్‌లో ఉండలేకపోతున్నా..

మేడమ్,నేను ఎమ్మెస్సీ చదువుతున్నాను. నేను హాస్టల్‌లో ఉండలేకపోతున్నాను. బెంగగా ఉంది. అన్నం సరిగా తినటం లేదు. చదువుపై లగ్నం కుదరటం లేదు. ఏంచేయ్యాలో తెలియటం లేదు. ఏంచేస్తే నేను ఈ బాధల నుంచి బయటపడగలను?
- విద్య, వరంగల్

మీరు తప్పక ఈ బాధల నుండి బయట పడగలరు. సమస్య పై మీకు అవగాహన ఉంది. బయట పడాలని అనుకుంటున్నారు. ఇది చాలా మంచి విషయం. అన్నీ మీ చేతుల్లోనే ఉన్నాయి. సానుకూలంగా ఆలోచించాలి. సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలి. మీరు బయట కూడా ఉండవచ్చు. సోంతంగా ఉండవచ్చు. వంట కూడా చేసుకోవచ్చు. ఇలా అనేక రకాలుగా సమస్యను పరిష్కరించుకోవచ్చు. వత్తిడి నుంచి బయటపడాలి. ప్రశాంతంగా ఉండాలి. ఆనందంగా చదువుకోవాలి. స్నేహితుల సహాయం తీసుకోవచ్చు. మంచి కాలక్షేపాల ద్వారా సమయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. సమయాన్ని, వత్తిడితో వృధాచేయకూడదు. ఎల్లప్పుడూ సానుకూలంగా ఆలోచించటానికి ప్రయత్నం చెయ్యాలి. వ్యతిరేక ధోరణితో ఉండకూడదు. ఆత్మ విశ్వాసం పెంపోందించుకోవాలి. ఆత్మ స్థయిర్యంతో సమస్యను పరిష్కరించుకోవాలి. మీ కుటుంబ సభ్యులను కలుపుకొని, సమస్యలను చర్చించుకోండి. మంచి ఉపశమనం వస్తుంది. బెంగ ఉండదు అప్పుడు. వారి సహాయంతో బయట ఉండవచ్చు. బంధువుల సహాయం కూడా తీసుకోవచ్చు. మీ ఉద్వేగాలను ఎల్లప్పుడూ ఆనందంగ ఉంచుకోవాలి. మానసికంగా ఆరోగ్యంగా, ప్రశాంతంగా ఉండాలి. ❐

మనస్విని




చల్లదనంలో యోగా వద్దు

వ్యాయామం చేసేటప్పుడు చెమట పట్టటం చాలా ముఖ్యం. దీన్ని చాలా మంది తక్కువ అంచనా వేస్తారు. అది యోగ కావచ్చు. ఏరోబిక్స్ కావచ్చు. బరువులెత్తటం కావచ్చు. ఇలా చెయ్యటానికి కారణం ఒక పక్క బరువు తగ్గాలనుకుంటూనే, మరోపక్క శరీరానికి చల్లదనం కావాలనీ, సుఖంగా ఉండాలనీ కోరుకోవటమే. ఎయిర్ కండిషనర్‌ని ఆన్ చేసుకుని మీరు ఎప్పుడూ వ్యాయామం చెయ్యకూడదు. అలా చేస్తే మీ శరీరం వెచ్చగా, ముడతలు లేకుండా సులువుగా వంగి పోయేటట్లు ఉంటుంది. కానీ మీ చుట్టూ ఉన్న వాతావరణం చల్లగా ఉంటుంది. ఉష్ణోగ్రతల్లో తేడా తీవ్రంగా ఉంటుంది. అది అనారోగ్యకరమైన సంఘర్షణకి గురిచేసి, మీకు చెమట పట్టకుండా చేస్తుంది. అంతేకాక, ఎయిర్ కండీషనర్ లేకపోతేనే మీ కండరాలు ఇంకా బాగా స్పందిస్తాయి. ఎందుకంటే మామూలు ఉష్ణోగ్రతలోనే అవి చక్కగా సాగుతాయి. అందుకని ఫ్యాన్‌గానీ, ఏసీ గానీ వేసుకోకుండా మీరు వ్యాయామాలు చేస్తే త్వరగా బరువు తగ్గుతారు. అలాకాక ఏసీ ఆన్ అయి ఉంటే మీ చర్మం చల్ల గా ఉండి మీకు తగినంత చెమట పట్టదు. తత్ఫలితంగా అదనంగా ఉండే ఉప్పు ఒంట్లోనే చిక్కడి పోయి, బైటికి రాలేకపోతుంది.

గమనిక: ఉబ్బసం వ్యాధి ఉన్న వాళ్లు ముఖ్యంగా ఏసీ లేకుండా ఆరుబైట వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అలా చెయ్యని పక్షంలో వాళ్ల శ్వాసకి సంబంధించిన సమస్య మరింత తీవ్రరూపం దాల్చవచ్చు. ❐

ముత్యాల ముగ్గులు



టి.యం.దమయంతి,
సనత్‌నగర్,
హైదరాబాద్

22 చుక్కలు 22 వరుసలు సరిచుక్కలు



కాసర సరోజారెడ్డి,
జంగారెడ్డిగూడెం
పశ్చిమగోదావరి జిల్లా





17 చుక్కలు 3 రుసలు 3 వచ్చేవరకు సరిచుక్కలు

వై.కళ్యాణి,
డి.ఒ.ఎస్.కాలనీ,
సూళ్లూరుపేట,
నెల్లూరుజిల్లా

పనీర్ కలాకండ్

కావలసినవి

తాజాపనీర్-ముప్పావు కప్పు(ఉప్పు లేని పనీర్)
పాలపొడి-8టేబుల్‌స్పూన్లు
పంచదార-పావు కప్పు
తాజాక్రీమ్-అరకప్పు
యాలకులపొడి-రెండు టేబుల్‌స్పూన్లు
బాదంపప్పులు-10

తయారుచేసే విధానం

అన్నిపదార్థాలను ఒక పాత్రలో వేసి స్టౌమీద ఉంచి మంట తగ్గించి, ఆపకుండా కలుపుతూ సుమారు 15నిమిషాలు ఉంచాలి. మిశ్రమం బాగా చిక్కబడ్డాక దించేయాలి. ఒక ప్లేట్‌లో ఈ మిశ్రమాన్ని పోసి, సమానంగా పరిచి, చల్లారాక, నచ్చిన ఆకారంలో ముక్కలు కట్ చేయాలి. బాదంపప్పులతో గార్నిష్ చేయాలి. (తాజా పనీర్‌వాడితే మంచిది). ❐







సంక్రాంతి అల్లుళ్లుగా వస్తున్నాం

విక్టరీ వెంకటేష్, తమన్నా, మెహరీన్ హీరో హీరోయిన్లుగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు నిర్మాణంలోరూపొందుతోన్న చిత్రం ఎఫ్2.. అనిల్ రావిపూడి దర్శకుడు.. సంక్రాంతి కానుకగా ఈచిత్రాన్నిఈనెల 12న విడుదల చేయనున్నారు.. ఈసందర్భంగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహిం చారు.. వెంకటేష్‌మాట్లాడుతూ, ఈ సంక్రాంతికి ఈచిత్రం రావటం చాలా ఆనందంగా ఉందన్నారు.. పండగలకు వచ్చే ఫ్యామిలీ సినిమాలను ప్రేక్షకులు ఆదరిస్తారన్నారు. ఈ సంక్రాంతికి ఎఫ్2.. సంక్రాంతి అల్లుళ్లుగా వస్తున్నామన్నారు.. నేను పెద్ద హీరోలాగా ఎప్పుడూ అనుకోను అని.. కథ, దర్శకుడిని నమ్మి సినిమా చేశానన్నారు. అనిల్‌తో ఏది బాగుంది ఏది బాగోలేదు అని డిస్కస్ చేశానన్నారు. దిల్‌రాజు గారితో కూడ మంచి అనుబంధం ఉందన్నారు. ఈసినిమాకు నేనుపనిచేస్తుంటే.. కోప్రొడ్యూసర్, మేనేజర్‌లా కలిసిపోయి పనిచేశానన్నారు.. దృశ్యం, గురు సినిమాల మాదిరిలా తర్వాత చేసిన సినిమా అన్నారు. ఓ రకమైన ఎనర్జీని ఉండటం నాకే తెలిసిందన్నారు. చాలా నాచురల్‌గా చేశానని తెలిపారు. అనిల్‌కూడ చాలా ఫ్రీడం ఇచ్చి చేయించుకున్నాడని అన్నారు. వరుణ్‌తేజ్, రాజేంద్రప్రసాద్ గారితో కలిసి పనిచేయటం ఆనందంగా అన్పించిందన్నారు. తమన్నా , మెహరీన్ వండర్ వర్క్‌చేశారని, సినిమాకు పనిచేసిన సమీర్‌రెడ్డి, దేవిశ్రీ ప్రసాద్‌లకు థ్యాంక్స్ అన్నారు. .వరుణ్‌తేజ్ మాట్లాడుతూ, ఫస్ట్‌టైం ఓ మాస్ క్యారెక్టర్ చేశానని అన్నారు.. కామెడీ క్యారెక్టర్ అని, ఈసినిమా ఎప్పుడు స్టార్ట్‌అయిందో ఎప్పుడు అయిపోయిందో తెలియటం లేదన్నారు. ఎంటైర్ టీం కారణంగానే సినిమా చాలా త్వరగా పూర్తయిందన్నారు. ఈ జర్నీ మరపురాని తీపి గుర్తుగా మిగిలిపోతుందన్నారు. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ ఓ సినిమా సిద్ధం కావటానికి 23 క్రాఫ్ట్స్ కష్టం ఉండాల్సిందే అన్నారు. ఈసినిమాకు తామంతా అలానేకష్టపడ్డామని తెలిపారు.. వెంకటేష్‌గారితో రెండోసారి పనిచేసే అవకాశం దక్కిందన్నారు.. కార్యక్ర మంలో తమన్నా, అనిల్ రావిపూడి మాట్లాడారు.



న్యూ మూవీ లుక్
వినయ విధేయ రామా: రామ్‌చరణ్

సెల్ఫీ వెనుక భేటీ

రొటీన్‌కు భిన్నంగా బాలీవుడ్ ప్రముఖుల బృందం ప్రధాని మోడీని కలిసింది.. దేశ అభివృద్ధిలో ఫిల్మ్ ఇండస్ట్రీ ఎలాంటి పాత్ర పోషించాలి.. తమవైపునుంచి ఎలాంటి సహకారం అందించాలి అనే విషయాలపై తాజాగా చర్చ జరిపింది.. ఈ బాలీవుడ్ బృందంకు కరణ్‌జోహార్ నేతృత్వం వహించారు.. రణబీర్ కపూర్, రణవీర్‌సింగ్, సిద్ధార్థ్‌మల్హోత్రా, ఆయుష్మాన్ ఖురానా, విక్కీ కౌశల్, రాజ్‌కుమార్‌రావ్, ఆలియాభట్, ఏక్తాకపూర్, భూమి ఫెడ్నేకర్, రోహిత్‌శెట్టి, అశ్విఇ అయ్యర్ తివారిలు ఉన్నారు.. చర్చలు అనంతరం ప్రధానతో ఒక సెల్ఫీ కూడ తీసుకున్నారు.. మధ్యలో ప్రధాని తనదైన శైలిలో నవ్వులు చిందిస్తూ ఉన్నారు. అన్నట్టు ఈ సెల్ఫీ తీసింది ఎవరో కాదు రణవీర్‌సింగ్...అదండీ చిత్రంకథ.



ఈవెంట్ బ్యూటీ: తమన్నా

భారీ పీరియాడిక్ మూవీ



బాహుబలి.. సౌత్‌లోనూ, నార్త్‌లోనూ బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన చిత్రమని తెలిసిందే. ఈరేంజ్ పీరియాడిక్ మూవీ మళ్లీ సౌత్‌లో రాబోతోంది.. మణిరత్నం ఆ భారీ సినిమాను తెరకెక్కించ బోతు న్నారు. తమిళ, తెలుగులో రూపొందబోతున్న ఈచిత్రంలో బాలీవుడ్ స్టార్స్ అమితాబ్‌బచ్చన్, ఐశ్వర్యరాయ్ నటించబోతున్నారు.. బాహుబలిసినిమాలో కట్టప్ప తరహా పాత్రను అమితాబ్ ఈచిత్రంలో పోషించనున్నారని తెలుస్తోంది.. హీరోయిన్‌గా ఐశ్వర్య నటించనుంది.. ఈభారీ చిత్రాన్ని కల్కి కృష్ణమూర్తి రచించిన చారిత్రక నవల పొన్నియిన్ సెల్వన్ ఆధారంగా ఈచిత్రాన్ని తెరకెక్కించనున్నారని తెలిసింది.. అయిదు పార్టులుగా ఉన్న ఈ కథను అన్ని కలిపి మూడు పార్టులుగా ఈచిత్రాన్ని రూపొందించ బోతున్నారు.. దాదాపు రెండున్నర సంవత్సరాలపాటు ఈచిత్రాన్ని రూపొందించాలని మణిరత్నం ప్లాన్‌చేసు_న్నట్టుగా తెలిసింది.. సంక్రాంతికి ఈచిత్రంపై మణి రత్నం మరిన్ని వివరాలను తెలియజేయ నున్నారని తమిళ సినీవర్గ సమాచారం.



న్యూ ఫొటో షూట్
భావనారావ్

చిన్నపుడే చేయాల్సి ఉంది..




సినిమా రంగంలోని కుటుంబాల్లో చిన్ని పిల్లలు, బాలనటులుగా కన్పించటం మామూలే.. చిన్నపిల్లలు చేయాల్సిన పాత్రలేవైనా .ఉంటే సినీ ఫ్యామిలీస్‌నే వాకబు చేస్తుంటారు.. తర్వాత రోజుల్లో హీరోలుగా మారిన చాలా మంది ఒకప్పుడు బాల నటులుగానే కన్పించిన వాళ్లే..విషయానికొస్తే.. మెగా కుర్రాడు వరుణ్‌తేజ్‌కు కూడా అలాంటి అవకాశాలు వచ్చాయట.. చిన్నపిల్లాడిగా ఉండగా విక్టరీ వెంకటేష్‌తోనే ఒకటికి రెండుసార్లు కలిసినటించే అవకాశం వచ్చిందని, కానీ కొన్ని కారణాల వల్ల ఆ సినిమాలు చేయలేకపోయానని వరుణ్‌స్వయంగా వెల్లడించారు. తాజాగా ఆయన వెంకటేష్‌తో ఎఫ్2 మల్టీస్టారర్ చేసిన సంగతి తెలిసిందే.. వెంకీ సినిమా ఇంట్లో ఇల్లాలు వటింట్లో ప్రియురాలు లో ఆయన కొడుకుగా గడుసు పిల్లాడిపాత్ర కోసం ముందు తననే అనుకున్నారని తెలిపారు.. కానీ ఆసినిమా చేయలేకపోయానని, తర్వాత వాసులో వెంకీ తమ్ముడు పాత్రకు వరుణ్‌ను తీసుకోవాల నుకున్నారట.. అలా రెండుసార్లు వెంకీతో నటించే అవకాశం మిస్సయ్యానని అయితే ఇపుడు హీరోగా మారిన తర్వాత ఆయనతో స్క్రీన్‌షేర్ చేసుకోవటం చాలా సంతోషంగా ఉందని వరుణ్ వివరించారు.

ఎంతో అన్యోన్యంగా



చంటిపాపల్లా ఇంతగా జోవియల్‌గా కలిసిపోయి ఉంటే కాపురాలు ఎంత హాయిగా ఉంటాయో.. చాలా మంది కంటే ఎంతో అన్యోన్యంగా ఉంటూ సామ్, చై జోడీ కొత్త డెఫినిషన్ ఇస్తున్నారు. అన్యోన్యంగా ఆహ్లాదంగా ఈ జంట సెలబ్రేషన్స్‌ను చూస్తుంటే రెండుకళ్లూ చాలవు అన్పిస్తుంది.. ఇటీవలే సామ్ ఓ హిట్ కూడ ఇచ్చింది.. పచ్చళ్లు తానాలనుంది.. కొత్త ఏడాది కొత్త గోల్ అంటూ చెప్పుకొచ్చింది.. తాజాగా రివీలైన ఈ ఫొటో చెప్పకనే చెబుతోంది.. సామ్ ఏకంగా చైతూ భుజం ఎక్కి ఎంతో జాలా మూడ్‌లో కన్పిస్తోంది.. చైతూ హీమ్యాన్‌లా అంత బరువును బాగానే మోస్తున్నాడు. ఆసక్తికరంగా భార్యభర్తల కథతో మిడిల్ క్లాస్ ఈతిబాధలతో తీస్తున్న మజిలీ చిత్రంలోనూ ఈ జంట ఇంతే ఇదిగా సెలబ్రేట్ చేసుకుని ఉంటారని అర్థమవుతోంది.. క్రిస్మస్, కొత్త ఏడాది సెలబ్రేషన్స్‌ను చై చాలా కొత్తగా విదేశాల్లో ప్లాన్‌చేశాడు.. ఆ వేడుకలో సామ్ ఇలా సెలబ్రేట్ చేసుకుందని తెలుస్తోంది.



అప్పటి లవ్‌కు బ్రేకప్

తాప్సీ.. తెలుగు సినిమాలు కొన్నిచేసి తర్వాత బాలీవుడ్ బాటపట్టింది.. బేబి, పింక్, నామ్ షబానా , జుద్వా2 చిత్రాలతో మంచి జోరుతో అక్కడ ఆశించినస్థాయిలో కెరీర్‌ను కొనసాగిస్తోంది.. మన్మార్జియాన్ చిత్రంతో హిట్ అందుకున్న ఈ పంజాబీ బ్యూటీ ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సైన్‌చేసింది.. ఇటీవల కొన్ని పరిణామాల తర్వాత తన ప్రేమకథను కంచికి చేరిందని తాప్సీ వ్యాఖ్యానించటం సంచలనమైంది.. అయితే బ్రేకప్ చెప్పింది తన్న చిన్ననాటి ప్రేమకథ అంట.. టీనేజ్ లవ్‌స్టోరీ అని తెలిపింది.. అమ్మడు 9వ తరగతి చదువుకునే రోజుల్లోనే ప్రేమలో పడిందట.. అయితే పదో తరగతి అందరికీ చాలా ఇంపార్టెంట్.. పరీక్షల్లో పాస్ కావాలంటే టెన్షన్లు తప్పదు.. ఆ క్రమంలోనే మొగ్గలోనే ప్రేమికుడు తూచ్ చెప్పాడట.. భయంతో తన లవర్ స్వయంగా నో చెప్పటం తనకు పెద్ద షాకిచ్చిందట.. అదే విషయాన్ని తాప్సీ ఇపుడు గుర్తుచేసుకుంటూ అభిమానులకు ఒకింత షాకిచ్చింది..తాజాగా ఈ అమ్మడు క్రీడలకు, క్రీడాకారులకు మద్దతుగా పలుసామాజిక మాధ్యమాల్లో పాల్గొంటున్న సంగతి తెలిసిందే.



యువ

వార్త, విజయవాడ, శనివారం జనవరి 12 2019




శభాష్ మానసి

అన్నీ బాగుంటేనే కాదు ఒక కాలు లేకున్నా ఆ అమ్మాయి అథ్లెట్ అయింది. జీవితం ఎప్పుడూ సవాళ్లను విసురుతూనే ఉంటుంది. వాటిని ఎదుర్కొని నిలిచిన వారిదే విజయం. పారా అథ్లెట్ మానసి జోషి అది నిజం చేసి చూపింది. ప్రమాదం ఆమె జీవితాన్ని తలకిందులు చేసినా పారా బ్యాడ్మింటన్ క్రీడాకారిణిగా గుర్తింపు సాధించింది. మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చిన మానసి తండ్రి ముంబయ్‌లో సైంటిస్టుగా రిటైర్ అయ్యారు. ఆమెకు చిన్నప్పటి నుండి బ్యాడ్మింటన్ అంటే ఇష్టం ఉన్నా ఏ పోటీల్లోను పాల్గొనలేదు. ఇంజనీరింగ్ అయ్యాక ఉద్యోగంలో చేరింది. ఆఫీసుకు సొంతంగా బండినడుపుకుంటూ వెళ్లేది. అలా ఒకరోజు బండికి ట్రక్కు ఢీకొన్న ప్రమాదంలో ఎడమ కాలు తీసేయాల్సి వచ్చింది. కాలు లేకపోవడంతో చాలా కాలం బాధపడింది. అయినా ఆమె అక్కడితో ఆగిపోలేదు. ఎప్పటిలా పనులు చేసుకోవాలకుంది. అంతకుమించి ఇంకేమైనా చేయాలనుకుంది. ప్రోస్థటిక్ కాలుతో కష్టమైనా నడవడం, తన పనులు తాను చేసుకోగలిగింది. అంతేగాక బ్యాడ్మింటన్ ఆడుతూ బాధను దూరం చేసుకోసాగింది. ఆ ప్రయత్నంలోనే పారా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంది. స్కూబా డైవింగ్ నేర్చుకుంది. పారా ఆసియన్‌గేమ్స్ కి అవకాశం రాకపోవడంతో తరువాత జాతీయస్థాయిలోనే రజతం గెలుచుకుంది. స్పెయిన్‌లో జరిగిన పారా బ్యాడ్మింటన్‌లో బంగారు పతకంతోపాటు రెండు రజతాలు సాధించింది. నాకు కాలు లేదన్న విషయాన్ని గుర్తు చేసుకోను. సాధ్యమైనన్ని ఛాంపియన్ షిప్పుల్లో బంగారుపతకం అందుకోవడమే తన లక్ష్యంగా చెపుతుంది మానసి. విద్యాసంస్థలు, కార్పొరేట్ కంపెనీలు తనను మోటివేషనల్ స్పీకర్‌గా ఆహ్వానిస్తున్నాయి. నేను ఇంత మందికి ఆదర్శంగా నిలుస్తానని అనుకోలేదంటుంది మానసి.

'జిమ్'కు సమాచారకేంద్రం

మనలో చాలా మందికి టైమ్‌కి తినకపోతే కష్టం. అలాగే కొందరికి టైమ్‌కి వ్యాయామం చేయకపోతే కష్టం. అలాంటి వారి కోసం వచ్చిందే జిమ్‌పిక్. దేశంలోని ప్రధాన నగరాల్లో ఉండే జిమ్ సెంటర్లు, ఫిట్‌నెస్ ట్రైనర్ల సమాచారం దీన్లో ఉంటుంది. బెంగళూరు కేంద్రంగా పనిచేసే ఈ సంస్థను అమరేష్ ఓజా, కరణ్ మాలిక్ 2013లో స్థాపించారు. ఐఐఎమ్ బెంగళూరు పూర్వ విద్యార్థి అయిన ఓజా ఈ సంస్థను ప్రారంభించడానికి ముందు పలు సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేశాడు. ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యం ఇచ్చే తనలాంటి వారికోసం ఒక వేదిక ఉండాలని దీన్ని ప్రారంభించాడు. ఖాతాదారులూ, ట్రైనర్ల కోసం విడివిడి ఆప్‌లూ ఉన్నాయి. ఎవరైనా పర్సనల్ ట్రైనర్లని పెట్టుకోవాలనుకుంటే ఆ సౌలభ్యమూ ఉంటుంది. జిమ్‌లతోపాటు యోగా కేంద్రాలూ, ఏరోబిక్స్, జుంబా డ్యాన్స్, ఫిట్‌నెస్ స్టూడియోలూ, మార్షల్ ఆర్ట్స్ కేంద్రాల సమాచారాన్ని ఆయా విభాగాల్లో శిక్షకుల సమాచారాన్ని, డైటీషియన్ల వివరాల్ని పొందవచ్చు. కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగుల కోసం ఆఫీసుల్లోనే ఫిట్‌నెస్ సెషన్లు నిర్వహిస్తూ ఒత్తిడి, వెన్నునొప్పి, స్పాండిలైటిస్, మెడనొప్పి, లాంటి సమస్యల్ని








నయం చేసే వ్యాయామాలపైన ఎక్స్‌పర్ట్‌లు ట్రైనింగ్ ఇస్తారు. జిమ్‌పిక్‌లో 25 పట్టణాల్లోని 12 వేల ట్రైనింగ్ సెంటర్లు, 7500 మంది ట్రైనర్ల సమాచారం ఉంది. ఆప్‌లోని బ్లాగ్ విభాగంలో ఎప్పటికప్పుడు ఫిట్‌నెస్‌కు, ఫుడ్‌కు సంబంధించిన వీడియోల్ని, ప్రయోజనకరమైన సమాచారాన్ని అందిస్తూ ఉంటారు.



మన తెలుగమ్మాయి శ్రుతి పళనియప్పన్

కౌన్సిల్‌కి ఇండో అమెరికన్ అమ్మాయి శృతి పళనియప్పన్ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలోని అండర్ గ్రాడ్యుయట్ కౌన్సిల్‌కు ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యింది. ఆమె తల్లిదండ్రుల స్వస్థలం చెన్నై. 1992లో వాళ్లు అమెరికాకు వలస వెళ్లారు. శృతితో చదువుతున్న జూలియా హూస వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యింది. విద్యార్థులతో కలిసి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం కోసం కౌన్సిల్ కృషి చేస్తుందని శృతి పళనియప్పన్ చెప్పింది. ఇంతకు ముందే తాను కొన్ని ప్రణాళికలు ఏర్పరచుకుంది. ఫిలడెల్ఫియాలోని డెమొక్రటిక్ నేషనల్ కన్వెన్షన్‌లో డెలిగేట్‌గా పిన్న వయస్కురాలు శృతి.

శృతికి, వైస్ ప్రెసిడెంట్‌కు కలిపి వారి ప్రత్యర్థి కంటే 41.5 శాతం అధికంగా ఓట్లు అధికంగా వచ్చాయి. ఈ ఇద్దరు విద్యార్థులు చాలా కాలంగా అండర్ గ్రాడ్యుయేట్ కౌన్సిల్‌లో సభ్యులుగా ఉన్నారు. మేక్ హార్వర్డ్ హోమ్ అనే స్లోగన్‌తో ప్రచారాన్ని నిర్వహించారు.



రచనలకు ఆహ్వానం

యువచైతన్యం, ఆశలు, ఆశయాలు, పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు, ఆసక్తి కలిగించే సంబంధిత అంశాలు, కొత్తపోకడలు తదితర విషయాలపై రచనలు'యువ' శీర్షికకు పంపండి. చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

ఇ మెయిల్: features@vaartha.com

ఆకట్టుకునే బెల్టులు

యువతకు నచ్చే ఫ్యాషన్లలో బెల్టులు ఒకటి. ఇదివరకు ఒకే రకం బెల్టులు ఉండేవి. ప్రస్తుతం రకరకాల రంగుల్లో, రకరకాల డిజైన్లలో బెల్టులు ఉంటున్నాయి. డ్రెస్‌లకు తగినట్లుగా ప్రింటెండ్‌తో, సన్నగా నాజూగ్గా ఉండే బెల్టులు అమ్మాయిలు ఎంతో ఇష్టపడుతున్నారు. ప్యాంట్లు ఇతర డ్రెస్‌లకు కూడా తగినట్లుగా అమరేలా బెల్టులు మార్కెట్లో దొరుకుతున్నాయి. కొన్ని రకాలు ఇక్కడ మీ కోసం..

















హాయిహాయిగా!

రోజంతా తక్కువ చికాకులతో, సాఫీగా సాగిపోవాలంటే జీవన ప్రణాళికలో కొన్ని మార్పులు తప్పనిసరిగా చేసుకోవాలి. ఏ పనిచేసినా దానిపైనే దృష్టి నిలపడం ముఖ్యం. దాన్నే ఏకాగ్రత అంటాం. కానీ నేటితరం యాంత్రికత మనకు దాన్ని దూరం చేస్తున్నది. అలాగే నిద్రలేచిన వెంటనే మొదట కాసిని నీళ్ల తాగాలి. డీహైడ్రేట్ అయిన శరీరం తిరిగి చురుగ్గా మారుతుంది. ఆపై హడావుడిగా పనుల్లోకి పరుగెత్తకుండా కాసేపు పచ్చని మొక్కలపై దృష్టి కేంద్రీకరించాలి. ఆ ప్రభావం రోజంతా ఉంటుంది.



ఆ సమయంలో చేయకూడని పని ఏమిటంటే స్మార్ట్‌ఫోన్ వాడకం. లేవగానే ఫేస్‌బుక్, వాట్సప్‌లు చెక్ చేసుకోవడం నేటి యువతకు ముఖ్యమైన పనిగా తయారైంది. అలా చేస్తూ పోతే తెలియకుండానే సమయం వృధా అవుతుంది. దాంతో ఆ రోజు చేయాల్సిన పనులన్నీ వాయిదా పడతాయి. మిగిలిన పనులన్నీ హడావుడిగా పూర్తి చేయాల్సి వస్తుంది. అలా కాకుండా మొదటి రెండు మూడు గంటల్లో ముఖ్యమైన పనుల్ని పూర్తి చేసుకోగలిగితే చివరిలో హడావుడి ఉండదు.

ఆర్తి కొంటే 45% రిటర్నులే..!



న్యూఢిల్లీ, జనవరి 11: దేశీయ మార్కెట్లలో బ్లూచిప్ స్టాక్స్ కొన్నా లాభాలు అంతంత మాత్రంగానే ఉన్నా, ఈ కాలంలో ఇన్వెస్టర్లు అంచనాలకు మించి లాభాలను సాధించే షేరు ఒకటుంది. గత 10ఏళ్లలో స్థిరంగా లాభాలను సాధిస్తూ, 4500శాతం పుంజుకున్న షేరు అది. 2009 జనవరి 1న రూ.10,000పెట్టుబడి పెట్టిన వారికి డిసెంబరు 2018 నాటికి రూ.4,50,000 ఇచ్చిన షేరు ఆర్తి ఇండస్ట్రీస్‌ది మాత్రమే. కెమికల్స్ రంగంలో 78శాతం రెవెన్యూ, ఫార్మా రంగంలో 15 శాతం రెవెన్యూ, గృహ మరియు పర్సనల్ కేర్ రంగంలో 7 శాతం రెవెన్యూ కలిగిన ఆర్తి ఇండస్ట్రీస్ గత సంవత్సరం 27 శాతం గ్రోత్‌తో దూసుకెళ్లింది. 2019లో కూడా పలు ప్రముఖ బ్రోకరేజ్ సంస్థల పోర్ట్‌ఫోలియోలో అగ్రభాగంలో నిలిచింది ఈ మిడ్‌క్యాప్ షేరు. గత పదేళ్లలో ఈ షేరు కొన్న ఇన్వెస్టర్లకు 45రెట్లు లాభాలు పంచింది ఆర్తి ఇండస్ట్రీస్. ప్రాఫిట్ యువర్ ట్రేడ్ పోర్టల్ కూడా ఈ షేరు మీద కొన్ని కథనాలను ప్రచురించింది. పివైటి వినియోగదారులకు రిఫర్ చేసిన షేరు కూడా ఇదే. అత్యంత విజయవంతం అయిన ఆర్తి ఇండస్ట్రీస్ షేరు మీద బ్రోకరేజ్ సంస్థలు ఈ సంవత్సరం కూడా ఎక్కువ అంచనాలే పెట్టుకున్నాయి. మిడ్‌క్యాప్ రంగం 2018లో క్షీణించినా, ఈ షేరు మాత్రం లాభాల్లోనే సాగింది. యాక్సిస్ సెక్యూరిటీస్ ఈ షేరు టార్గెట్ ధర రూ.1,740గా పేర్కొంటుంది. సామర్థ్య విస్తరణ, పెరుగుతున్న డిమాండ్ వంటివి రానున్న రెండేళ్లలో ఆర్తి ఇండస్ట్రీస్ రెవెన్యూను డబుల్ చేస్తాయని ఎనలిస్టులు భావిస్తున్నారు. 2017-18 వార్షిక నివేదికలో చైనాలోని పర్యావరణ ఆందోళనల వల్ల, అక్కడి కెమికల్స్, ఫార్మా ఉత్పత్తులు తగ్గడంతో భారతీయ కంపెనీలకు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కెమికల్ ఉత్పత్తులకు అవకాశాలు ఏర్పడ్డాయి. దీంతో ఈ రంగంలో వృద్ధిని సాధించడానికి అది దోహదపడిందని ఆర్తి ఇండస్ట్రీస్ వెల్లడించింది. 1984లో ఇన్ కార్పొరేట్‌గా రంగంలోకి దిగిన ఈ కంపెనీ బెంజీన్ డెరివేటివ్స్, ఉత్పత్తుల్లో అగ్రగామిగా నిలిచింది. దాదాపు 17 ఉత్పత్తి యూనిట్లతో, 200 ఉత్పత్తుల విక్రయాలతో, 60 దేశాలకు తన సరకును ఎగుమతులు చేస్తూ తన వ్యాపారాన్ని విస్తరించింది. ఆర్తి ఇండస్ట్రీస్ తన హోమ్ అండ్ పర్సనల్ కేర్ రంగాన్ని పూర్తిగా విలీనం చేసుకునే దిశగా యత్నాలు చేస్తుంది. అందులోని షేరు హోల్డర్లు కూడా ఇప్పుడు ఆర్తి ఇండస్ట్రీస్‌లో వాటాదారులు అవుతారు. కోర్టు ఆదేశాల మేరకు ఈ విలీనం 2019 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి పూర్తి కానుంది. ఈ విలీనం జరిగాక ఆర్తి మార్కెట్ కేపిటలైజేషన్ మరింత పెరగొచ్చని ఎనలిస్టులు భావిస్తున్నారు.

2009 జనవరి 1న రూ.10,000 పెట్టుబడి పెట్టిన వారికి డిసెంబరు 2018 నాటికి రూ.4,50,000 ఇచ్చిన షేరు ఆర్తి ఇండస్ట్రీస్‌ది మాత్రమే

బెవరేజెస్‌కు కిక్కిచ్చిన రాడికో ఖైతాన్..!

న్యూఢిల్లీ, జనవరి 11: 2018లో మార్కెట్లో బ్రూవరీస్ కంపెనీల షేర్లు గణనీయంగా క్షీణించాయి. వీటన్నిటికి అతీతంగా ఒక్క రాడికో ఖైతాన్ మాత్రం 25 శాతం పెరిగి ఎస్అండ్‌పి బిఎస్ఇ ఇండెక్స్ బెంచ్ మార్క్‌లలో 4.97శాతం వృద్ధిని సాధించింది. ఇదే సమయంలో మిగతా బ్రూవరీస్ అయిన యునైటెడ్ స్పిరిట్, పిన్ కాన్ స్పిరిట్, జిఎం బ్రూవరీస్ 6నుంచి 40శాతం క్షీణించాయి. రాడికో ఖైతాన్ 3 కొత్త ప్రీమియమ్ బ్రాండ్లను మార్కెట్లో విడుదల చేసింది. 8 పిఎం బ్లాక్ విస్కి, మార్ఫియస్ బ్లాక్ బ్రాందీ, జైసల్మేర్ ఇండియన్ క్రాఫ్ట్ జిన్‌లను మార్కెట్లో ప్రవేశ పెట్టింది. వీటికి క్రమంగా ఆదరణ దక్కడంతో కంపెనీ మార్జిన్ల సూచీలు పెరిగాయి. ఈ బ్రాండ్ల విక్రయాల ద్వాఅర కంపెనీ డబుల్ డిజిట్ గ్రోత్ విలువను సాధించింది. వీటితోపాటు మిగతా బ్రాండ్ల అమ్మకాలతో ఓవరాల్ రెవెన్యూ 300 బేసిస్ పాయింట్ల వరకూ పుంజుకున్నాయి. 2017-18లో బేసిస్ పాయింట్ల పెరుగుదల శాతం 26ఉండగా, 2018-19మొదటి అర్థభాగంనాటికల్లా అది 29శాతానికి పెరిగింది.



అంతేకాకుండా ఉత్తరప్రదేశ్‌లోని కొత్త ఎక్సైజ్ పాలసీ కూడా కంపెనీకి కలిసొచ్చిన అంశం. టెండర్ ప్రక్రియ, కార్టిలైజేషన్, డిజిటలైజేషన్ వంటి వాటిలో రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను సరళీకరించడంతో రాడికో ఖైతాన్ మార్జిన్లు పెరిగాయని కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ దిలీప్ బాంతీయా తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా లిక్కర్ కంపెనీలకు దేశీయంగా పలు అవాంతరాలు ఎదురయ్యాయి. నోట్ల రద్దు, రాష్ట్రాలపరంగా మద్యరహిత పాలసీలు, ప్రొహిబిషన్, నేషనల్ హైవేల సమీపంలో మద్యం విక్రయాల నిషేధం, జిఎస్‌టి వంటి కారణాల వల్ల లిక్కర్ సంస్థలు నష్టాల దారిలోనే నడుస్తున్నాయి. అయినప్పటికీ, ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా రాడికో తన రుణభారాన్ని చాలావరకూ తగ్గించుకోగలిగింది. సంస్థ రుణ భారం రూ.380కోట్లు ఉండగా, అందులో 50శాతం రుణాలను చెల్లించివేసింది. 2019లో ఈ సంస్థ కొనుగోలు రేటింగ్స్ లభించడమే కాకుండా బెస్ట్ పెర్ఫార్మన్స్ రేటింగ్స్ కూడా దక్కాయి. పలు ఎసెట్ మేనేజర్లు ఈ షేర్ల మీద ఎక్కువ దృష్టి సారిస్తున్నారు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
ఐటిసి	294.15	1.57
హిండాల్కో	206.90	1.42
ఎన్ఎండిసి	92.35	1.37
భెల్	69.00	0.22
గ్రాసిమ్	823.25	0.37
ఇండియన్ బ్యాంకు	252.45	0.32
వేదాంతా	197.40	1.00
ఎసిసి	1462.00	0.98
బయోకాన్	635.70	0.83
ఒఎన్‌జిసి	144.25	0.70
ఎన్‌టిపిసి	149.00	0.61

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

టిసిఎస్	1844.40	-2.34
టాటామోటార్స్	95.60	-2.34
డిఎల్ఎఫ్	180.55	-1.63
భారతిఎయిర్‌టెల్	333.80	-1.04
గెయిల్ఇండియా	340.00	-1.13
ఎస్‌బ్యాంకు	185.55	-0.72
లూపిన్	831.15	-0.82
మారుతిసుజుకి	7322.95	-0.93
డాక్టర్‌రెడ్డీస్	2586.15	-0.55
బాటాఇండియా	1158.65	-0.59
అదానీపవర్	50.15	-0.69

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	79
డ్రెస్స్‌డ్	(Dressed)	101
విత్ స్కిన్	(with skin)	146
స్కిన్‌లెస్	(Skinless)	167

భారీ ట్రేడింగ్, షేర్లు అప్

ముంబై, జనవరి 11: దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల మధ్య కన్సాలిడేట్ అవుతున్నా కూడా, అటు ట్రేడర్లు, ఇటు ఇన్వెస్టర్లను భారీగా ఆకట్టుకుంటున్నాయి. దీంతో ఈ షేర్లు జోరందుకున్నాయి. వీటిలో విదేశాలకు బాస్మతి బియ్యాన్ని ఎగుమతి చేసే కేఆర్‌బిఎల్ లిమిటెడ్, దేశీయ ఫార్మా కంపెనీ క్యాప్లిన్ పాయింట్ లేబొరేటరీస్ నష్టాల మార్కెట్లోనూ భారీ లాభాలతో కళకళలాడతున్నాయి. మిగిలిన షేర్లలో లావాదేవీలు జోరందుకున్నప్పటికీ అటూ ఇటుగా ట్రేడవుతున్నాయి. కెఆర్‌బిఎల్ లిమిటెడ్: ఢిల్లీ కేంద్రంగా కార్యకలాపాలు విస్తరించిన కెఆర్‌బిఎల్ షేరు భారీ ట్రేడింగ్ జరుగుతోంది. గత 20 రోజుల సగటు పరిమాణంతో పోలిస్తే ఇప్పటివరకూ 30 రెట్లు అధికంగా ట్రేడింగ్ నమోదైంది. ఈ నేపథ్యంలో ఈ షేరు 11శాతంపైగా పెరిగి రూ.325వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.331వద్ద గరిష్టాన్ని, రూ.298వద్ద కనిష్టానికి చేరింది. ఎఐఎ ఇంజినీరింగ్: గుజరాత్ కేంద్రంగా కార్యకలాపాలు విస్తరించిన ఎఐఎ ఇంజినీరింగ్ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 0.8శాతం క్షీణించి రూ.1658వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.1680-1646మధ్య ఊగిసలాడింది. గత 20 రోజుల సగటుతో పోలిస్తే ఇప్పటివరకూ ఈ షేరు ఏకంగా 20 రెట్లు అధికంగా ట్రేడింగ్ పరిమాణం నమోదైంది. క్యాప్లిన్ పాయింట్: చెన్నై కేంద్రంగా కార్యకలాపాలు విస్తరించిన క్యాప్లిన్ పాయింట్‌లేబ్ కౌంటర్‌లో లావాదేవీలు జోరందుకున్నాయి. గత 20 రోజుల సగటుతో పోలిస్తే ఇప్పటివరకూ 20 రెట్లు అధికంగా ట్రేడింగ్ పరిమాణం నమోదైంది. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 8శాతం పెరిగి రూ.411వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.418వద్ద గరిష్టాన్ని, రూ.381వద్ద కనిష్టానికి చేరింది. లారస్ లేబ్స్ లిమిటెడ్: హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు విస్తరించిన లారస్ లేబ్స్ లిమిటెడ్ షేరు ట్రేడింగ్ జోరందుకుంది. గత 20 రోజుల సగటుతో పోలిస్తే ఇప్పటివరకూ 8 రెట్లు అధికంగా షేర్లుచేతులు మారాయి. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 0.6శాతం నష్టతో రూ.376వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.376వద్ద గరిష్టానికి చేరింది.

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, జనవరి 11: ప్రపంచ స్టాక్ మార్కెట్లు సానుకూలంగా ఉన్నప్పటికీ దేశీయంగా ఇన్వెస్టర్లు అమ్మకాలపై దృష్టి సారించారు. దీంతో మొదట హుషారుగా ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు తర్వాత కొంత నష్టాల బాట పట్టాయి. రోజంతా నేలచూపులతోనే కదిలిచివరికి నీరసంగా ముగిసాయి. అయితే చివరికి సెన్సెక్స్ 97పాయింట్లు క్షీణించి 36,010వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 27పాయింట్లు పతనమై 10,795వద్ద



నిలిచింది. గురువారం వరుసగా ఐదో రోజు అమెరికా మార్కెట్లు లాభపడగా, నేటి ట్రేడింగ్‌లో ఆసియా మార్కెట్లు పెరిగాయి. ఎన్ఎస్ఇలో రియల్టీ, పిఎస్‌యు బ్యాంకులు, ఆటో 1.3శాతం 0.8శాతం మధ్య పతనమయ్యాయి. ఎఫ్ఎంసిజి మాత్రమే లాభపడింది. నిఫ్టీ దిగ్గజాలలో ఇండస్ ఇండ్, టాటా మోటార్స్, ఇన్‌ఫ్రాటెల్, టిసిఎస్, ఎస్‌బ్యాంకు, గెయిల్ ఇండియా, ఎల్అండ్‌టి, టాటా స్టీల్, ఎస్‌బిఐ, అదానీ పోర్ట్స్ 3.5శాతం నుంచి 1.25శాతం మధ్య క్షీణించాయి. అయితే ఐటిసి, యూపిఎల్, ఐఒసి, హిండాల్కో, ఒఎన్‌జిసి, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, వేదాంతా, హెచ్‌డిఎఫ్‌సి 1.8శాతం నుంచి 0.5శాతం మధ్య పెరిగాయి.

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	426	Hyderabad
నెక్ రేట్లు	(12 - 1 - 2019)	NECC RATES
(రిటైల్ ధర రూ.5.00		(Retail Price Rs.5.00)
విజయవాడ	453	Vijayawada
గోదావరి	453	Godavari
విశాఖపట్నం	458	Visakha
వరంగల్	441	Warangal
చిత్తూరు	448	Chittoor
చెన్నై	445	Chennai
ముంబయి	494	Mumbai
న్యూఢిల్లీ	460	New Delhi
కోల్‌కతా	492	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	430	Namakkal

బులియన్ ధరలు

	11 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32000	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	30120	30440
వెండి .999 (కేజి)	39570	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31990	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	30110	30420
వెండి .999 (కేజి)	39568	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	31980	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39572	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32010	32340
22 క్యారెట్లు (10గ్రా)	30130	30460
వెండి (కేజి)	39567	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	39570	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	31560	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39570	41528

దూసుకొస్తున్న ఎయిర్‌టాక్సీలు

న్యూఢిల్లీ, జనవరి 11: రద్దీ ఎక్కువగా ఉన్న నగరాల్లో రోడ్డు మార్గం ప్రయాణం చాలా ఇబ్బంది కరం. ప్రధానంగా రాజధాని నగరాల్లో నివసించేవారికి ఆ కష్టం ప్రతిరోజూ అనుభవంలోకి వస్తూ ఉంటుంది. నిమిషాల్లో చేరుకోవాల్సిన ప్రయాణం, రద్దీ కారణంగా గంటలు పడుతుంది. అంతర్జాతీయంగా న్యూయార్క్ లాస్‌ఏంజెల్స్, హోస్టన్, అట్లాంటా వంటి నగరాల్లో వాహన రద్దీ అత్యధికంగా ఉంటుంది. దీనికి పరిష్కారంగా, మెట్రో రైలు వంటి ప్రాజెక్టులు కొన్ని నగరాల్లో ఏర్పాటు చేశారు. అయితే ఈ మెట్రో రైలే వ్యవస్థ నిర్మాణం వ్యయంతో కూడుకున్నదే కాక, కొంత ప్రయాస కూడా. అన్ని ప్రదేశాలకు అనుసంధానమై ఉండే అవకాశం లేకపోవడమూ మరో ప్రతికూలాంశంగా పేర్కొనవచ్చు. వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా కొన్నేళ్లక్రితం ఎయిర్‌టాక్సీ అనే రవాణా వ్యవస్థ గురించి వార్తలొచ్చాయి. ట్రాఫిక్‌తో సంబంధం లేకుండా ఈ టాక్సీలు గాలిలో ప్రయాణించడం వల్ల, సమయం బాగా ఆదా అవుతుంది. ఎయిర్ టాక్సీలను హెలికాప్టర్లకు హైబ్రీడ్ వెర్షన్‌గా చెప్పుకోవచ్చు. అయితే ఈ ఎయిర్‌టాక్సీలను బెల్ నెక్సస్ అనే సంస్థ తయారీ చేస్తోంది. దీనికి ఊబర్ సంస్థ అనధికార భాగస్వామి. ఈ సంవత్సరం లాస్ ఏంజిల్స్‌లో జనవరి 8 నుంచి 11 వరకూ జరుగుతున్న సిఇఎస్ సాంకేతిక ప్రదర్శనలో భాగంగా సంస్థ ఈ వాహన నమూనాను అర్బన్ ఎయిర్ మొబిలిటీ వెహికిల్ పేరుతో ఆవిష్కరించారు. ఈ ఎయిర్ టాక్సీలను 2020లో అన్ని ముఖ్యమైన నగరాల్లో అందుబాటులోకి తెచ్చే యోచనలో ఉన్నట్లు బెల్ నెక్సస్ సంస్థ కార్య నిర్వాహక ఉపాధ్యక్షుడు రాబర్డ్ హాస్టింగ్స్ వెల్లడించారు. ఈ రంగంలో ప్రస్తుతం తాము అనుసరిస్తున్న టెక్నాలజీ మరీ అంత కఠినమేమీ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యుత్‌తో నడిచే ఈ ఎయిర్‌టాక్సీలకు హైబ్రీడ్ విద్యుత్ ప్రొపల్షన్ వ్యవస్థతో ఆరు ఫ్యాన్లు ఉంటాయి. ఎయిర్ టాక్సీ ఎగరడం,



దిగడం, వివిధ కోణాల్లో ముందుకు పోవడం, వేగాన్ని నియంత్రించడంలో ఈ వ్యవస్థే ముఖ్యమైంది. వాహనం బరువు 6వేల పౌండ్లు. ఎగిరేటప్పుడు దుమ్ము, వర్షం వంటి పరిస్థితులను తట్టుకుని ఉండగలదు. పక్షులు ఎదురైనా ప్రమాదమేమీ ఉండబోదు. ఈ టాక్సీలు నిట్టనిలువుగా ఎగరడం, దిగడం కోసం దీనిపై నాలుగేళ్లుగా దృష్టిపెట్టామని హాస్టింగ్స్ వెల్లడించారు.

కర్ణాటక బ్యాంకు ఒకే, బిఒఐ డౌన్

న్యూఢిల్లీ, జనవరి 11: ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో ప్రైవేట్ రంగ సంస్థ కర్ణాటక బ్యాంకు మంచి లాభాలను సాధించింది. దీంతో నష్టాల మార్కెట్లోనూ ఈ షేరు ఎదురీదుతోంది. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో కర్ణాటక బ్యాంకు షేరు 1.4శాతం పెరిగి రూ.117వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.114వద్ద కనిష్టానికి చేరింది. కాగా, మరోవైపు ఇసాప్ కింద ఉద్యోగులకు షేర్ల కేటాయింపును చేపట్టనున్నట్లు వెల్లడించడంతో బ్యాంకు ఆఫ్ ఇండియా షేరు డీలాపడింది. ఈ సంవత్సరం మూడవ త్రైమాసికంలో కర్ణాటక బ్యాంకు నికర లాభం రూ.87 కోట్ల నుంచి రూ.140 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం 8 శాతం పెరిగి రూ.488కోట్లకు చేరింది. డిసెంబర్‌నాటికల్లా కనీస పెట్టుబడుల నిష్పత్తి 11.98 శాతంగా నమోదైంది. కాగా త్రైమాసిక ప్రాతిపదికన ప్రొవిజన్లు రూ.196కోట్ల నుంచి రూ.209 కోట్లకు పెరిగాయి. స్థూల మొండిబకాయిలు 4.66 శాతం నుంచి 4.45 శాతానికి నీరసించగా, నికర ఎన్‌పిఎలు 3 శాతం వద్దే నిలకడగా ఉన్నాయి. అర్హత గల ఉద్యోగులకు ఈక్విటీ షేర్లను కేటాయించేందుకు బోర్డు అనుమతించినట్లు పిఎస్‌యు సంస్థ బ్యాంకు ఆఫ్ ఇండియా తాజాగా తెలియచేసింది. షేరుకి రూ.80ధరలో 10 కోట్ల వరకూ ఈక్విటీ షేర్లను సిబ్బందికి జారీచేయనున్నట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 2.3శాతం పతనమై రూ.104దిగువనకు చేరింది.

లెమన్ ట్రీ, రామ్ ఇన్ఫో జోష్

ముంబై, జనవరి 11: ఆంధ్రప్రదేశ్ హోటల్ నిర్వహణకు లైసెన్సింగ్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు వెల్లడించడంతో లెమన్‌ట్రీ హోటల్స్ షేరుజోరందుకుంది. కాగా మరోవైపు ఇతర సంస్థలతో కలిసి ఏర్పాటుచేసిన కన్సార్షియం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి కాంట్రాక్టును పొందిన వార్తలతో రామ్‌ఇన్ఫో లిమిటెడ్ షేరు వెలుగులోకి వచ్చింది. 2021 మార్చినాటికల్లా హోటల్ ప్రారంభం కానున్నట్లు అంచనా వేస్తుండడంతో లెమన్ ట్రీ షేరు ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 2.3శాతం పెరిగి రూ.72వద్ద ట్రేడవుతోంది.

స్మార్ట్‌ఫోన్‌తో రూ.40వేలు సంపాదించండి..!

న్యూఢిల్లీ, జనవరి 11: ఇంట్లోనే ఉండి పనిచేసి డబ్బులు సంపాదించడం ఈ మధ్యకాలంలో ఈ ట్రెండ్ బాగా కనిపిస్తోంది. అయితే దీనికి ముందుగా కావాల్సింది ఇంట్లో కంప్యూటర్, ల్యాప్‌టాప్ ఉండాలి. కానీ ఇప్పుడు ఓ స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు. ఇంటి వద్ద కూర్చొనే సంపాదించుకోవచ్చు. మీరు కూడా అలాగే ఇంట్లో నుంచే డబ్బు సంపాదించాలనుకుంటే, అది చాలా సులభం. మీ వద్ద స్మార్ట్‌ఫోన్‌గానీ, ల్యాప్‌టాప్, ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే చాలా. వేల రూపాయలు సంపాదించుకోవచ్చు. క్యాప్చా కోడ్ ఫిల్ చేయడం ద్వారా మీరు డబ్బు సంపాదించుకోవచ్చు. మీకు టైమ్ లిమిట్ ఏమీ ఉండదు. ఎంతసేపైనా పనిచేసుకోవచ్చు. మీకు వీలున్నప్పుడల్లా కంప్యూటర్ ముందు కూర్చొని క్యాప్చా కోడ్ ఫిల్‌చేస్తే చాలా. టైపింగ్ స్పీడ్ ఉంటే ఇంకా ఎక్కువ డబ్బులు మీ అకౌంట్‌లో పడతాయి. మీరు ఎప్పుడైనా ఏదైనా వెబ్‌సైట్‌లో అకౌంట్ క్రియేట్ చేసినా, లాగిన్ చేసినా ఓ ఇమేజ్ కనిపిస్తుంది. ఆ ఇమేజ్ చూసి అందులో అక్షరాలను కింద ఉన్న బాక్స్‌లో టైప్ చేయాల్సి ఉంటుంది. అప్పుడే మీరు లాగిన్ చేయడం సాధ్యమవుతుంది. దాన్నే క్యాప్చా కోడ్‌అంటారు. క్యాప్చా అనేది కంప్యూటర్ ప్రోగ్రామ్. సిస్టమ్ జెనరేటెడ్ కోడ్ అని కూడా అంటారు. మనిషికి, మెషీన్‌కు మధ్య తేడాను గుర్తించేందుకు క్యాప్చా కోడ్‌ని ఉపయోగిస్తుంటారు. స్పామ్, హ్యాకర్స్, సైబర్ ఛీటర్స్ నుంచి కాపాడేందుకు క్యాప్చాను ఎక్కువగా వాడుతుంటారు. ఇప్పుడు ఈ క్యాప్చా కోడ్ ద్వారానే మీరు డబ్బు సంపాదించవచ్చు. ఇందుకోసం గూగుల్‌లో మీకు చాలా వెబ్‌సైట్లు కనిపిస్తాయి. ముందు మీరు ఏదో ఓ వెబ్‌సైట్‌లో అకౌంట్ క్రియేట్ చేయాలి. ఆ తర్వాత యూజర్ నేమ్, పాస్‌వర్డ్‌తో లాగిన్ చేయాలి. క్యాప్చా కోడ్‌ను సరిగ్గా గుర్తుపట్టి ఎలా టైప్ చేయాలో నేర్పే వెబ్‌సైట్లు కూడా ఉన్నాయి. ఎందుకంటే మీరు క్యాప్చాను తప్పుగా టైప్ చేస్తే మీకు వచ్చే డబ్బుసల్లో కోత పడుతుంది. అందుకే ఒకవేళ మీకు క్యాప్చా సరిగ్గా అర్థం కాకపోతే స్టాప్‌పైన క్లిక్ చేసి మళ్లీ స్టార్ట్ చేయొచ్చు. క్యాప్చా ద్వారా మీరొక్కరే కాదు డబ్బు సంపాదించడం కాదు, మీ ఫ్రెండ్స్‌ని ఇన్వైట్ చేసినా మీకు డబ్బులొస్తాయి. మీరు పేమెంట్స్ కోసం పేపాల్ గానీ, పేజా అకౌంట్ క్రియేట్ చేయాలి. ఎందుకంటే చాలా వెబ్‌సైట్లు వీటి ద్వారానే పేమెంట్స్ చేస్తుంటాయి. వీటి ద్వారా అయితే మీ అకౌంట్‌లోకి సులువుగా డబ్బులు వస్తాయి.



సరళీకృత పన్ను విధానంలో జిఎస్‌టి భేష్!



ప్రధాని నరేంద్రమోడీ

న్యూఢిల్లీ, జనవరి 11: దేశంలో చిన్న, మధ్యతరహా మొత్తం వ్యాపారరంగానికి సులభ తరమైన పన్ను రిటర్ను లు దాఖలు చేసేందుకు వీలుగా జిఎస్‌టిలో పలు సంస్కరణలు తెచ్చినట్లు వెల్లడించారు.

జిఎస్‌టి మండలి నిర్ణయాలు చిన్న పరిశ్రమలకు మరింత మేలు చేస్తాయని భరోసా ఇచ్చా రు. ఎంఎస్‌ఎంఇ, ట్రేడర్లు ఇతర సేవలరంగాలకు ప్రభుత్వం సరళీకృతమైన స్నేహ పూర్వకమైన పన్నువిధా నాన్ని అమలు చేస్తోందన్నారు. ఇందుకోసం జిఎస్‌టి మండలి ప్రశంసనీయమైన నిర్ణయాలు తీసుకుంటున్నదని, దీనివల్ల ఎంఎస్‌ఎంఇ రంగానికి ఎంతో మేలు చేకూరు తుందని వెల్లడించారు. ముందురోజు జిఎస్‌టి మండలికి ఈ ఐదేళ్లకాలంలో చివరి సమావేశంగా ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ అధ్యక్షతన జరిగిన సంగతి తెలిసిందే. రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మోడీ ప్రభుత్వం ఎదుర్కొన్న పెద్దనోట్లరద్దు, జిఎస్‌టి విధానాల నుంచి విమర్శలను తప్పిం చుకునేందుకు సరళీకృత పన్నుల విధానాలను అమలు చేస్తోంది. ఒకే రిటర్నులు దాఖలు, 23 ఉత్పత్తుల శ్లాబ్‌లను మార్చ డం, కోటినుంచి కోటిన్నర వరకూ చిన్నపరిశ్రమలకు పన్నుపరిమితిని పెంపుచేయడం, ఈశాన్యరాష్ట్రాల్లో అయితే 20 లక్షలకు పెంచడం ఇతర రాష్ట్రాలకు 40 లక్షలవరకూ పన్ను పరిమితిని సడలించడం వంటివి చేపట్టిన సంగతి తెలిసిందే. కాంపోజిట్ పన్నువిధానంలో పరిమితి 1.5కోట్లకు పెంచడంతో ఇపుడు చిన్నపరిశ్రమలకే ఎక్కువ ప్రాధాన్యత లభిస్తోంది. టర్నోవర్‌పై ఒకటిశాతం పన్ను కాంపోజిట్ ట్యాక్స్‌కు లభిస్తుంది. ఈ విధానాలన్నీ ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచే అమలుకు వస్తున్నాయి. ఇక సరఫరారంగానికి సంబంధించి, సేవలరంగానికి సంబంధించి పన్ను రిమితిని రూ.50 లక్షలకు పెంచింది. కాంపోజిట్ ట్యాక్స్ పరిధిలో ఈ రంగాలు కేవలం ఆరుశాతం మాత్రమే పన్నుచెల్లించే సౌలభ్యం తెచ్చింది. కాంపోజిట్ పరిధిలో ట్రేడర్లు, ఉత్పత్తిదారులు రాయితీతో కూడిన ఒకటిశాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. రెస్టారెంట్లు ఐదుశాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. మొత్తం 1.17 కోట్ల బిజినెస్‌సంస్థలు జిఎస్‌టిపరిధిలో రిజిస్టురు అయి ఉన్నాయి. వీటిలో 18 లక్షల సంస్థలు కాంపోజిషన్ స్కీంను ఎంచుకున్నాయి. ఇక క్రమం తప్పకుండా జిఎస్‌టి పన్ను చెల్లింపుదారులు నెలవారీగా పన్నులు చెల్లించాలి. కంపోజిట్ సరఫరాదారు మాత్రం త్రైమాసికం వారీగా పన్నులు చెల్లించే సౌలభ్యం ఉంది. జిఎస్‌టి పరోక్షపన్నులరంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని, పన్నుచెల్లించేవారిసంఖ్య పెరిగిందని, రిజిస్టరు అయిన సంస్థల సంఖ్య గణనీయంగా పెరిగిందని, లక్షకోట్ల టర్నోవర్‌కు సైతం దాటుతున్నదని వెల్లడించారు.

మిల్లులవద్ద పేరుకుంటున్న చక్కెర నిల్వలు

న్యూఢిల్లీ, జనవరి 11: చక్కెర మిల్లుల వద్ద మిగులు నిల్వలు పేరుకుపోతున్నాయి. విశ్వవిపణిలో ధరలు తగ్గుతుండటంతో ఆధరలకు గిట్టుబాటుకాక ఉత్పత్తిసంస్థలు ఎగుమతులకు వెనుకంజ వేస్తుండటంతో నిల్వలు పేరుకు న్నాయి. వాస్తవానికి చక్కెర మిల్లులు 2.5 మిలియన్ టన్నుల నుంచి 3.5 మిలియన్ టన్నులకు ఎగుమతులు చేయాల్సి ఉంది. ఈ ఏడాది ఎగుమతులు ఐదుమిలియన్ టన్నులకు తక్కువగానే ఉన్నాయి. భారత్ రూపాయి పటిష్టం అవుతుండటం, అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు దిగజారుతుండటంతో పరిశ్రమ వర్గాలు ఎగుమతికి ఆసక్తిచూపించడం లేదు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా చక్కెర ఉత్పత్తిలో భారత్ నిలిచింది. 2018తో పోలిస్తే అంతర్జాతీయ ధరలు 20శాతం తగ్గి పోయాయి. కొద్దిపాటిగా మాత్రమే జరిగిన ఎగుమతులతో భారత్ మిల్లులవద్ద నిల్వలు పెరిగిపోయాయి. వచ్చే మార్కెటింగ్ సీజన్‌లో ప్రభుత్వం ఎగుమతులపరంగా పరిశ్రమకు కొంత మద్దతునివ్వాల్సి ఉంటుంది. మిల్లులు కొత్త కాంట్రాక్టులపై సంతకాలు చేసేందుకు సిద్ధంగా లేవు. స్థానికంగా ఉన్న ధరలతో పోలిస్తే విదేశీ



ధరలు మరింత తగ్గుతున్నాయి. దీనివత్త తేడా పెరుగుతున్నదని, దేశీయ మార్కెట్‌కే పరిమితం అవుతున్నారని ముంబయి కేంద్రంగా ఉన్న ఒక డీలర్ వెల్లడించారు. భారత్ ఇదేతీరులో ఉంటే 2.5 మిలియన్ టన్నులకు మించి ఉండకపోవచ్చని డీలర్లు చెపుతున్నారు. టన్ను ఒక్కింటికి భారత్‌లో 29,200 రూపాయలుగా ధరలు ఉంటే ఎగుమతిదారులకు 19వేల రూపాయలకు మించి దరలు లేవు. అలాగే రూపాయి వృద్ధి కూడా ఈ కాలంలో 5.5శాతంగా ఉంది. డాలరుకు 74.48 రూపాయలుగా పలికింది. అక్టోబరులో ఈ విధానాలవల్ల మిల్లులు విదేశీ డీలర్లనుంచి తమ మార్జిన్లు కూడా తక్కువగా ఉంటాయని అంచనావేసారు. 2018/19కి సంబంధించి సెప్టెంబరులోనే లక్ష్యాలను నిర్దేశించారు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించాల్సి ఉంది. చెరకు రైతులకు చెల్లింపులు నేరుగా చేయడం, నగదు సంక్షోభంతో చిక్కుకున్న మిల్లులకు ఎగుమతులప ఎంచేందుకు అవసరమైన సుంకాలను తగ్గించడం వంటివి చేపట్టాల్సి ఉందని డీలర్లు కోరుతున్నారు. ఈపరిస్థితుల్లో ఇప్పటికిప్పుడు తాము 3.5 మిలియన్ టన్నులు మాత్రమే ఎగుమతులు చేయగలమని, మిల్లర్లు మరింతగా ముందుకురావాలిసి ఉంటుందని కొందరు చెపుతున్నారు. మార్కెటింగ్ సీజన్ అక్టోబరు 1వ తేదీ ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటివరకూ 6.50 లక్షల టన్నుల చక్కెరను ఎగుమతి చేసారు.

ఎస్‌బ్యాంకు ఎండిసిఇఒగా పరేష్ సుక్తాంకర్

ముంబయి, జనవరి 11: ఎస్‌బ్యాంకు మేనే జింగ్ డైరెక్టర్‌గా పరేష్ సుక్తాంకర్‌పేరును యాజమాన్యం పరిశీలిస్తున్నది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మాజీ డిప్యూటి ఎండిగాపనిచేసిన సుక్తాంకర్‌కు బ్యాంకింగ్ రంగంలో ఉన్న అనుభవం దృష్ట్యా ఆయన పేరును పరిశీలి స్తున్నట్లు బ్యాంకువర్గాలు చెపుతున్నాయి. ఎస్‌బ్యాంకు ఎండిసిఇఒ పోస్టుకు గట్టిపోటీ నెలకొంటున్న సంగతి తెలిసిందే. బ్యాంకు బోర్డు ఈ నెల 9వ తేదీనే క్రోడీకరించిన అభ్యర్థుల జాబితాను రూపొందించింది. ప్రస్తుత ఎండిసిఇఒ రాణాకపూర్ ఈ నెలాఖరుకు దిగిపోవాల్సి ఉన్నందున బ్యాంకు ఎండిసిఇఒకు కొత్త అభ్యర్థి అనివార్యం అవుతున్నారు. బ్యాంకు ఎంపికచేసిన పేర్లను భారతీయ రిజర్వుబ్యాంకుకు నివేదికి చ్చింది. అభ్యర్థి ఎంపిక పేరును ఖరారుచేస్తుందని అంచనా. బ్యాంకు అభ్యర్థుల పేర్లను బహిరంగపరచననప్పటికీ కనీసం ముగ్గురి పేర్లను ఆర్‌బిఐకి పంపించాల్సి ఉంది. సుక్తాంకర్‌పేరును ఎక్కువగా బలపరుస్తు న్నారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎండిసిఇఒ ఆదిత్యపూర్తిస్థానంలో పనిచేసిన వ్యక్తి. ఆదిత్య పూరి డిఎండిస్థానానికి గత ఏడాది ఆగస్టులోనే



రాజీనామాచేసారు. ఇక ఎస్‌బ్యాంకు సీనియర్ గ్రూప్‌ప్రెసిడెంట్ రజత్‌మోంగాపేరు కూడా వినిపిస్తోంది. బ్యాంకు అంతర్గత అభ్యర్థిగా ఆయనపేరు ప్రచారంలోనికి వచ్చింది. అలాగే మాక్స్ లైఫ్ బీమా ఎండిసిఇఒ రాజేష్‌సూద పేరును కూడా రిజర్వుబ్యాంకుకు పంపించిన జాబితాలోఉన్నట్లు తెలుస్తోంది.

రీడ్ అండ్ టేలర్ కొనుగోలుకు ఐఆర్‌బి ఆసక్తి

న్యూఢిల్లీ, జనవరి 11: రుణభారంతో కూరు కుపోయియనష్టాల్లో ఉన్న రీడ్ అండ్ టేలర్ ఇండియా కొనుగోలుకు ఐఆర్‌పిసంస్థ కూడా ఆసక్తిచూపిస్తోంది. ప్రస్తుతం ఎన్‌సిఎల్‌టిలో నలుగుతున్న ఈప్లాంట్ యంత్రాలు మొత్తం కొనుగోలుకు సంస్థ ముందుకువచ్చింది. బ్రిటన్ కేంద్రంగా ఉన్న బౌస్టెడ్ పిఎల్‌సి రెండోకంపెనీగా ఆసక్తిచూపిస్తోంది. అంతకు ముందు హాంకాంగ్‌కేంద్రంగా ఉన్న ఎస్‌పిజిపి హోల్డింగ్స్ లిమిటెడ్‌కూడా రీడ్‌అండ్ టేలర్ కొనుగోలుకు ముందుకువచ్చింది. ఎన్‌సిఎల్‌టి లో తాత్కాలిక పరిష్కారప్రక్రియ కింద దివాలా సంస్థనున కొనుగోలు చేస్తామని సమా చారాన్ని ఎన్‌సిఎల్‌టి ముంబయి శాఖకు తెలియజేసింది. తన ప్రణాళికను కూడా అందచేసింది. ట్రిబ్యునల్ ఐఆర్‌పిని కూడా టచ్‌లో ఉండాలని సూచించింది. కొత్త ఇన్వె స్టర్, ఎక్చేంజీ సంబంధిత వివరాలు ఐబిసి విధానంలో పరిష్కారం జరగాల్సి ఉంది. ఇన్వెస్టర్ అర్హత క్రైటీరియాకు సంబంధించి సంతృప్తితో ఉన్నారు. అయితే యుకె సంస్థ ప్రస్తుత కార్యకలాపాలను శ్రీలంక ఇతర ప్రాంతాలకు విస్తరించాలని చూస్తోందని, అందువల్ల ఐబిసి కింద పరిష్కారానికి అంతగా ఆసక్తిలేదని కొందరు చెబుతున్నారు. ఐఆర్‌పి కూడా ట్రిబ్యునల్‌కు తన నివేదికను ఇస్తూ ఎస్‌పి.జి హోలింగ్స్‌ను ఈ నెల 10వ తేదీ లోపు అందచేయాలని సూచించింది. ఈనెల 14వ తేదీ మళ్లీ విచారణచేస్తామని వెల్లడిం చింది. రీడ్ అండ్‌టేలర్‌కు ఇన్వెస్టర్లుగా ఫిన్‌క్వెస్ట్ ఫైనాన్షియల్ సొల్యూషన్స్, యూని యన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పిఎన్‌బి, ఐఎల్ అండ్‌ఎఫ్‌ఎస్ ఆర్థికసేవలసంస్థ, ఐడిబిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి ఫైనాన్స్‌లున్నాయి.

ఎన్‌సిఎల్‌టిలో పోటీపడుతున్న విదేశీ కంపెనీలు

ఎడెల్విస్ అసెట్ పునర్నిర్మాణ కంపెనీ అంతకుముందు ఆర్‌టిఐఎల్‌ను ఎన్‌సిఎల్‌టికి లాగింది. ట్రిబ్యునల్ కూడా ఐబిసి కింద ఈ కేసును గత ఏడాది ఏప్రిల్‌లోనే విచారణకు స్వీకరించింది. సుమారు 200 మందికిపైగా ఉన్న రీడ్ అండ్ టేలర్ ఉద్యోగులు కంపెనీని పునరుద్ధరించేందుకు ఇన్వెస్టర్లకోసం గాలింపు చేపట్టారు. కంపెని దివాలా నుంచి గట్టెకించి పునరుద్ధరించాలని చూస్తున్నారు. ప్రీమియం దుస్తుల కేటగిరీలో అంతర్జాతీయ బ్రాండ్‌గా



రీడ్ అండ్ టేలర్ భారత్‌లో ఉత్పత్తిని చేపట్టింది. కంపెనీకి రూ.3800 కోట్లు రుణభారం ఉంది. ఇప్పటికీ ఫ్యాక్టరీని రన్‌చేస్తూ 30-40శాతం ఉత్పత్తిని తెస్తోంది. మైసూరులో కంపెనీ ఉత్పత్తి ఉంది. మొత్తం 1200 మందికిపైగా పనిచేస్తున్నారు. మరో 200 నుంచి 250మంది కాంట్రాక్టు కార్మికు లున్నారు. వెయ్యి నుంచి 1500మందికిపైగా డీలర్లు దేశవ్యాప్తంగా ఉన్నారు. అంతకు ముందు రీడ్ అండ్ టేలర్‌కు బిగ్‌బీ అమితాబ్ బచ్చన్, పియర్స్‌బ్రాస్నన్‌లు ప్రచారకర్తలుగా పనిచేసిన సంగతి తెలిసిందే.

టిసిఎస్ వీక్!

న్యూఢిల్లీ, జనవరి 11: ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో సాఫ్ట్‌వేర్ సేవల దేశీయ దిగ్గజం టిసిఎస్ పటిష్ట పనితీరును కనబరించింది. అయితే విశ్లేషకుల అంచనాలను ఇవి మించకపోవడంతో టిసిఎస్ షేరు నీరసించింది. దీంతో ఇతర ఐటి షేర్లు కూడా డీలాపడ్డాయి. ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో టిసిఎస్ షేరు 2.2శాతం పతనమై రూ.1847వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.1875నుంచి 1837మధ్య ఊగిసలాడింది. ఇతర ఐటి షేర్లలో మైండ్‌ట్రీ, టాటా ఎలక్సీ, హెచ్‌సిఎల్ టెక్, ఎన్‌ఐఐటి టెక్ 2 నుంచి 0.7శాతం మధ్య నీరసించాయి. ఇదిలా ఉండగా, టిసిఎస్



ఫలితాలు ఆశాజన కంగానే ఉన్నాయి. నికరలాభం రూ.6531 కోట్ల నుంచి రూ.8,105 కోట్లకు పెరిగింది. ఈ దారిలోనే మొత్తం ఆదాయం కూడారూ.30,904 కోట్ల నుంచి రూ.37,338కోట్లకు పెరిగింది. డాలర్ల ఆదాయం కూడా 479కోట్ల డాలర్ల నుంచి 5252కోట్ల డాలర్లకు పెరిగింది. ఇక నిర్వహణ లాభం రూ.7781కోట్ల నుంచి రూ.9564కోట్లకు పెరిగింది. అయితే ఇబిటా మార్జిన్లు 25.6శాతం నుంచి 25.2శాతానికి తగ్గింది. కరెన్సీ హెచ్చుతగ్గులు, వీసా నియం త్రణల కారణంగా సరఫరా వల్ల తదితరాలు మార్జిన్లపై ప్రభా వాన్ని చూపినట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. వార్షిక ప్రాతి పదికన నికర లాభం 24శాతం, ఆదాయం 21శాతం చొప్పున జంప్‌చేయ గా, త్రైమాసిక ప్రాతిపదికన 2.5శాతం స్థాయిలో పెరిగాయి. కాగా, ఎఐ, ఐఒటి, డిజిటల్, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ తదితర విభాగాలలో భవిష్యత్‌లోనూ మరిన్ని డీల్స్ కుదుర్చుకోగలమంటూ టిసిఎస్ యాజమాన్యం వ్యక్తంచేసింది.

బ్యాంకుల ఆర్థికపరిపుష్టికి 'ఇఎస్‌పిఎస్'!

న్యూఢిల్లీ, జనవరి 11: ప్రభుత్వరంగ బ్యాంకులు ఐపిఒ ఫైనాన్సింగ్‌వైపు కంటే ప్రస్తుతం బ్యాంకుల్లో పనిచేస్తున్న ఉద్యో గులకు ఎంప్లాయీ స్టాక్ కొనుగోలు పథకం కింద వాటాలను విక్రయిస్తే అటు ఉద్యోగు లకుసైతం బాధ్యత పెరుగుతుందన్న భావనతో బ్యాంకు ఆర్థికపరిపుష్టిని అంతర్గతంగానే పెంచుకోవాలని చూస్తున్నాయి. ఎంప్లాయి స్టాక్‌పర్చేజింగ్‌స్కీమ్ (ఇఎస్‌పిఎస్) గా పిలుచుకునే ఈ పథకానికి బ్యాంకింగ్ రంగంలో ఎప్పుడూ అంతగా మోజులేదు. ఇపుడిపుడే ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యలతో బ్యాంకింగ్ ఉద్యోగులు సైతం వీటిని ఉపయోగిం చుకునేందుకు ముందుకు వస్తు న్నారు. అయితే సొంతబ్యాంకు ల్లో షేర్లు కొనుగోలుచేసే విధా నం కంటే ఇతర బ్యాంకుల్లో ఐపిఒ రూటులో కొనుగోలుచేసే విధానాన్ని పరిశీలిస్తున్నారు. త్వరలోనే ఈ ఇఎస్‌పిఎస్ విధానాన్ని ఏబ్యాంకులో పనిచేసే ఉద్యోగులకైనాసరే వర్తింపచేసే విధానంతోప్రభుత్వరంగ బ్యాంకర్లు కసరత్తులుచేస్తున్నాయి. ముంబయి కేంద్రంగా ఉన్న రెండుప్రభుత్వరంగ బ్యాంకులు ఈ విధానానిక వచ్చిఆయి. యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇఎస్‌పిఎస్ కింద 58శాతం గడచిన ఆగస్టునెలలో కొనుగోళ్లు జరిగాయి. కోల్‌కతా కేంద్రంగా ఉన్న ప్రభుత్వరంగ బ్యాంకు ఈ సమీకరణ ద్వారా 30.80 కోట్లు సమీకరించింది. వాస్తవ లక్ష్యం రూ.52.75 కోట్లుగా ఉంది. అలహాబాద్ బ్యాంకు ఇఎస్‌పిఎస్ కింద చూస్తే 88శాతం కొనుగోళ్లు జరిగాయి. గత ఏడాది మార్చి



నెలలో ప్రకటించిన ఇఎస్‌పిఎస్‌కు 269.70 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే రూ.236.41 కోట్లు రాబడి వచ్చింది. గడచిన ఆరునెలల కాలంలో కొన్ని ప్రభుత్వరంగ బ్యాంకులు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 200 కోట్లు సమీకరించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కార్పొరేషన్ బ్యాంకులు రూ.10 కోట్లు తాజా ఈక్విటీషేర్లను జారీచేసాయి. విజయబ్యాంకు, పంజాబ్ సింధ్ బ్యాంకులు ఐదుకోట్ల ఈక్విటీవాటాల చొప్పున జారీ చేసాయి. కెనరాబ్యాంకు రెండు కోట్లు మొదటి విడతగా జారీచేసింది. ఇండియన్ బ్యాంకు రూ.800 కోట్ల వరకూ జారీ చేసింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.600 కోట్లు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు రూ.217 కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంకు రూ.487 కోట్లు, ఓరియంటల్‌బ్యాంక్ ఆఫ్ కామర్స్ రూ.250 కోట్లు, సిండికేట్‌బ్యాంకు రూ.500 కోట్లు ఇఎస్‌పిఎస్‌ద్వారా నిధుల సమీకరణ చేయాలని నిర్ణయిం చాయి. బ్యాంకు మేనేజ్‌మెంట్లు ఉద్యోగులకు తాము కూడా బ్యాంకుల్లో భాగస్వాములమన్న భావన పెంచేందుకు ఇఎస్‌పిఎస్ ఎక్కువ సహకరిస్తుందని అంచ నా వేస్తున్నాయి. ఒక కంపెనీ కానీ, బ్యాంకుకానీ ఇప్పటి వరకూ సొంత ఉద్యోగులు వాటాలు కొనుగోలు చేసేందుకు వీలులేదు. ఇపుడు ఈ బ్యాంకులు ఐపిఒ ఫైనాన్సింగ్ స్కీం కింద ఇతర బ్యాంకుల్లో షేర్లను కొనుగోలు చేసేందుకు వెసులుబాటు ను పరిశీలిస్తుండటంతో ఉద్యోగులు సైతం ఈ దిశగా ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు.

సిబిజితో ప్రాజ్ ఇండస్ట్రీస్ జోరు

ముంబై, జనవరి 11: దేశీయంగా సమీకృత సిబిజి యూనిట్ డెమో ను ప్రాజ్ ఇండస్ట్రీస్ మొదటి సారి గా ఆవిష్కరించినట్లు తెలిపింది. బయోమాస్, ప్రెస్‌మడ్, అగ్రి, పేపర్ మిల్‌వేస్ట్ తదితరాలతో సిబిజి ఉత్పత్తికి అవసరమయ్యే మెరుగైన యూనిట్లను కంపెనీ రూపొందించగలదని అభిప్రాయ పడ్డారు. ఈ నేపథ్యంలో ప్రాజ్ ఇండస్ట్రీస్ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 5.4శాతం పెరిగి రూ.145వద్ద ట్రేడవుతోంది. మొద ట రూ.148వద్ద 52వారాల గరి ష్టానికి చేరింది. బయో ఇంధ నం, బ్రూవరీ, వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ తదితర సొల్యూషన్స్ అందించే కంపెనీలో ప్రమోటర్లకు ప్రస్తుతం 33.23శాతం వాటా ఉంది.


జర్మనీ నుంచి వెయ్యిటన్నుల యాపిల్స్ దిగుమతి



న్యూఢిల్లీ, జనవరి 11: భారత్ మొట్టమొదటి సారిగా జర్మనీ నుంచి యాపిల్స్‌ను దిగుమతి చేసుకుంటున్నది. వెయ్యిమెట్రిక్ టన్నుల యాపిల్స్‌ను మొదటిదశలో దిగుమతి చేసుకుంటుంది. రాయల్‌గేలా యాపిల్స్ ఇప్పటికే అమెరికా, ఇటలీ, న్యూజిలాండ్, చిలీ నుంచి దిగుమతి చేసుకుంటున్నది. భారతీయ వినియోగదారులు జర్మనీ యాపిల్స్‌ను కూడా సత్వరమే కొనుగోలు చేసేవీలు కలుగుతున్నది. కొత్త సంతతి యాపిల్ జోనాగోల్డ్ యాపిల్స్, జర్మనీకంపెనీ వియోస్ నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు ఐజి ఇంటర్నేషనల్ డైరెక్టర్ తరుణ్ అరోరా వెల్లడించారు. జర్మనీ యాపిల్స్‌ను ఇప్పటివరకూ భారత్‌లో దిగుమతికి అనుమతించలేదు. రెండుదేశాల మధ్య జరిగిన ప్రోటోకాల్ చర్చల అనంతరం కనీసం రెండేళ్లపాటు అమలులో ఉండాలని నిర్ణయించారు. భారత, జర్మనీ దౌత్య కార్యాలయాలు రెండూ కూడా ఇపుడు దిగుమతులపై దృష్టిపెట్టినట్లు అరోరా వెల్లడించారు. కంపెనీ మొదటిదశలో వెయ్యి మెట్రిక్ టన్నులు జర్మనీనుంచి దిగుమతి చేసుకుంటుంది. జొనాగోల్డ్ అమెరిక ఇటలీల నుంచి వస్తున్న రెడ్ యాపిల్స్‌కు సమానంగా ఉంటుంది. దిగుమతి యాపిల్స్‌లో సర్వసాధారణ బ్రాండ్‌గా నిలిచింది. కిలో ఒక్కింటికి 135గా ధరలున్నాయి. కంపెనీ దిగుమతి చేసుకుంటున్న ఇతర వెరైటీల్లో అమెరికా నుంచి రాయల్ గేలా, ఇటలీ,న్యూజిలాండ్, చిలీల నుంచి కూడా ఇదే రకం దిగుమతి చేసుకుంటున్నది. గ్రానిస్మిత్ కంపెనీ అమెరికా, ఇటలీల నుంచి సైతం దిగుమతి అవుతున్నాయి. కంపెనీ మొత్తం పండ్ల వ్యాపారంలో 65శాతం యాపిల్స్ ఉన్నాయి. మొత్తం 0వేల టన్నుల పండ్ల దిగుమతుల్లో 57వేల టన్నులవరకూ యాపిల్స్ ఉంటున్నాయి. యాపిల్స్ తర్వాత కివి, పియర్స్, సిట్రస్ వంటివి 25వేల నుంచి 30వేల టన్నుల వరకూ ఉంటున్నాయి. యాపిల్స్ దిగుమతులు ఏటికేడాది 10-15శాతం దిగుమతుల్లో వృద్ధి కనిపిస్తోంది. శీతలగిడ్డంగుల సౌకర్యం విస్తరించకపోవడం వల్ల దిగుమతులు తగ్గుతున్నాయని చెపుతున ఆనరు. ట్రేడర్లు కూడా పాత టెర్మినల్ మార్కెట్ల నుంచి కొత్తతరహా శీతల వ్యవస్థ వైపునకు రావడంలేదు. ఇప్పటికీ రిఫ్రిజిరేటింగ్ వ్యవస్థ లేదని అందువల్లనే కొంత ఉత్పత్తులు నష్టపోతున్నట్లు వెల్లడించారు. యాపిల్ తాజాదనాన్ని పరిరక్షించాలంటే శీతలీకరణ గిడ్డంగులు అత్యవసరమని పేర్కొన్నారు. ఐజి ఇంటర్నేషనల్ మరింతగా శీతలగిడ్డంకుల కోసం 40 కోట్లు పెట్టుబడులు పెడుతోంది. 10కోట్లు రవాణా వ్యవస్థ ఆధునీకరణకు వెచ్చి స్తోంది. ప్రస్తుతం 15 శీతల గిడ్డంగులు దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసుకున్నది. వీటిని 20కి పెంచుతామని ఈశాన్యప్రాంతంలోను, ఢిల్లీ, కోల్‌కతా ప్రాంతాలతోపాటు మధ్యభారత్‌లోని భోపాల్‌లో కూడా గిడ్డంగులు ఏర్పాటు చేస్తామని చెపుతున్నారు. అంతేకాకుండా కంపెనీపరంగా అల్ఫాన్సో మామిడిని మలావి నుంచి దిగుమతి చేస్తోంది. పదిటన్నుల నుంచి వచ్చే ఏడాది 400 టన్నులకు పెంచుతామని చెపుతోంది. ప్రస్తుతం ఢిల్లీ, ముంబయి, బెంగలూరు, కోల్‌కతా, హైదరాబాద్, అహ్మదాబాద్ వంటి మెట్రోనగరాలకు దిగుమతులను విస్తరించేందుకు మరికొన్ని కంపెనీలు యోచిస్తున్నాయి. వీటితోపాటే బ్లూబెర్రీస్, కివి, అవకాడో పండ్ల దిగుమతులకుసైతం కంపెనీలు

సుష్మా స్వరాజ్‌తో నేపాల్ విదేశాంగ మంత్రి ద్వైపాక్షిక చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 11: భారత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్‌తో కలిసి నేపాల్ విదేశాంగ మంత్రి ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ చర్చల్లో భాగంగా ఆయన భారత్‌తో కలిసి నేపాల్ కూడా సార్క్‌సదస్సు సమస్యపై చరిచ్స్తుందని అన్నారు. సార్క్ సదస్సు నిర్వహణకు సార్క్ దేశాలను ఒకతాటిపైకి తెచ్చేందుకు నేపాల్ ఏర్పాట్లు చేస్తుంది. ఈ సదస్సులో చాలా మంది కలిసి పరస్పరం సంభాషణలు జరుపుతారని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, ఇతర సవాళ్లను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై చర్చలు జరుపుతారని నేపాల్ స్పష్టం చేసింది. గత సంవత్సరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్, ఉత్తం కొరియా అధ్యక్షుడు కిమ్‌జంగ్ ఉన్‌లు సింగపూర్‌లో జరిపిన చరిత్రాత్మక చర్చల గురించి నేపాల్ విదేశాంగ మంత్రి ప్రదీప్‌కుమార్ గైవాలీ ఉదహరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్, ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ కలిసి జరిపినప్పుడు ఎందుకు ఇతర దేశాల వారు పాల్గొనకూడదని ఆయన ప్రశ్నించారు. సార్క్ సదస్సుకు పాకిస్థాన్ అతిథిగా ఉంది. పాకిస్థాన్ ఉగ్రవాదులకు ప్రోత్సహం ఇవ్వకూడదని, ఉగ్రవాదాన్ని నిరూ మ్లించాలని భారత్ ఎప్పటి నుంచో పాకిస్థాన్‌ను హెచ్చరిస్తుందని, అయినప్పటికీ పాకిస్థాన్ పట్టించుకోకుండా సదస్సులో పాల్గొంటుందని ఆయన అన్నారు. 2016 సంవత్సరంలో సార్క్ సదస్సు ఇస్లామాబాద్‌లో జరిగిం ది. అదేసమయంలో ఉగ్రవాదులు జమ్మూకాశ్మీర్‌లో భారతీయ జవాన్లపై దాడి చేశారు. అప్పుడు భారతదేశం సార్క్‌సదస్సులో పాల్గొనేందుకు అశక్తత వ్యక్తం చేసింది. భారతదేశంతోపాటు బంగ్లాదేశ్, భూటాన్, ఆప్ఘనిస్థాన్ దేశాలు కూడా సార్క్ సదస్సుల్లో పాల్గొనేందుకు నిరాకరించాయి. సార్క్ సదస్సులో మాల్దీవులు, శ్రీలంక దేశాలు ఈ గ్రూపులో ఏడు, ఎనిమిది దేశాల స్థానంలో నిలిచాయి. అన్ని దేశాల నాయకులను ఒకే వేదికపైకి తీసుకురావడానికి మరో ప్రత్యామ్నాయమార్గం లేదని, నేపాల్‌లో ఉన్న సమస్యలను నేపాల్ దేశం ఒక్కటే పరిష్కరించుకోలేదని, వాతావరణ మార్పులు, ఉగ్ర వాదానికి సంబంధించిన సమస్యల సవాళ్లను ఎదుర్కొనేందుకు అన్నిదేశాల సహకారం కావాలని గైవాలీ అభిప్రాయపడ్డారు. సార్క్ సదస్సు సమస్యపై భారత్‌తోపాటు నేపాల్ కూడా చర్చలు జరుపుతుందని, త్వరలో సార్క్ సదస్సు జరుగుతుందని ఆయన అంచనా వేశారు. సార్క్ సదస్సును ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి, ఆల్ఫాబెటికల్ ఆర్డర్లో జరుపుతారు. 2014 సంవత్సరంలో సార్క్ సదస్సును ఖాట్మండులో జరి పారు. ఈ సదస్సుకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యారు. భారత ప్రభుత్వం కొత్త నోట్ల స్థానంలో ఏడు కోట్ల రూపాయల విలువైన పాత నోట్లను ప్రవేశపెట్టాలని నేపాల్ విదేశాంగ మంత్రి భారత్‌ను కోరారు.



పాత నోట్ల రద్దు సమయంలో నేపా ల్‌లోని ప్రజలు నేపాల్ బ్యాంకుల్లో పాత నోట్లను డిపా జిట్ చేశారని, నేపాల్‌లోని ప్రజలు, వ్యాపారవేత్తలు భారతీయ కరెన్సీని ఉపయోగిస్తున్నారని ఆయన వెల్ల డించారు. చైనాతో నేపాల్ దేశం ఒప్పందం కుదుర్చు కుంది. భారత్‌తో నేపాల్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. భారత్‌తో ఉన్న సన్నిహితం చైనాతో లేదు. భారతదేశంతో మంచి సంబంధాలున్నాయని, చైనాతో ఈ సంబంధాలను పోల్చుకోలేమని ఆయన పేర్కొన్నారు. చైనాతో కూడా మంచి సంబంధాలున్నాయి. వాటిని భారత్‌తో పోల్చుకోలేం.

రాహుల్ అలాంటి నేత కాదు!: సుషిల్ కుమార్ షిండే!

న్యూఢిల్లీ, జనవరి 11: రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ రాహుల్ గాంధీపై విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్ కుమార్ షిండే



అండగా నిలిచారు. రాహుల్‌కు మహిళలంటే ఎంతో గౌరవం అని పేర్కొ న్నారు. ర్యాలీల్లోనూ స్త్రీలను గౌరవించి మాట్లాడుతుం టారని గుర్తు చేశారు. కేంద్ర మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) రాహుల్ గాంధీకి నోటీసులు జారీ చేసింది. రాహుల్‌కు నోటీసులపై షిండే మాట్లాడుతూ.. రాహుల్ మహిళలను అవమానించే వ్యక్తి కాదన్నారు. మహిళలంటే ఆయనకు ఎంతో గౌరవమని పేర్కొన్నారు. ర్యాలీలు, బహిరంగ సభల్లోనూ వారికి ఎంతో గౌరవం ఇస్తా రని వివరించారు. కాంగ్రెస పార్టీ తనకు టికెట్ ఇస్తే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తానని, లేదంటే పార్టీకోసం జీవితాంతం పని చేస్తానని షిండె చెప్పుకొచ్చారు.

అక్బర్ పరువునష్టం కేసుపై 22న విచారణ

న్యూఢిల్లీ, జనవరి 11: కేంద్ర మాజీ మంత్రి ఎమ్‌జె అక్బర్ జర్నలిస్టు ప్రియా రమణిపై వేసిన పరువునష్టం దావా కేసుపై ఢిల్లీ హైకోర్టు జనవరి 22న విచారణ చేపట్టాలని నిర్ణయించింది. తనను లైంగిక వేధింపులకు గురి చేశారంటూ ఏషియన్ ఏజ్ ఎడిటర్ ప్రియారమణి ఎమ్‌జె అక్బర్‌పై కోర్టులో కేసువేసింది. ప్రియారమణి మ్యాగజిన్ వొగ్యూ ఇండియాలో అక్బర్‌పై ఒక ఆర్టికల్‌ను కూడా ప్రచురించింది. 2018 అక్టోబరు 17న అక్బర్ తన పదవికి రాజీనామా చేశారు. ప్రియారమణి గత సంవత్సరం రాసిన ఆర్టికల్‌లో మాజీ ఎడిటర్ తనను హోటల్ రూమ్‌కు పిలిచి లైంగిక వేధింపులకు గురిచేశాడని పేర్కొంది. ఇలాంటి వేధింపులకే అక్బర్ గురిచేశాడని ఆమె ఆరోపించింది. మాజీ మంత్రి అక్బర్ ప్రియా రమణిపై ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి) అండర్ సెక్షన్ 499, 500కింద పరువునష్టం దావా వేశాడు. అక్బర్ వేసిన కేసును అక్టోబరు 19 పాటియాలా కోర్టు ఐసిసి సెక్షన్ 500 (పరువునష్టం చేసిన వారికి శిక్ష)కింద తీసుకుంది. కానీ కోర్టు విచారణ సమయంలో అక్బర్ కోర్టుకు హాజరుకాకుండా ఆయన స్థానంలో కౌన్సిల్ సీనియర్ న్యాయవాది గీతా లాథూర్, న్యాయవాది సందీప్ కపూర్‌ను పంపించారు. ఎంజె అక్బర్ పరువుకు నష్టం కలిగించే విధంగా ప్రియారమణి ట్విటర్‌లో సమాచారాన్ని పోస్టు చేసిందని, దీంతో అక్బర్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇతరులు అందరూ దాన్ని చదివారని, అంతేకాకుండా చాలా మంది ఈ సమాచారంపై అక్బర్‌కు ఫోన్ చేశారని న్యాయవాది గీతా లాథూర్ కోర్టుకు తెలియచేసింది. గత 40 సంవత్సరాల నుంచి అక్బర్ నిర్మించుకున్న పరువుకు ప్రియారమణి నష్టం కలిగించిందని కోర్టుకు స్పష్టం చేసింది. ప్రియారమణి ఆరోపించిన ఆరోపణలు అన్నీ అబద్దాలని, తన పరువుకు నష్టం కలిగించాలనే ఉద్దేశ్యంతోనే ప్రియారమణి ఇలా చేసిందని అక్బర్ కోర్టుకు తెలియచేశారు.

అలోక్ కంటే రాహుల్‌కే ఎక్కువ బాధ: జివిఎల్

న్యూఢిల్లీ, జనవరి 11: సిబిఐ డైరెక్టర్ అలోక్ వర్మను తొలగించిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో ఎం. నాగేశ్వరరావుకు సీబీఐ పగ్గాలను అప్పగించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ తీవ్ర విమ



ర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలపై బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు విరుచుకుపడ్డారు. 'సీబీఐ విషయంలో అలోక్ వర్మ కంటే రాహుల్ గాంధీనే ఎక్కువ ఏడుస్తున్నారు. అగస్టా వెస్ట్ లాండ్‌తో పాటూ ఇతర రక్షణ ఒప్పందాల కేసులను ప్రస్తుతం సీబీఐ విచారిస్తోంది. నిజాలు వెలుగులోకి వస్తాయని కంగ్రెస్ ఆందోళన చెందుతోంది. అయితే సీబీఐ వ్యవహారాల్లోకి తలదూర్చాలని చూస్తోంది.

చౌహాన్, వసుంధర రాజే, రమణ్ సింగ్‌లకు కొత్త పదవులు!

న్యూఢిల్లీ, జనవరి 11: ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధర రాజే, చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి రమణ్ సింగ్‌లకు బీజేపీ అధిష్ఠానం కొత్త పదవులు ఇచ్చింది. వారి ముగ్గురినీ బీజేపీ



జాతీయ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ గురువారం జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వీరు ముగ్గురు కీలక పాత్ర పోషించనున్నారు. ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత గత నెలలో చౌహాన్ మాట్లాడుతూ.. తనకు మధ్యప్రదేశ్‌లోనే బాగుందని, జాతీయ రాజకీయాల్లోకి వెళ్లే ఉద్దేశం లేదని చెప్పారు. అంతలోనే ఆయనను జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ అధిష్ఠానం నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

విమానం కాక్‌పిట్‌లోకి భార్య.. చైనీస్ పైలట్‌పై సస్పెన్షన్ వేటు, జరిమానా!

చైనా, జనవరి 11: నిబంధనలకు విరుద్ధంగా విమానం కాక్‌పిట్‌లోకి భార్యను తీసుకెళ్లిన చైనీస్ పైలట్‌పై ఆరు నెలల వేటు పడింది. షెంజెన్‌కు చెందిన డాంఘై ఎయిర్‌లైన్స్ కథనం ప్రకారం.. చెన్ అనే పైలట్ గతేడాది జులై 28న తన భార్యను కాక్‌పిట్‌లోకి తీసుకెళ్లాడు. ఇలా రెండు సార్లు తన భార్యను కాక్‌పిట్‌లోకి తీసుకెళ్లడంపై విమానయాన సంస్థ ఆగ్రహం వ్యక్తం చేసింది. తొలిసారి నాన్‌టాంగ్ నుంచి లాంఝూ వెళ్తున్న



విమానంలో, రెండోసారి లాంఝూ నుంచి బీజింగ్ వెళ్తున్న విమానంలోని కాక్‌పిట్లలోకి భార్యను తీసుకెళ్లి కూర్చోబెట్టాడు. భార్యకు టికెట్ తీసుకున్న చెన్ ప్రయాణం మొత్తం భార్యను తనతోపాటు కూర్చోబెట్టుకున్నాడు.చెన్ చర్యలను తీవ్రంగా పరిగణించిన విమానయాన సంస్థ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. భవిష్యత్తులో మరెవరూ నిబంధనలు మీరకూడదనే ఉద్దేశంతో చెన్‌పై ఆరు నెలల నిషేధంతోపాటు లక్ష రుపాయల జరిమానా విధించినట్టు డాంఘై ఎయిర్‌లైన్స్ తెలిపింది.

విజయ్‌వర్గియా వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన కాంగ్రెస్



ఇండోర్, జనవరి 11: మధ్యప్రదేశ్ మళ్లీ తాము అధికారంలోకి వస్తామని, పదిహేనేళ్లుగా ఉన్న తమ పాలన నవంబరు ఎన్నికలతో కోల్పోయామని తమతో పనిచేసిన ఉన్నతాధికారులకు అభినందనలు తెలిపారు. బిజెపి నాయకుడు విజయ్‌వార్జియా. పట్టణ నక్సల్స్ ప్రధాని మోడీపై వస్తున్న నిరసనలకు ఆజ్యం పోస్తున్నారన్నారు. ఢిల్లీ నాయకులపై ప్రతీకారంగా ఎంపిగా అధికారంలోకి తాము వస్తామన్నారు. కేంద్రంలో ఉన్న సాఫ్రాన్ పార్టీ దయతోనే మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగిందని రాష్ట్రంలో తాము తిరిగి అధికారంలోకి వస్తామని బిజెపి ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్‌వార్జియా పేర్కొన్నారు. విజయ్‌వార్జియా వ్యాఖ్యలకు రెండు రోజుల తరువాత స్పందించిన కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు దిగ్విజయ్ సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేకు బిజెపి 'రూ.100 కోట్లు' ఇస్తామని ఆశపెట్టిందని కమల్‌నాథ్ ప్రభుత్వం చెప్పిందన్నారు. ఆ ఆరోపణలను నిరూపించాలని బిజెపి ఎదురు ప్రశ్నించింది. కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం మేము దయ చూపడం వల్లే నడుస్తున్నది. కాంగ్రెస్ మాయచేసిన ఓట్లు చీల్చింది. అయినప్పటికీ మేమేమీ నిరాశ చెందడం లేదని విజయ్‌వారియా అన్నారు. రాష్ట్రం మా చేతుల్లోని పోయింది, అదేమంతి పెద్ద విషయం కాదు. మళ్లీ మేము అధికారాన్ని నిలబెట్టుకుంటాము, రాష్ట్రంలో తిరిగి మా ప్రభుత్వమే వస్తుందని చెప్పారు. గత 15 ఏళ్లుగా జరిగిన విషయాలను మేము మరిచిపోతున్నాము. ఇంకా మా ప్రభుత్వం అధికారంలో ఉంది. ఒక్క ఫోన్‌కాల్‌తో అధికారులతో పనులు చేయించుకోగలము. మా పని చేయనివారిని మే ము గౌరవిస్తామన్నారు. విజయ్‌వార్జియా మాటలకు కాంగ్రెస్ ఘాటుగా స్పందిస్తూ ఓటర్ల ఆదేశాన్ని బిజెపి అవమానిస్తున్నదన్నారు.

బిజెపితో పొత్తుకు స్టాలిన్ నో!



చెన్నై, జనవరి 11: బీజేపీతో తాము పొత్తు పెట్టుకునే అవకాశం లేదని డీఎంకే చీఫ్ స్టాలిన్ స్పష్టం చేశారు. ఎన్డీఏలోకి కొత్త మిత్రులను ఆహ్వానించే ప్రయత్నంలో భాగంగా అన్నాడిఎంకే, డీఎంకే లాంటి పాత మిత్రులకు బీజేపీ తలుపులు తెరిచే ఉంచుతుందని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై స్టాలిన్ ఈ రకంగా స్పందించారు. బీజేపీతో పొత్తు పెట్టుకోబోమని క్లారిటీ ఇచ్చారు. ప్రధాని మోడీ తనను తాను వాజ్‌పేయితో పోల్చుకోవడం విచిత్రంగా ఉందని స్టాలిన్ అన్నారు. ప్రధాని మోడీ.. మాజీ ప్రధాని వాజ్‌పేయి కాదని కామెంట్ చేశారు. మోడీ నాయకత్వంలో పొత్తు అంత సజావుగా సాగదని అన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి ప్రధాని నరేంద్ర మోడీ తూట్లు పొడుస్తోందని.. రాష్ట్రాల హక్కులను హరిస్తోందని తెలిపారు. వాజ్‌పేయి ఎన్నడు నిర్ణయాత్మక రాజకీయాలను సమర్థించలేదన్న స్టాలిన్.. అందుకే ఆయన డిఎంకే మద్దతిచ్చిందని వివరణ ఇచ్చారు. తమిళనాడుకు చెందిన బీజేపీ కార్యకర్తలతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా మాట్లాడిన మోడీ.. రా ష్ట్రంలోని పార్టీలతో పొత్తుల గురించి చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేకెత్తించాయి. కొన్నేళ్లుగా జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీతో మిత్రబంధాన్ని కొనసాగిస్తున్న డీఎంకే.. రాబోయే ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేయాలని భావిస్తోంది. ఇటీవల రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటూ డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్ వ్యాఖ్యానించారు. దీంతో రెండు పార్టీల మధ్య బంధం మరింతగా బలపడిందనే వార్తలు వినిపిస్తున్నాయి. బీజేపీ ఆహ్వానాన్ని డీఎంకే తిరస్కరించడంతో.. దీనిపై అన్నా డీఎంకే సహా కమల్ హాసన్, రజినీకాంత్ కొత్త పార్టీలు ఏ రకంగా నిర్ణయం తీసుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది.

పొత్తులపై ఎస్‌పి, బిఎస్‌పిల కీలక ప్రకటన



లక్నో, జనవరి 11: ఉత్తరప్రదేశ్‌లో తిరిగి పట్టు సాధించేందుకు వైరి పక్షాలైన ఎస్పీ, బీఎస్పీ లు చేతులు కలిసిన సంగతి తెలిసిందే. బీజేపీని నిలువరించి పూర్వ వైభవం పొందే క్రమంలో ఏళ్ల నాటి వైరాన్ని రెండు పార్టీలు పక్కన పెట్టేశాయి. ఈ కూటమిపై రేపు అధి .కారంగా ప్రకటన వెలువడనుంది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, బీఎస్పీ అధినేత్రి మాయావతిలు రేపు సంయుక్తంగా మీడియా సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పొత్తుకు సంబంధించి కీలక ప్రకటన చేయనున్నారు. మరోవైపు, గత కొన్ని రోజులుగా అఖిలేష్, మాయావతిలు వరుస సమావేశాలను నిర్వహించారు. ఇరు పార్టీలకు సంబంధించి సీట్ల పంపకాలు కూడా ఖరారైనట్టు సమాచారం. కూటమిలోకి రాష్ట్రీయ లోక్‌దళ్, నిషద్ పార్టీలాంటి చిన్న పార్టీలను కూడా కలుపుకొని ఇరువురు నేతలు నిర్ణయించారు. కాంగ్రెస్ పార్టీకి ఈ కూటమిలో చోటు దక్కే అవకాశాలు కన్పించడం లేదు. యూపిలో ఒంటరిగానే పోటీ చేయ బోతున్నట్టు ఇప్పటికే కాంగ్రెస పార్టీ సూచన ప్రాయంగా తెలిపింది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో యూపిలో 80 లోక్‌సభ స్థానాలకుగాను 73 స్థానాలను బిజెపి కైవసం చేసుకుంది. ఎస్పీ 5 స్థానాలలో గెలుపొందింది. మిగిలిన రెండు స్థానాల్లో కాంగ్రెస్ నుంచి సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు గెలుపొందారు.

శబరిమల ఆలయాన్ని దర్శించిన ఇద్దరు మహిళలు ఎక్కడున్నారు?



శబరిమల, జనవరి 11: శబరిమల ఆలయంలోకి అన్ని వయసుల మహిళలు ప్రవేశం చవచ్చంటూ సుప్రీం కోర్టు తీర్పును వెలువరించిన తర్వాత.. అయ్యప్ప ఆలయంలోకి ప్రవేశించిన తొలి మహిళలుగా బిందు (40), కనకదుర్గ (39)లు చరిత్ర సృష్టించారు. ఆలయంలోకి మహిళల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తున్న ఆందోళనకారుల నుంచి బెదిరింపులు వస్తుండడంతో.. వారిద్దరూ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆలయం నుంచి వెలుపలకు వచ్చిన తర్వాత వారు ఇప్పటి వరకు వారి ఇంటికి కూడా వెళ్లలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతుండడంతో.. వారు బయటకు రావడం లేదు. ప్రస్తుతం వారిద్దరూ ఎక్కడున్నారో ఎలాంటి సమాచారం లేదు. అయితే గుర్తు తెలియని ప్రదేశం నుంచి వారు ఓ మీడియా సంస్థతో మాట్లాడినట్టు సమాచారం. పోలీసులపై తమకు నమ్మకం ఉందని.. తమకు రక్షణ కల్పిస్తారనే విశ్వాసం ఉందని వారు మీడియాతో చెప్పి నట్టు తెలుస్తోంది. వచ్చేవారం వారిద్దరూ తమ ఇళ్లకు వెళ్లే అవకాశం ఉంది. జనవరి రెండవ తేదీ తెల్లవారుజామున వీరిద్దరూ అయ్యప్ప ఆలయంలోకి ప్రవేశించారు.

అలోక్ తొలగింపుతో సిబిఐ కార్యాలయం వద్ద పోలీసుల భద్రత



న్యూఢిల్లీ, జనవరి 11: సిబిఐ డైరెక్టర్ అలోక్ వర్మకు ప్రధాని నేతృత్వంలోని అత్యున్నత ఎంపిక కమిటీ ఉద్వాసన పలికిన నేపథ్యంలో ఢిల్లీలోని సంస్థ కార్యాలయాన్ని ఢిల్లీ పోలీ సులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. వర్మ ఉద్వాసన నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కేంద్రం ఈ విధంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది. సీబీఐలో అంతర్గత కుమ్ములాటల నేపథ్యంలో రెండు నెలల క్రితం అలోక్ వర్మను బలవంతంగా సెలవుపై మోడీ ప్రభుత్వం పంపగా సుప్రీం కోర్టు ఈ నిర్ణయానికి బ్రేకు వేసిన సంగతి తెలిసిందే. కోర్టు ఆదేశాలతో తిరిగి బాధ్యతలు చేపట్టిన వర్మ రాగానే ఇద్దరు జాయింట్ డైరెక్టర్లతోపాటు మొత్తం ఐదుగురు అధికారులను బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో సమావేశమైన కమిటీ వర్మను సీబీఐ పోస్టు నుంచి తొలగించి ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్‌గా బదిలీ చేసింది. వర్మ తొలగింపును విపక్షాలు రాజ కీయ కక్షసాధింపుగా పేర్కొంటూ ఆపే క్షణలు వ్యక్తం చేస్తుండడంతో నిరసనలు, ధర్నాలు జరిగే ప్రమాదం ఉందని ఊహించిన కేంద్రంకార్యా లయం భద్రతలను ఢిల్లీ పోలీసుల చేతిలో పెట్టింది. దీంతో గురువారం రాత్రే సీబీఐ కార్యాల యాన్ని తమ ఆధీనంలోకి తీసు కున్న ఢిల్లీ పోలీసులు పరిసరాల్లో భద్రతను పటిష్టపరిచారు.

అయోధ్య కేసు విచారణ వాయిదా వేసిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీజనవరి 11: సుప్రీంకోర్టులో అయోధ్య కేసు విచారణలో మలుపు చోటు చేసుకుంది. రామ జన్మభూమి-బాబ్రీమసీదు స్థల వివాదంపై కేసు విచారణను సుప్రీంకోర్టు మరోసారి వాయిదా వేసింది. ఈ కేసులో వాదనలు వినేందుకు ఐదుగురు నాయయమూర్తులతో రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ ధర్మాసనం గురువారం విచారణ ప్రారంభించింది. అయితే కేసు విచారణకు ముందే జస్టిస్ యూ.లలిత్ ధర్మాసనం నుంచి తప్పుకున్నారు. ఐదుగురు సభ్యుల ధర్మాసనం నుంచి జస్టిస్ లలిత్ తప్పుకోవడంతో కేసు విచారణ వాయిదా పడింది. ఈ నెల 29కు కేసు వాయిదా పడింది. ఈకేసులో కొత్త రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేస్తామని న్యాయస్థానం వెల్లడించింది. 20ఏళ్ల క్రితం ఇదే కేసులో ఓ పార్టీ తరుపున తాను వాదించినందున ఇప్పుడు జడ్జి స్థానంలో కూర్చోలేనని చెబుతూ ధర్మాసనం నుంచి జస్టిస్ లలిత్ తప్పుకున్నారు. జస్టిస్ లలిత్ స్థానంలో మరో జడ్జి వచ్చే వరకు కేసు విచారణలో జాప్యం జరగనుంది. కొత్త ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు ఏర్పాటు చేయనుంది. వివాదాస్పద రామజన్మభూమి బాబ్రీమసీదు కేసును గురువారం ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారణ ప్రారంభించింది. ఈ ధర్మాసనం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ రంజన్ గోగోయ్ నేతృత్వంలో ఏర్పాటైంది. ఇక జస్టిస్ రంజన్ గొగోయ్‌తో పాటు జస్టిస్ ఎస్ఏ బాబ్డే, జస్టిస్ డివై చంద్రచూడ్‌లు ధర్మాసనంలో సభ్యులుగా ఉన్నారు. అయితే చివరి నిమిషంలో జస్టిస్ లలిత్ బెంచ్ నుంచి తప్పుకోవడంతో కేసు విచారణ మరింత జాప్యం కానుంది. ముస్లిం పిటిషనర్ల తరుపున రాజీవ్ ధవన్ అనే న్యాయవాది లలిత్ జడ్జి స్థానంలో ఉండటంపై అభ్యంతరం తెలిపారు.దీంతో జస్టిస్ లలిత్ విచారణ నుంచి తప్పుకున్నారు. ఈ నేపథ్యంలో విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. అయోధ్య కేసులో జనవరి 29 నుంచి కొత్త ధర్మాసనం వాదనలు వింటుందని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఇదే కేసు విషయమై అప్పటి ముఖ్యమంత్రి కళ్యాణ్ సింగ్ తరుపున న్యాయవాదిగా జస్టిస్ లలిత్ వాదించారు. విచారణలో భాగంగా తొలుత కేసుకు సంబంధించిన మూలాంశాలను పరిశీలించి దాన్ని రోజువారి క్రమంలో విచారణ చేయాలా లేదా అనే దానిపై బెంచ్ నిర్ణయించనుంది. ఇదిలా ఉంటే అధికార బిజెపితో మద్ధతు పార్టీలు, ఇతర హిందూ సంఘాలు అయోధ్యలో రామమందిరం నిర్మాణం లోక్‌సభ ఎన్నికలు జరగకముందే ప్రారంభించేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.అయితే త్వరితగతిన కేసును విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు గతేడాది తిరస్కరించింది. కేసు విచారణ వేగవంతం చేయాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఇందుకు న్యాయస్థానం తిరస్కరిస్తూ సుప్రీంకోర్టుకు ఏ కేసు ఎప్పుడు విచారణ చేయాలో తెలుసని ఒకరు చెప్పాల్సిన పనిలేదని స్పష్టం చేసింది. ప్రతిరోజు కేసు విచారణ చేయాలా లేక సమయం తీసుకుని విచారణ చేయాలా అన్నదానిపై కోర్టు నిర్ణయం తీసుకోనుంది. ఇక రామజన్మభూమిలో రామమందిరం నిర్మాణం చేయాలని పలు హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ స్థలం కూడా రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఉత్తర్ ప్రదేశ్‌లో ఉండటం వల్ల ఏదైనా అల్లర్లు జరిగే అవకాశం ఉందని పలువురు ప్రముఖులు భావిస్తున్నారు. అంతకుముందు అదే చోట ఉన్న 16వ శతాబ్ధం నాటి బాబ్రీ మసీదును 1992లో ఓ హిందూ సంఘానికి చెందిన కార్యకర్తలు కూలి ్చవేశారు. ఇక ఆనాటి నుంచి నేటి వరకు అక్కడ పరిస్థితి చాలా సున్నితంగా తయారైంది.





Career
విద్య-ఉపాధి-వికాసం

కంప్యూటర్ రంగంలో కొత్త కొలువులు



బిటెక్ చదువుతున్నవారు, ఉద్యోగాన్వేషణలో ఉన్నవారు భవిష్యత్తు కెరీర్ కలలు కంటున్న ముఖ్యంగా ఇంజినీరింగ్‌లో సిఎస్ఇ బ్రాంచ్ విద్యార్థులు అయితే మీరు క్లౌడ్ కంప్యూటింగ్ రంగంలో ప్రవేశించొచ్చు. దీనిలో చేరాలంటే ప్రత్యేక నైపుణ్యాలు అవసరమవుతాయి. అసలు ఈ క్లౌడ్ కంప్యూటింగ్ అంటే ఏమిటో, వీటిలో ఉద్యోగాలు సంపాదించాలంటే ఉండాల్సిన నైపుణ్యాలను చూద్దాం......

క్లౌడ్ కంప్యూటింగ్ అంటే :

ఎక్కడో దూరంగా ఉన్న వినియోగదారునికి ఇంటర్నెట్, ఇతర ఆన్‌లైన్ విధానాల్లో వారికి అవసరమైన సాఫ్ట్‌వేర్ సరీ ్వసులను అందించడమే క్లౌడ్ కంప్యూటింగ్. ఇంతకు ముందు వినియోగదారులకు ఆన్‌లైన్ సేవలందించాలనుకునే సంస్థ కొన్ని రోజులపాటు వినియోగదారుల సంస్థలోనే ఉండి సాఫ్ట్‌వేర్‌ను రూపొందించేందుకు ప్రోగ్రామింగ్, కోడింగ్ రాసేందుకు కిందిస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు, వ్యవహారాలు సక్రమంగా పూర్తిచేయాల్సి వచ్చేది. కాని క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారా ఇంటర్నెట్ ఆధారంగానే వీటిని అందించే అవకాశముంది. ప్రస్తుతం దీనిలో మూడు విధానాలు అమలవుతున్నాయి. అవి సాఫ్ట్‌వేర్ యాజ్ ఎసర్వీస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యాజ్ ఎసరీ ్వస్, ప్లాట్ ఫార్ ్మ ఆజ్ ఎ సర్వీస్.

సాఫ్ట్‌వేర్ ఆజ్ ఎసర్వీస్:

వాస్తవానికి క్లౌడ్ టెక్నాలజీ పరంగా అత్యంత ప్రాచుర్యం పొందుతున్న విధానం సాఫ్ట్‌వేర్ ఆజ్ ఎ సర్వీస్. ఇంటర్నెట్ ఆధారంగా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్‌ను డిమాండ్‌కు అనుగుణంగా అందించే విధానం ఇది. దీని ప్రకారం వినియోగదారులు, వ్యక్తులు నేరుగా ఒక సంస్థ అందించే ఆన్‌లైన్ సేవలు పొందే అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఉన్న రకరకాల యాప్‌లను వీటికి ఉదాహరణగా చెప్పవచ్చు. ఇలాంటి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే ఆ సంస్థ అందించే సేవలను వినియోగదారులు నేరుగా పొందవచ్చు. ప్రస్తుతం అన్ని రంగాల్లోని సంస ్థలు తమ వినియోగదార్ల సంఖ్యను పెంచుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. దానికి అనుగుణంగా వేగంగా, సలువుగా, ఆకర్షణీయంగా సేవలు అందించేందుకు క్లౌడ్ టెక్నాలజీస్ కోసం సాఫ్ట్‌వేర్ సంస్థలను సంప్రదిస్తున్నాయి.

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆజ్ ఎసర్వీస్:

ఇది క్లౌడ్ కంప్యూటింగ్ విధానాల్లో ప్రముఖమైందనే చెప్పాలి. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ సంస్థలు దీనికి బాగా ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఈ విధానంలో వినియోగదారుల సంస్థలకు



అవసరమైన సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ సదుపాయాలను, సర్వర్స్‌ను, స్టోరేజ్, నెట్‌వర్క్స్, ఆపరేటింగ్ సిస్టమ్ తదితర మౌలిక సదుపాయాలను అందించే సంస్థ సిద్ధం చేస్తుంది. వినియోగదారులు కోరినప్పుడు సంబంధిత సేవలన ఇంటర్నెట్ ఆధారంగా అందిస్తుంది. ఒక సాఫ్ట్‌వేర్‌కు సంబంధించి నెట్‌వర్కింగ్, స్టోరేజ్, కంప్యూటింగ్ వంటి వాటిని దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు.

ఫ్లాట్‌ఫాం ఆజ్ ఎ సర్వీస్: క్లౌడ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్‌లో మరో ముఖ్యమైన విధానం ఫ్లాట్‌ఫామ్ ఆజ్ ఎసర్వీస్. ఇది విధానంలో క్లౌడ్ టెక్నాలజీ సేవలను అందించే సంస్థలు హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ సంబంధితపనిముట్లను వినియోగదార సంస్థలకు ఇంటర్నెట్ ఆధారంగా చేరవేస్తాయి. ఫలితంగ డెవలపర్స్ వెబ్‌సైట్స్, మొబైల్ ఆప్ ్స వంటి వాటినిరూపొందించడంలో దోహదపడుతుంది. అంతేకాకుండా వాటిని వాస్తవానికి తమఅవసరాలకు వినియోగించడం సులభమవుతుంది. ఇప్పుడున్న కొని ్న యాప్‌లను వీటికి ఉదాహరణలుగా చెప్పవచ్చు.

ఆటోమేషన్ క్లౌడ్:

వాస్తవానికి దాదాపు సుమారు ఆరేడేళ్లనుంచే సాఫ్ట్‌వేర్ సంస్థలు క్లౌడ్ కంప్యూటింగ్ విధానంలో తమవినియోగదారులకు సేవలందించడం ప్రారంభించాయి. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో క్లౌడ్ సేవలను మరింత విస్తృతంగా చేస్తున్నాయి. ఫలితంగా గత మూన్నాలుగేళ్లుగా క్లౌడ్ కంప్యూటింగ్ రంగంశరవేగంగాఇ విస్తరిసో ్తంది.

అవకాశం: రాబోయే రోజుల్లో క్లౌడ్ కంప్యూటింగ్ మార్కెట్ బాగా పెరగనుంది. ఇదే సమయంలో దానికి అనుగుణంగా ఉద్యోగావకాశాలు కూడా పెరిగే అవకాశం ఉన్నందున బిటెక్ విద్యార్థులు దీనికి సన్నద్ధులై ఉండాలి. ఐటి సంస్థలు నిపుణుల కోసం అన్వేషణ చేయనారంభిచాయి. అందుకే బిటెక్ విద్యార్థులు దీనిని దృష్టిలో పెట్టుకొని కెరీర్‌ను మలచుకుంటే బాగుంటుందని నిపుణుల అంచనా.

ఎవరికి ఉపయోగం:

క్లౌడ్ రంగంలో కెరీర్స్ పరంగా బిటెక్ లో సిఎస్ఇ, ఇసిఇబ్రాంచ్‌ల ఉత్తీర్ణులు ఇతర కోర్సుల విద్యార్థులతో పోల్యితే కొ ంత ముందంజలో ఉంటారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనికి కారణం క్లౌడ్ టెక్నాలజీస్‌ను వినియోగిస్తూ అందించే సేవలు కొత్తగా రూపొ ందించే ప్రొడక్ట్‌లు స ంబంధిత ప్రోగ్రాం లు అన్ని సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ నైపుణ్యాల ఆధారంగానే ఉంటాయి. దీంతో అప్పటికే అకడమిక్‌గా ఆయా నైపుణ్యాలపై సిఎస్ఇ, ఇసిఇ, అభ్యర్థులకు పట్టు ఉంటుందనే ఉద్దేశంతో సంస్థలు ఈ బ్రాంచ్‌ల విద్యార్థులకు నియామకాల్లో ప్రాధాన్యం ఇస్తున్నాయి.

జీతభత్యాలు:

క్లౌడ్ టెక్నాలజీస్ రంగంలో ప్రారంభ దశనుంచే మంచి జీతభత్యాలుంటాయి. దాదాపు వార్షిక వేతనం రూ.5 లక్షల నుంచి రూ.7లక్షల వరకు ఉంటుంది. రెండు ను ంచిఐదేళ్ల అనుభవం ఉన్నవారికి రూ.12లక్షల నుంచి రూ.19 లక్షల వార్షిక వేతనం లభించే అవకాశముంది. మిడిల్ లెవల్ ఎగ్జిక్యూటివ్ ్సకు రూ. 20 లక్షల వరకు వార్షిక వేతనం ఖాయమని అంచనా. క్లౌడ్ ఆరి ్కటెక్ట్ ్సకు నైపుణ్యాలుంటే రూ.30 లక్షల వార్షిక వేతనం అందించడానికి సైతం సాఫ్ట్‌వేర్ సంస్థలు ముందుకొస్తున్నట్లు సమాచారం. క్లౌడ్ ఆర్కిటెక్ట్‌లు నిర్ధిష్టంగా ఒక ప్రొడక్ట్‌ను డిజైన్ చేయటం మొదలు, దాన్ని డెవలప్ చేయడం, ఆ తర్వాత నిర్వహణ పరంగానూ ఒక ప్రణాళిక రూపొందించే విధంగా నైపుణ్యాలు సొంతం చేసుకోవాల్సి ఉంటుంది. అందుకే ప్రస్తుతం భారత్‌తో పాటు ప్రపంచ వ్యాప్తంగా క్లౌడ్ ఆర్కిటెక్ట్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది.

క్లౌడ్ కంప్యూటింగ్ జాబ్‌ప్రొఫైల్స్:

క్లౌడ్ ఆర్కిటెక్ట్, క్లౌడ్ బిజినెస్ అనలిస్ట్, క్లౌడ్ నెట్‌వర్ ్క ఆర్కిటెక్ ్ట, క్లౌడ్ ప్రాజెక్ ్ట మేనేజర్, క్లౌడ్ ప్రొడక్ట్ మేనేజర్,క్లౌడ్ కన్సల్టెంట్, క్లౌడ్ సిస్టమ్స్ ఇంజినీర్, క్లౌడ్ సిస్టమ్ ్సఅడ్మినిస్ట్రేటర్, క్లౌడ్ నెట్‌వర్క్ ఇంజినీర్. క్లౌడ్ టెక్నాలజీస్, కొలువులు ఐటి విభాగంలోనే కాకుండా నాన్ ఐటి విభాగంలోనూ కొలువులు లభించనున్నాయి. ప్రధానంగా క్లౌడ్ సర్వీసెస్ అప్లికేషన్ స్పెషలిస్ ్ట, బిపిఒ, క్లౌడ్ మార్కెటింగ్ విభాగాల్లో ఉద్యోగాలు పొందే వీలుంది.

కావల్సిన నైపుణ్యాలు:

క్లౌడ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్‌లో కెరీర్ కోరుకునే వారికి కొన్ని టెక్నికల్ స్కిల్స్ అత్యంత కీలకంగా మారనున్నాయి. అవి : డెవప్స్, ప్రోగ్రామింగ్, డేటా బేస్‌మేనేజ్‌మెంట్, లినక్ ్స సిస్టమ్ ఆటోమేషన్, క్వాలిటీఅష్యూరెన్స్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, ప్రాసెస్ స్కిల్ కాంప్లెక్స్ ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, కాగ్నిటివ్ ఎబిలిటీస్, రిసోర్స్‌మేనేజ్‌మెంట్ స్కిల్స్‌కూడా అవసరం

అన్నిరంగాల్లో నూ పెరుగుతున్నక్లౌడ్:

క్లౌడ్ సర్వీసెస్ అంటేఒక వినియోగదారులకు ఇంటర్నెట్, ఆన్‌లైన్ ద్వారా ఐటి సంస్థలు సాఫ్ట్‌వేర్ సేవలు అందించడం. వీటిని ఆధారంగా చేసుకొని వినియోగదార సంస్థలు తమ వినియోగదారులకు ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకితేవడం. ఈ క్రమంలో ప్రస్తుత ఆన్‌లైన్ యుగంలో అన్ని రంగాల్లోనూ క్లౌడ్ ఆధారిత సేవలు విస్తృతమవుతున్నాయి. వీటిలో ఈ-కామర్స్, బ్యాంకింగ్ రంగాలు కొంత ముందంజలో నిలవగా ఇతర సర్వీసెస్ సెక్టా ్టర్‌లోని సంస్థలు, మానుఫాక్చరింగ్ సంస్థలు కూడా క్లౌడ్ ఆధారిత సేవలు అందించేందుకు ముందుకొస్తున్నాయి. ఫలితంగా ఈ రంగంలో లక్షల సంఖ్యలో కొలువులు పలకరిస్తున్నాయి.వీటితో పాటు అకడమిక్‌గా బిటెక్, ఎంటెక్ స్థాయిలో ఎలక్టివ్, మేజర్ సబ్జెక్ట్‌గా పలు ఇన్‌స్టిట్యూట్‌లు క్లౌడ్ టెక్నాలజీస్‌ను అందిస్తున్నాయి. వీటితోపాటు కొన్ని సంస్థలు క్లౌడ్ నైపుణ్యాలకు సంబంధించి ప్రత్యేకంగా సర్టిఫికేషన్ కోర్సులను కూడా అందిస్తున్నాయి. అవి

- ♣ ఐబిఎం సర్టిఫైడ్ క్లౌడ్ సెక్యూరిటీ నాలెడ్జ్
- ♣ హెచ్‌పి ఎక్స్‌పర్ట్‌వన్‌క్లౌడ్ సర్టిఫికేషన్,
- ♣ విఎంవేర్ క్లౌడ్ సర్టిఫికేషన్
- ♣ ఇఎంసి క్లౌడ్ ఆర్కిటెక్ట్
- ♣ ఇఎంసి క్లౌడ్

ఎస్ఐ పోస్టులకు దేహదారుఢ్య పరీక్షలు

ఆంధ్రప్రదేశ్‌లో ఎస్ఐ సివిల్, ఎఆర్, ఎపిఎస్పి, పోస్టులతో పాటు డిప్యూటీ జైలర్లు,ఫైర్ ఆఫీసర్ల భర్తీ కోసం పోలీస్ శాఖ



నిర్వహించిన ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన వారికి జనవరి 21వతేదీ నుంచి దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు స్టేట్ లెవల్ పోలీస్ రి క్రూట్‌మెంట్ బోర్డు ప్రకటన విడుదల చేసింది.

ఈ పరీక్షలకు 1, 22,160మంది పరీక్షలకు హాజరుకాగా ఇందులో 51,926 మంది అర్హత సాధించారు. వీరికి విశాఖపట్నంలో జనవరి 21 తేదీనుంచి ఫిబ్రవరి 4 వరకు, ఏలూరులో జనవరి 21నుంచి ఫి బ్రవరి 5వతేదీ వరకు,కర్నూలులో జనవరి 21 నుంచి ఫిబ్రవరి 9వతేదీ వరకు గుంటూరులో 21 నుంచి ఫిబ్రవరి 1వతేదీ వరకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఎస్ఎస్‌సి, ఇతర విద్యార్హత సర్టిఫికెట్లు, కుల, నివాస, ఎక్స్ సర్వీస్‌మెన్ ధృవీకరణ పత్రాలు తమవెంట తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యేవారు కాల్ లెటర్లను జనవరి 17 నుంచి 20వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. దీనిలో అర్హత సాధించిన వారికి ఫి బ్రవరి 23, 24 తేదీల్లో రాతపరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన విద్యార్థులందరు దీనికి సన్నద్ధులై ఉండాలని పేర్కొన్నారు.

మేనేజ్‌మెంట్ ట్రైనీలు

విశాఖపట్నంలోని భారత ఉక్కు మం త్రిత్వ శాఖకు చెందిన రాష్ట్రీయ ఇస్పాత నిగమ్ లిమిటెడ్ (వైజాగ్ స్టీల్) కింద పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతుంది. **ఖాళీలసంఖ్య:** 77, **పోస్టు:** మేనేజ్‌మెంట్‌ట్రైనీ, **విభాగాలవారీగా ఖాళీలు:** ఎల క్ట్రికల్-20, మెకానికల్-31, మెటలర్జీ-26, **అర్హత:** సంబంధిత బ్రాంచుల్లో బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత. **వయోపరిమితి:** 27 సంవత్సరాలకు మించరాదు. **ఎంపికవిధానం:** గెట్ స్కోర్, ఇంటర్వ్యూ,**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్, **ఫీజువివరాలు:** జనరల్, ఒబిసి అభ్యర్థులకురూ. 500ఎస్సి, ఎస్ ్టి, దివ్యాంగులకు ఫీజులేదు. **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి 20,

వెబ్‌సైట్:https://www.vizagsteel.com

పాఠకులకుసూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email:
vaarthacareer@gmail.co

ఎన్‌డిఎ అండ్ ఎన్ఎ ఎగ్జామినేషన్



(యుపిఎస్సి)నేషనల్ డిఫెన్స్ అకాడమీ(ఎన్‌డిఎ) అండ్‌నేవల్‌అకాడమీ(ఎన్ఎ)ఎగ్జామినేషన్-2019కు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలచేసింది. **పోస్టులసంఖ్య:** 392, నేషనల్ డిఫెన్స్ అకాడమీ: 342, ఇండియన్ ఆర్మీ-208, ఇండియన్ నేవీ-42, ఇండియన్‌ఎయిర్‌ఫోర్స్-92, ఇడియన్ నేవల్ అకాడమీ-5010+2క్యాడెట్ ఎంట్రీస్కీమ్, **అర్హతలు:** ఆర్మీవింగ్(ఎన్‌డిఎ) విభాగానికి ఇంటర్/ 10+2లేదా తత్సమాన పరీక్ష. ఎయిర్ ఫోర్స్/ నేవల్ (ఎన్‌డిఎ)/ఇండియన్ నేవల్ అకాడమీ విభాగానికి ఫిజిక్స్, మాథమెటిక్స్ సబ్జెక్టులతో ఇంటర్ లేదా 10+2లో ఉత్తీర్ణత. ఇంటర్‌చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

శారీరక ప్రమాణాలు: ఎత్తు: 157.5సెం.మీ, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ 162.5సెం.మీ,ఎత్తుకు తగ్గ బరువును కలిగి ఉండాలి. ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్‌లో 15 నిమిషాల్లో 2.4కి. మీ దూరాన్ని పూర్తిచేయాలి. స్కిప్పింగ్ 3, 4 మీటర్ల రోప్ క్లైంబింగ్, 20పుష్ అప్‌లు, 8చిన్‌అప్‌లు చేయాలి. -ఎన్‌డిఎ అండ్ ఎగ్జామినేషన్‌ను ప్రతిఏటా రెండుసార్లు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తుంది. ఈ ఎగ్జామ్ ద్వారా ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో ఎగ్జిక్యూటివ్, టెక్నికల్ విభాగాల్లోని ఖాళీలను భర్తీచేస్తారు. **వయోపరిమితి:** 2జులై 2000 నుంచి 1జులై 2003 మధ్య జని ్మంచిన అవివాహిత పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులు. **ఫీజువివరాలు :** రూ.100/-జనరల్/ ఒబిసి, ఎస్సి,ఎస్టిలకు ఫీజు మినహాయింపు. **జీతభత్యాలు:** రూ.56,100/-శిక్షణ సమయంలో స్టైఫండ్ చెల్లిస్తారు. **ఎంపికవిధానం:** రాతపరీక్ష, ఎస్ఎస్‌బి ఇంటర్వ్యూ ద్వారా, రాతపరీక్ష మొత్తం 900మార్కులకు ఉంటుంది. దీనిలోమాథమెటిక్స్ పేపర్-1-300మార్కులు, జనరల్ ఎబిలిటీ టెస్ట్‌పేపర్-2-600మార్కులు, ప్రతి పేపర్‌కు 150నిమిషాలు కేటాయించారు. ఎస్ఎస్‌బి టెస్ట్/ఇంటరూ ్వకు 900మార్కులు. రాతపరీక్ష+ ఎస్ఎస్‌బిటెస్ట్/ ఇంటర్వ్యూ, మొత్తం మార్కులు-1800 మార్కులకుగాను అత్యధిక ప్రతిభ చూపిన అభ్యర్థులను ఎంపిక చేసి ట్రైనింగ్ ఇస్తారు. ఎంపికైన అభ్యర్థులతో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన వారికి జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంచే ఆర్మీ క్యాడెట్స్-బిఎస్సి, బిఎస్సికంప్యూటర్, బిఎ, నేవల్ క్యాడెట్స్-బిటెక్ , ఎయిర్‌ఫోర్స్‌క్యాడెట్స్-బిటెక్ డిగ్రీ సర్టిఫికెట్లను ప్రదానం చేస్తారు. **దరఖాస్తువిధానం :** ఆన్‌లైన్‌లో, **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి4, **రాత పరీక్ష:** ఏప్రిల్ 21**వెబ్‌సైట్:** www.upse.gov.in

ఎవరినుండైనా నేర్చుకోవచ్చు

విజయం మెరుపు వేగంత ఎప్పుడు సంభవిస్తుందో మీకు తెలుసా? ఇతరుల విద్యార్జన, అనుభవం, సామర్థ్యంలాంటి వాటిని మీరు స్వీకరించినప్పుడే రెండు బలమైన సింహాలు కలిసి ప్రపంచాన్ని జయించిన విధంగా మీరు



సైతవ ఇతరుల తెలివితేటలను మీ అనుభవం. సామర్థ్యాలతో జత చేసుకోవాలి. ఒక తలకంటే రెండు మెదళ్ళు ఎప్పుడూ విజయాన్ని అందిస్తాయి. ఒక చేత్తో మనము చప్పట్లు కొట్టలేము. రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు. మారుమోగిపోతాయి. అలాగే రెండు లేదా అంతకంటే ఎక్కువ విభిన్న శక్తులు కలిస్తేనే ఓ గొప్ప వ్యవస్థ లేదా సంస్థ ఏర్పడుతుంది. ప్రముఖ నిర్మాతలు ముగ్గురు కలిసి ఓ సినిమా ప్లాన్ చేశారు, , అది సూపర్ హిట్ అయ్యింది. అలాగే మరికొంతమంది కాంబినేషన్‌లతో ఎన్నో విజమవంతమైన సినిమాలు వెలువడటం మనం చూశాం. ఒకరి గొప్ప లక్షణాలను మరొకరి అద్వితీయ లక్షణాలతో జత చేయడం వల్ల సంభవమయింది. మనిషి సంఘజీవి ఉదయాన లేచిన దగ్గర నుండి విశ్రమించేదాకా పలురకాల వ్యక్తులను కలవాల్సి వుంటుంది. అలా రకరాల వ్యక్తులను కలవడమే కాక వారి వ్యక్తిత్వం నుండి మంచి లక్షణాలను స్వీకరించాలి తరచి చూస్తే ప్రతి మనిషిలో ఏదో ఒక గొప్ప లక్షణం వుంటుంది. దానిని మనం గ్రహించి నేర్చుకోవాలి. ఉదాహరణకు ఈ రచయితకు అన్ని వర్గాల స్నేహితులూ వున్నారు కొంత మంది స్నేహితుల నుండి బాషా స్వచ్ఛతని, ఇతర స్నేహితుల నుండి పౌరుషాన్ని.. ఇలా రకరకాల సద్గుణాలను స్వీకరించడం విజయం సాధించే మార్గాలలో ఒకటి కేవలం గొప్ప వ్యక్తుల నుండే కాదు ఒక చిన్నపిల్లవాడి దగ్గర నుండి సైతం మనం పాఠాలను నేర్చుకోవడానికి సంసిద్ధంగా వుండాలి. తరచిచూస్తే ప్రతి వ్యక్తి దగ్గర ఏదో ఒక సద్గుణం వుంటుంది. ఆ వ్యక్తిలోని సద్గుణాను మనం సహృదయంతో స్వీకరింపగలిగుండాలి. అప్పుడు మీకు విజయం తేలికగా వశమవుతుంది.

ఎయిర్‌ఇండియా లో ఖాళీలు

కోల్‌కతాలోని ఎయిర్ ఇండియా ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్‌సర్వీసెస్ లిమిటెడ్(ఎఐఎటిఎస్ఎల్) మూడేండ్లు కాంట్రాక్ ్ట ప్రాతిపదికన వివిధ



విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఖాళీలసంఖ్య: 89, **విభాగాలవారీగా ఖాళీలు:** సీనియర్ ర్యాంప్ సర్వీస్ ఏజెంట్-4, ర్యాంప్ సర్వీస్ ఏజెంట్-25, యుటిలిటి ఏజెంట్ కం ర్యాంప్ డ్రైవర్ -58, ర్యాంప్ సర్వీస్ ఏజెంట్/ యుటిలిటి ఏజెంట్ కం ర్యాంప్ డ్రైవర్-2. **అర్హత:** గుర్తింపు పొందిన బోర్డు లేదా సంస్థ నుంచి మూడేండ్ల డిప్లొమా లేదా పదోతరగతితో పాటు సంబంధిత ట్రేడుల్లో ఐటిఐ ఉత్తీర్ణులై ఉండాలి. డ్రైవర్ పోస్టులకు హెచ్ఎంవీ డ్రైవింగ్ లైసెన్ ్స ఉండాలి. **ఎంపికవిధానం:** స్క్రీనింగ్‌టెస్ట్, ట్రేడ్ టెస్ట్, ఇంటర్వ్యూ, **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌ద్వారా, **ఇంటర్వ్యూతేదీ:** జనవరి12,

వెబ్‌సైట్: www.airindia.in

నాన్ ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్(ఒఎన్‌జిసి) లిమిటెడ్ వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ టెక్నీషియన్ తదితర పోస్టుల భర్తీ నోటిఫికేషన్ విడుదల చేసింది.

మొత్తం ఖాళీలసంఖ్య: 309, విభాగాలవారీగా : జూనియర్ అసిస్టెంట్ -35, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ -131, జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్-13, జూనియర్ స్లింగర్ కం రిగ్గర్ -2, జూనియర్ సెక్యూరిటీ సూపర్ వైజర్ -2, జూనియర్ ఫైర్ సూపర్ వైజర్ -4, మెడికల్ అసిస్టెంట్ -14, ఫార్మసిస్ట్-9,జూనియర్ హెల్త్ అటెండెంట్-6, అసిస్టెంట్ టెక్నీషియన్ -79, టెక్నికల్ అసిస్టెంట్ -10తదితర ఖాళీలు ఉన్నాయి. **అర్హత:** సంస్థ నిబంధనల ప్రకారం **దరఖాస్తువిధానం :** ఆన్‌లైన్‌ద్వారా, **దరఖాస్తుఆఖరుతేదీ:** జనవరి27, **కంప్యూటర్ బేస్డ్‌టెస్ట్:** 2019మార్చిలో **వెబ్‌సైట్:** www.ongcindia.com

సుగర్ వ్యాధిగ్రస్తులకు తీపి కబురు

చిలకలగూడ, జనవరి 11 ప్రభాతవార్త: జంటనగరాలలో రోజు రోజుకు పెరుగుతూ వస్తున్న చక్కర వ్యాధిగ్రస్తులకు శాశ్వతంగా నివారణోపాయాలు అందుబాటులోకి రాక పోవడంతో వారికి ఆ వ్యాధి ప్రాణాంతకంగా మారుతోంది. మానవుడు చంద్రమండలానికి సురక్షితంగా వెళ్లిరావడమే కాకుండా భూమి నుంచి మన భారతదేశం ఒకే సారి వంద ఉపగ్రహాలను ప్రయోగించే స్థాయికి ఎదిగి ప్రపంచ దేశాల చేత ముక్కున వేలు వేసు కునేలే సింది. కాని చిన్న చిన్నవ్యాధులకు నివాణోపాయం మాత్రం కనిపెట్టకపోవడం శోచనీయమని చెప్పాలి. కొందరు ప్రొఫెసర్లు జౌషద తయారీ కంపెనీలు వత్తిడితో తయారైన చక్కర వ్యాధి నివారణ మందు లు మార్కెట్‌లోకి విడుదల కాకుండా నిలుపుచేస్తున్నార నే వాదన లు వినిపిస్తున్నాయని నిజానికి చక్కర వ్యాధి నివారించేందుకు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో విస్తృతంగా పరిశోధనలు కొనసాగు తు న్నాయి. చక్కర వ్యాధిగ్రస్తుల్లో టైప్-1 రోగు లకు వైద్యు లు ఇన్సులిన్ సిఫార్సు చేస్తారు. శరీరంలో చక్కర శాతం నిల్వలను గుర్తించి, తద నుగుణంగా సూది ద్వారా ఇన్సులిన్‌ను శరీరంలోకి పంపాల్సి ఉంటుంది. ఈ చర్య సంవత్సరాల తరబడి చేయాల్సి ఉంటుంది. దీంతో ఆ రోగికి ఎక్కడ ఇంజక్షన్ తీసుకున్నాడో ఆ ప్రాంతం బాధ కల్గిస్తుంది. ఈ విధంగా టైప్-1 చక్కర వ్యాధితో బాధపడే రోగుల సం ఖ్య ఒక్క భాగ్య

◆ అడ్డుపడుతున్న ప్రైవేట్ మందుల కంపెనీల తయారీదారులు



నగరంలోనే లక్షలలో ఉంది అంటే తెలు గు రాష్ట్రాలు, పొరుగు రాష్ట్రాలు, దేశవ్యాప్తంగా గల గణంకాలను చూస్తే కోట్లల్లో ఉన్నట్లు మెడి కల్ జర్నల్స్ వెల్లడిస్తున్నాయి. పరిశోధకుల పలు కులు వింటువుంటే వ్యాధి నివారణకు మందు ఏనాడో కనిపె ట్టారని, అదికాస్త బయటకు వస్తే ఇన్సులిన్, ఇతర మాత్రలు తయారు చేసే కంపెనీలకు విపరీతంగా నష్టాలు సంబవించే ప్రమాదం పొంచిఉన్నందున ఆ మందు బయటి రాకుండా చేస్తున్నారని ప్రచారం ఉంది. ఇటీవల ఒక దినపత్రిక ఆదివారం అనుబంధంతో ఒక చిన్న వార్తను బాక్స్ ఐటంగా ప్రచరించింది. కేమ్‌బ్రిడ్జికి చెందిన సైంటిస్టులు సుగర్‌వ్యాధి నివారణకు ఇన్సులిన్‌ను మాత్రల రూపంలో తయారు చేశారని ఇక భవి ష్యత్‌లో ఎవరూ కూడా సూదితో పొడుచుకుని చక్కర వ్యాధిని కం ట్రోల్ చేసుకునే అవసరంలేదని ఒక తీపి కబురును అందిం చారు. అయితే అది ఎప్పటికి రోగులకు అందుబాటులోకి వస్తుం ది? దాని ధర పేద రోగులకు అందుబాటులో ఉంటుందా? ఈలోగా ఇన్సులిన్ తయారి కంపెనీలు ఆ ప్రొడక్టును మార్కెట్‌లోకి రాకుండా మాయలు ఏమైనా చేస్తారా? అనే సందేహాలు కోటాన్ల ది మంది రోగులను పట్టిపీడిస్తున్నా యి. ఎందుకంటే కొందరు వైద్యులు కూడా మందుల కంపెనీలకు అమ్ముడు పోయారు. వందమంది రోగులకు ఇన్సులిన్ సిపార్సు చేస్తే వారికి అకర్షినియమైన బహు మతులు, విమానాలలో విదేశీ విహారాలు తదితర అకర్షనీయమైన బహుమతులన్ని రావని పెద్ద వైద్య బృందాలని కలిసి సుగర్ వ్యాధి నివారణ మందును పురిటిలోనే అంతంమొందిస్తారని రోగులు భయపడు తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మేధావి వైద్య బృందం వెనువెంటనే కేంబ్రిడ్జి పరిశోధకులకు ఎట్టి ప్రలోభాలకు లొంగకుండా చక్కర వ్యాధి నివారణ మాత్రలను అతి త్వరలోనే మార్కెట్‌లోకి విడుదల చేయాలని వ్యాధిగ్రస్తు లు ఆకాంక్షిస్తున్నారు. ఇంతవరకు అనేక మంది రోగుల్లో చక్కర శాతం ఎక్కువ కావడంతో శరీర భాగాలు పుండు పడి కుళ్ళిపోయి వేళ్ళు, కాళ్లు తొలగించడం మూత్రపి ండా లు చెడిపోవడమే కాకుండా గుండెపోటుకు గురై పరలోకానికి వెళ్లిపోయిన రోగుల సంఖ్య లక్ష్యల్లో ఉంది. అన్ని దేశాల ప్రభు త్వాలు పై విషయాన్ని పరిగణంలోకి తీసుకుని సుగర్ నివారణ మాత్రలను మార్కెట్‌లోకి విడుదల చేయాలని కోరుతున్నారు.

ప్రతిపక్షనేత జగన్ కేసులో విజయవాడకు కేసు రికార్డులు

- రాష్ట్ర పోలీసుల దర్యాప్తుకు సంబంధించిన కాగితాలిప్పించమని మెమో దాఖలు చేసిన ఎన్ఐఎ



విజయవాడసిటీ, జనవరి 11, ప్రభాతవార్త: ప్రతిపక్ష నాయకులు జగన్మోహనరెడ్డిపై జరిగిన హత్యాయత్నం కేసులో ర రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు కోడికత్తి కేసు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజన్సీకి బదిలీ అయిన విషయం విదితమే. దీనికి ముందే కేంద్రం కూడ ఈ కేసును ఎన్ఐఎకు బదిలీ చేస్తూ జిఓను జారీచేసింది. ఈ నేపథ్యంలో జగన్మోహనరెడ్డిపై విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో జరిగిన కోడి కత్తితో జరి గిన దాడి కేసులో ఎన్ఐఎ ఇప్పటికే ఆర్‌సి నెం.1/19గా కేసు నమోదు చేసింది. ఎన్ఐఎ నమోదు చేసిన కేసులకు సంబంధించిన విచారణ పరిధి విజయవాడ లోని మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టుకు ఉండటంతో ఎన్ఐఎ దర్యాప్తు చేస్తున్న కేసులన్నీ విజయవాడ సెషన్స్ కోర్టుకు వస్తున్నాయి.

ఈ నేపథ్యంలో విశాఖపట్నం ఏ డో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో ఉన్న ఈ కేసుకు సంబంధించిన రికార్డును ఎన్ఐఎ కోర్టు పరిధి అయిన మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టుకు పంపమని ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగాఎన్ఐఎ అధికారులు గతంలో ఒక మెమోను దాఖలు చేశారు. ఆ మేరకు విజయవాడ ఇన్‌ఛార్జి మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయమూర్తి జగన్‌పై హత్యాయత్నం కేసుకు సంబంధించిన రికార్డును తమకు పంపమని కోరుతూ మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయమూర్తి సదరు విశాఖపట్నం 7వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టుకు ఒక లెటర్‌ను పంపారు. ఆ లెటరును అందుకున్నవిశాఖపట్నం ,7వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జగన్‌పై హత్యాయత్నం కేసుకు సంబంధించిన రికార్డును విజయవాడ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టుకు పంపారు. సదరురికార్డుగురువారంఇన్‌ఛార్జిమెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టుకు చేరినట్లు సమా చారం. ఈ నేపథ్యంలో జగన్‌పై హత్యాయత్నం కేసు తమకు బదిలీ అయినందున ఈ కేసుకు సంబంధించి తాము కూడ ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసినందున ఈ కేసును ఇప్పటి వరకు విచారించి నమోదు చేసిన, సేకరించిన సాక్ష్యాలు తదితరాలను తమకు అప్పగించమని ఆదేశాలివ్వాల్సిందిగా కోరుతూ ఎన్ఐఎ అధికారులు విజయవాడ ఇన్‌ఛార్జి మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో మరో మెమోను దాఖలు చేశారు. దీనిని విచారించిన విజయవాడ మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయమూర్తి పార్థసారథి సదరు రికార్డును, కేస్ డైరీ, కేసులో నేరానికి సంబంధిం చిన వస్తువులు, ప్రాపర్టీ, తదితరాలను ఎన్ఐఎ ఛీఫ్ ఇన్విస్టిగేటింగ్ అధికారికి బదిలీ చేయాలని, విశాఖపట్నం, ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ పరిధిలో కేసును విచారిస్తున్న ,కేసును దర్యాప్తు చేస్తున్న విశాఖ నార్త్ జోన్ ఎసిపికి సూచిస్తూ ఒక లెటర్‌ను పంపారు. దీంతో అతి త్వరలో కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ కేసులో దర్యాప్తు మొత్తం ఎన్ఐఎ చేతుల్లోకి రానుంది. ఇక నుండి ఈ కేసులో ప్రతి కీలక పరిణామం విజయవాడ లోని మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులో జరుగనుంది.

కిరోసిన్‌కుసైతం ఇ పాస్ విధానం

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: రేషన్ దుకణాల్లో సరఫరా చేస్తున్న నీలి కిరోసిన్‌కు సైతంఈ పాస్ విధానం అమలు చేయనున్నారు. ఇప్పటికే బియ్యం పంపిణీకి ఈ-పాస్ విధానం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే కిరోసిన్‌ను కూడా ఈ-పాస్ విధానంలోకి తీసుకుని వచ్చేందుకు పౌరస రఫరాల శాఖ నడుంబిగించింది. పౌరసరఫరాల శాఖ ద్వారా అందిస్తున్న కిరోసిన్‌ను పక్కదారి మళ్ళకుండా చర్యలను ప్రారంభించారు. ఈ-పాస్ విధానం ద్వారా అక్రమార్కులకు అడ్డుకట్ట వేసి నట్లు అవుతుంది. బియ్యంకు ఈ పాస్ విధా నాన్ని 2016 నుంచి అమలు చేస్తుండగా, తా జాగా కిరోసిన్‌కు ఈ విధానాన్ని అమలు చేస్తు న్నారు. రేషన్ ఎక్కడి నుంచి తీసుకుంటు న్నారో, అక్కడే కిరోసిన్ తీసుకునే అవకాశాన్ని కల్పించారు. పలు



జి ల్లాలో ఈ విధానం ఇప్ప టికే అమలు చేస్తుండ గా, రాష్ట్రవ్యాప్తంగాపూర్తి స్థాయిలో ఈ విధానం అమలు చేసేందుకు సన్నాహాలుచేస్తున్నారు. కొత్తగా జిల్లాలతో పాటు పాత జిల్లాలో అమలు చేయనున్నారు. రేషన్ దుకాణాల్లో కార్డుకు లీటరు కిరోసిన్ ఇస్తున్నారు. అయితే చాలా మంది కార్డు దారులు లీటరేకదా అంటూ కిరోసిన్ తీసుకోవడం లేదు. చాలా కుటుంబాలలో గ్యాస్ స్టౌలు ఉండటం, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకపోవడంతో కిరోసిన్ ఉపయోగం తగ్గింది. కార్డు ఉన్న వారు రేషన్‌లో కిరోసిన్ తీసుకోవడం లేదు. 90శాతానికిపైగా ఉన్న కార్డు దారులకు దీని ఉపయోగం లేకపోవడంతో, అలా మిగిలిన కిరోసిన్ పక్కదారి పడుతుంది.

దర్జాగా నీలి కిరోసిన్‌ను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. బ్లాక మార్కెట్‌కు తరలించే దందాకు చెక్ పెట్టాలని పౌరసరఫరాల శాఖ భావించింది. అందులో భాగంగానే ఈ కిరోసిన్ పంపిణీ విధానంలో ఈ-పాస్ విధానం అమల చేయాలని భావిస్తు న్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఈ-పాస్ విధానం ద్వారా కిరోసిన్‌ను సరఫరా చేసేందుకు పౌరసరఫరాల శాఖ సన్నాహాలు చేస్తుంది.

రాహుల్ దుబాయ్ సభను విజయవంతం చేయండి

టిపిసిసి ఎన్నారై సెల్ పిలుపు

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ శుక్రవారం



దుబాయిలో పాల్గొననున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని టీ పీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ 150వ జయంతిని పురస్కరించుకుని"గాంధీ150 సంవత్స రాలు-భారతదేశం యొక్క ఆలోచన్న అనే అంశంపై రాహుల్ గాంధీ ప్రసంగిస్తారని తెలిపారు. ఏఐ సి సి అధ్యక్షుడు రాహుల్ గాంధీ దుబాయి ప ర్య టనకు తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ తరపున టీ పీసీసీ గల్ఫ్ ఎన్నారై సెల్ కన్వీనర్ దేవేందర్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

పోషక తోటల పెంపకంపై అధికారుల నిర్లక్ష్యం

కడప, జనవరి 11, ప్రభాతవార్త రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ స్థలం లేదా పంచాయతీకి సంబంధించిన స్థలాలను ఎంపిక చేసి అక్కడ పోషక తోటలు (న్యూట్రిగార్డెన్) పెంచాలని ప్రభుత్వం సెప్టెంబరులో శ్రీకారం చుట్టింది. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని క్రిమిసం హారక మందులు కాకుండా సేంద్రీయ ఎరువులతో పెంచిన కూరగాయలలో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ తోటల్లో పెంచే కూరగాయలు, ఆకుకూరలను అంగన్వాడీ కేంద్రాలకు, మధ్యాహ్న భోజన పథకం కొనసాగే పాఠశాలలకు, గర్భిణీలు, బాలింతలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్రంలోని 12,918 గ్రామ పంచాయతీలలో స్థలాలను ఎంపిక చేయడం జరిగింది. కొన్ని పంచాయతీల పరిధిలో అంగన్వాడీ వర్కర్లు ఈ తోటలను పెంచుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన స్థలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద తోటలు పెంపకం, అమ్మకం చేయాలని నిర్ణయించారు. స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, ఉద్యానవనశాఖల సమన్వయంతో ఈ తోటల పెంపకానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఉపాధి హామీ పథకం నిధులను అనుసంధానం చేసి అంగన్వాడీ కేంద్రాలకు ఇచ్చే నిధులను ఇకపై తోటలు పెంచే తోటమాలికి వేతనాల రూపంగా అందించే విధంగా మార్గ దర్శకాలు చేశారు. రాష్ట్రంలో 7వేల పైబడి స్థలాలు ఎంపిక చేసినట్లు సమాచారం. కొన్ని ప్రాంతాలలో 500పైబడిన స్థలాలలో పనులు ప్రారంభించినట్లు తెలుస్తోంది. రాయలసీమ ప్రాంతంలోని కర్నూలులో 889, అనంతపురంలో 1303, కడపలో 789, చిత్తూరు 1363 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 1500 గ్రామ పంచాయతీలలో స్థలాలను ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటివరకు 210 అంగన్వాడీ కేంద్రాలలో ఆయా వర్కర్లు ఈ పోషక తోటలను పెంచుతున్నట్లు సమాచారం. కొన్ని అంగన్వాడీ సెంటర్ల పరిధిలోనే ఆయా వర్కర్ల సొంత భూముల్లో వారి సొంత ఖర్చులతో ఈ పోషక తోటలను పెంచుతున్నట్లు తెలిసింది. ముఖ్యంగా ఈ తోటల పెంపకానికి ఉద్యానవన శాఖ కూరగాయలు, ఆకుకూరల విత్తనా లను సరఫరా చేయాల్సి ఉంది. ఈ తోటల సంరక్షణ బాధ్యత స్త్రీశిశు సంక్షేమ గ్రామీణా భివృద్ధి సమన్వయంతో తోటల పెంపకాన్ని జరపాలి. ఈ తోటలను ఉపాధి హామీ గ్రామీణ పథకం ఆధ్వర్యంలో పెంచాల్సి ఉంది. అయితే అధికారుల నిర్లక్ష్యంతో ఈ పథకం ముందుకు సాగలేదని విమర్శలున్నాయి. ఆయా అంగన్వాడీ వర్కర్లు పెంచిన తోటల్లోనే పెంచిన ఆకుకూరలు, కూరగాయలతో పోషక ఆహారం బాలలకు అందిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో ఆ సెంటర్లకే కాకుండా ఇతర సెంటర్లకు కూడా పోషక తోటలనుంచే కూరగాయలను అందిస్తున్నట్లు సమాచారం.



కడపలో ఐసిడిఎస్ ప్రాజెక్టులు 15, మొత్తం అంగన్వాడీ కేంద్రాలు 3621, బాలలు 1,59,570 మంది, గర్భిణీలు బాలింతలు కలిపి 39,614 మంది ఉన్నారు. జిల్లాలోని 10 నియోజకవర్గాలలోని 51 మండలాల్లో మొత్తం ప్రభుత్వ పాఠశాలలు 4,555, ప్రాథమిక పాఠశాలలు 3,023, ప్రాథమికోన్నత పాఠశాలలు 620, ఉన్నత పాఠశాలలు 912, పురపాలక పాఠశాలలు 9, మొత్తం విద్యార్థులు సుమారుగా 35లక్షల మంది ఉన్నట్లు సమాచారం. ఇందులో 3,332 పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలులో ఉంది. సుమారు 2,12,000 మం ది విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించుకుం టున్నారు. ఈ భోజన పథకంలో వాడే కూరగాయలు, ఆకుకూరలు రోజు వారి ధరకు కొనలేక వంట ఏజెన్సీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయాలలో కూడా పోషకాలు లేకపోవడం, ఈ కూరగా యలు వాడినా నాణ్యంగా లేవని విద్యార్థులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషకతోటల పెంపకంపై అధికా రులు ప్రత్యేక దృష్టి పెట్టి ఆ ప్రణాళికను శ్రద్ధగా అమలులోకి తెస్తే క్రిమిసంహారం లేని సేంద్రీయ పద్ధతిలో సాగు చేసే ఈ కూరగాయ లు, ఆకుకూరలు మంచి ఫలితాలను ఇస్తాయని బాలింతలకు, గర్భిణీలకు కూడా మంచి పోషకాహారం లభిస్తుంది. కడప జిల్లాలో కొన్ని మండలాల్లోనే అంగన్వాడీ పరి ధిలలో ఈ పోషక తోటల పెంపకం కొనసాగుతోంది. జిల్లా అంతటా ఎక్కడ ఈ పోషక తోటల పెంపకం అమలుపర చడంలో అధికారులు శ్రద్ధ చూపలేదనే విమర్శలున్నాయి. ఈ తోటలు పెంచడం వలన అన్ని పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక దృష్టి పెట్టాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌తో ప్రకాశ్‌రాజ్ భేటీ

న్యూఢిల్లీ, జనవరి 11: రాజకీయరంగ ప్రవేశానికి సిద్ధమయ్యారు సినీ నటుడు ప్రకాశ్‌రాజ్. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బెంగుళూరు సెంటల్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలోకి దిగుతానని ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రకాశ్‌రాజ్ నిర్ణయాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ కూడా స్వాగతించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను గురువారం ప్రకాశ్‌రాజ్ ఢిల్లీలో కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలతో పాటు.. కొన్ని సమస్యలపై చర్చించారు. ఆ సమస్యల పరిష్కారానికి వివిధ మార్గలను పంచుకోవాలని, నారాజకీయ ప్రయాణానికి మద్ధతు ప్రకటించిన కేజ్రీవాల్‌కు ధన్యవాదానలు తెలియజేశానని ప్రకాశ్‌రాజ్ తెలిపారు.

ఫసల్ బిమా యోజనలో భారీ కుంభకోణం: కోదండరెడ్డి



హైదరాబాద్ జనవరి 11 ప్రభాత వార్త: కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పేరుతో భారీ కుంభకోణానికి పాల్పడిందని ఏసిసిసి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోదండరెడ్డి, రాష్ట్ర విభాగం అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి ఆరోపించారు. ఈ కుంభకోణంలో దాదాపు రూ. లక్షా 25 వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం జరిగిందన్నారు. ఇది రాఫెల్ యుద్ధ విమానాల కంటే పెద్ద కుంభకోణమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా పాలన సాగిస్తున్నదనీ, ప్రజా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

అసెంబ్లీలో 'వందేమాతరం'ను ఎంఐఎం ఎమ్మెల్యేలు ఆలపించరు: రాజాసింగ్



హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త : అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం రోజున సభ్యులందరూ వందేమాతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తారని..అప్పుడు కావాలనే ఎంఐఎం ఎమ్మెల్యేలు ఎవరు హాజరు కాకుండా బయట ఉండి..తర్వాత సభలోకి వస్తారని బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. జాతీయగీతాన్ని గౌరవిం చిన..ఆలపించని ఎంఐంఎ ఎమె ్మల్యేలపై ఎందుకు చర్య తీసుకోవటం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎంఐఎం ఎమ్మెల్యే ప్రొటెం స్పీకర్‌గా ఉన్నప్పుడు తాను ఎమె ్మల్యేగా ప్రమాణ సీ ్వకారం చేయనని ఇప్పటికే ప్రకటించిన సంచలనం సృష్టించిన రాజాసింగ్‌పై తాజగా దీనిపై స్పంచారు. టిఆర్ఎస్‌లో ఒక్కరు కూడా సీనియర్ ఎమ్మెల్యే కూడా లేడా. ప్రొటెం స్పీకర్‌గా ఎన్నిక చేయడానికి అని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లకు లబ్ధిని పొందడానికి..ఎంఐఎం ఎమ్మెల్యే, నాయకులను సంతృప్తి పర్చడానికేనని ఆయన విమర్శించారు. టెర్రరిస్టులకు బహిరంగంగా మద్దతు ప్రకటించే ఎంఐఎం నా యకులపై దేశద్రోహం కేసు పెట్టాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు. భోగస్ ఓటర్లను నమోదు చేసి..రిగ్గింగ్ చేసి ఓల్డ్ సిటీలో ఎంఐఎం గెలుస్తుందని రాజాసింగ్ ఘాటుగా ఆరోపించారు. తాను ఎంఐఎం పార్టీకి వ్యతిరేకమని..ఎమ్మెల్యేలకు కాదని ఆయన వెల్లడించారు.

రివైజ్డ్ ప్రొవిజనల్ సెలెక్టెడ్ అభ్యర్థుల ఫలితాలు వెల్లడి

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త : టిఎస్‌పిఎస్సీ నిర్వహించిన ఎస్‌జిటి (ఇంగ్లీష్ మీడియం) రివైజ్డ్ ప్రొవిజనల్ సెలక్టెడ్ అభ్యర్థుల ఫలితాలను తమ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు టిఎస్‌పిఎస్సీ సెక్రెటరీ తెలిపారు. 909 ఈ పోస్టులకు 25 ఫిబ్రవరి 2018 నిర్వహించిన పరీక్షలో ఎంపికై, సర్టిఫికేట్ వెరిఫికేషన్ కూడా పూర్తయిన అభ్యర్థుల్లో రివైజ్డ్ అపాయింట్‌మెంట్ ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈవివరాలు తమ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు టిఎస్‌పిఎస్సీ అధికారులు వెల్లడించారు. అలాగే మండల్ ప్లానింగ్ అండ్ స్టాటిస్టిక్స్ ఆఫీసర్/అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టులకు ఎంపికై..సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులు ఈనెల 14 నుంచి వెబ్ ఆప్షన్లను ఇచ్చుకోవాలని టిఎస్‌పిఎస్సీ సూచించింది.

ఎపిఎస్‌ఆర్‌టిసికి మరో 84 కొత్త ఎసి బస్సులు



విజయవాడ, జనవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి : :రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రయాణికులకు మరింత చేరువయ్యేందుకు మెరుగైన సేవలందించేందుకు ప్రైవేటు బస్సులకు ధీటుగా పోటీగా నిలబడేందుకు ఏపిఎస్‌ఆర్‌టిసి మరో 84 కొత్త ఏసి బస్సులను కొనుగోలు చేయనుంది. 3 రకాలుగా ఈ బస్సులు కొనుగోలు చేయనున్నారు. ఏసి సీటర్ విభాగంలో ఇంధ్ర-48, అమరావతి 4 చొప్పున మొత్తం 52 బస్సులు, అలాగే ఏసి సీటర్+స్లీపర్ విభాగంలో నైట్‌రైడర్ పేరిట మొత్తం 12 బస్సు లు, ఏసి స్లీపర్ విభాగం లో మొత్తం 20 వెన్నెల బస్సులు కొనుగోలు చేస్తున్నారు. కాగా వెన్నెల ఏసి స్లీపర్ బస్సుల్లో ఇప్పటికే 10 బస్సులు సంస్థకు చేరాయి. త్వరలో మరో 10 బస్సులు రానున్నాయి. ఈ పది బస్సుల్లో విజయవాడ రీజియన్‌కు 6 (విజయవాడ-హైదరాబాద్ మార్గంలో 2+ విజయవాడ చెన్నై మార్గంలో 2, విజయవాడ బెంగుళూరు మార్గంలో 2), విశాఖ రీజియన్‌కు సంబంధించి విశాఖ- హైదరాబాద్ మార్గంలో 2, తిరుపతి రీజియన్‌కు సంబంధించి తిరుపతి- హైదరాబాద్ మార్గంలో 2 బస్సులను కేటాయించారు. ఈ ఏసి స్లీపర్ బస్సుల ప్రత్యేకతేంటంటే ఒక్కో బస్సులో 30 బెర్తులుంటాయి. సౌకర్యవంతంగా విలాసవంతంగా వుంటాయి. బెర్తు పక్కనే ప్రయాణీకుని లగేజ్ క్యారియర్ ఏర్పాటు చేయబడివుంటుంది. మొబైల్, లాప్‌ట్యాప్ చార్జింగ్‌లకోసం ప్రత్యేక సౌకర్యాన్ని కల్పించారు. ఇంద్ర, గరుడ, అమరావతి బస్సుల్లో వున్న మంచినీటి బాటిల్స్ ఏర్పాటు ఇందులో కూడా కొనసాగిస్తారు. కొత్త బెడ్‌షీట్లు, కప్పుకునేందుకు రగ్గులు ఇస్తారు. 2+1 తరహా బెర్తుల ఏర్పాటుంటుంది. ప్రయాణీకుల లగేజ్ భద్రతకోసం ఎంతో విశాలమైన లగేజ్‌బూత్‌ల ఏర్పాటు వుంటుంది.

రాజకీయాల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది

దెందులూరు ఎమ్మెల్యేపై అట్రాసిటీ కేసు పెట్టాలి: పవన్

విజయవాడ, జనవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి: రాజకీయ వ్యవస్థలో అవినీతి రోజురోజుకి పెరిగిపోతోంది. తెలుగుదేశం పార్టీ తక్కువ అవినీతితో పరిపాలిస్తుందని 2014లో మద్దతిచ్చాం. అయినా టిడిపి ప్రభుత్వంలో కూడా అవినీతి పెచ్చరిల్లింది. చట్టాలను అనుకూలంగా మలుచుకుని అన్ని రాజకీయ పార్టీలు తమకనుగుణంగా వాడుకుంటున్నాయి. దెందులూరు నియోజకవర్గం నుండి కొందరు దళితులు వచ్చి ఇప్పుడే నన్ను కలిశారు. స్థానిక తెలుగుదేశం ఎమ్మెల్యే వేధిస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు. అటువంటి వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని, కానీ ప్రభుత్వం ఆ పనిచేయడంలేదని జనసేనాని పవన్ కళ్యాణ్ జనశ్రేణులనుద్దేశించి ఆరోపించారు. శుక్రవారం విజయవాడ పార్టీ కార్యాలయంలో పశ్చిమగోదావరి జిల్లా పార్టీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ప్రజల్లో ఎంతో ఆగ్రహముంది. ముఖ్యంగా మహిళలు మరింత ఆగ్రహంతో వున్నారు. వారి ఆగ్రహాన్ని మార్పుకోసం ఉపయోగించడమే జనసేన లక్ష్యమన్నారు. జనసేన పార్టీ సమాజ వికాసం కోసం పనిచేస్తుందే తప్ప, కులం పేరిట ప్రజలను విడగొట్టదన్నారు. కులాన్ని నమ్ముకున్న పార్టీలు కొద్దికాలం మాత్రమే ప్రయోజనం పొందుతాయన్నానరు. ఆ తర్వాత నిర్వీర్యమై పోతాయన్నారు. కులం, మతం, ప్రాంతీయతను



శుక్రవారం విజయవాడలో జరిగిన సమీక్షలో పాల్గొన్న పవన్ కల్యాణ్

నమ్ముకుని నేను రాజకీయాల్లోకి రాలేదన్నారు. మానవత్వం కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు.
నేను చదువు ఇంటర్‌తో ఆపేసినా చదవడం మాత్రం ఆపలేదన్నారు. రోజుకు కనీసం 8 గంటలపాటు చదువుతూనే వుంటాన న్నారు. మార్క్స్ నుండి కాన్షీరాం వరకు, నక్స లిజం నుండి మండలి రిజర్వేషన్లు, రామ జన్మభూమి వివాదం, సోవియట్‌పతనం, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి అనేక విషయాలపై క్షుణ్ణంగా అవగాహన చేసుకున్నానన్నారు. నా ఆలోచనలు, అనుభవాలనుండి పుట్టినవే జనసేన పార్టీ ఏడు మూలసూత్రాలన్నారు.

కోళ్లు సై..

≫ కోళ్లపందాలకు ఢోకాలేదు: ఎన్నికల సంవత్సరం కావడంతో ఈ సారి కోడి పందాలకు ఎలాంటి ఢోకాలేదని పందెం రాయుళ్లు ఘంటాపథంగా చెబుతున్నారు. ఎందుకంటే ఎన్నికల సంవత్సరంలో కోడి పందాలు ఇవ్వకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగి ఆ ప్రభావం అధికారం పార్టీపై పడుతుందని అందువల్లే కోడి పందాలు ఈ సారి యధేచ్ఛగా సాగుతాయని పలువురు అంటున్నారు.
ఆటల మాటున కోడిపందాలకు ఏర్పాట్లు: జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కోడిపందాల భరులను ముందుగానే రిజర్వు చేసుకునేందుకు ఆ బరుల్లో ముందుగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అనంతరం భోగిరోజు ముందునాటికి ఆ బరుల్లో ఆటలను పూర్తిచేసి అక్కడ నుండి బరుల్లో కోడిపందాలు ఆడించడానికి కొంతమంది ప్రయత్నాలు చేస్తున్నట్లు గా తెలుస్తోంది. దీనివల్ల బరులకు వేలం పాటల బాద తప్పుతుందని యదేచ్ఛగా కోడి పందాలను వేసుకోవచ్చని నిర్వాహకుల ఎత్తుగడగా ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసుల 144సెక్షన్ షరామామూలే: కోడి పందాలను నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఆయాప్రాంతాల్లో 144 సెక్షన్ విధించామని ఇప్పటికే ఎస్పీ రవిప్రకాష్ తెలియచేసిన విషయం విదితమే. ఈ ఆదేశాలతో అన్ని మండలాల్లోను ఇప్పటికే సిఐలు, ఎస్సైలు అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. కోడిపందాల ఆటలకు స్థలాలు ఇచ్చిన వారిని కూడా అరెస్టు చేస్తామని హెచ్చరించడం కూడా గమనార్హం. ఎక్కడైనా కోడి పందాలు వేసినా బరులు సిద్ధం చేసినా, తమకు సమాచారం అందించాలని కోరుతున్నారు. ఇప్పటికే కొందరి కోడి కత్తుల వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకున్న విషయం కూడా తెల్సిందే. అయితే ఈ ఆంక్షలన్నీ భోగి ముందురోజువరకే వర్తిస్తాయని ఆ నాలుగురోజుల పాటు ఏటా వదిలేయడం మామూలే నని పలువురు బాహాటంగా చెప్పడం విశేషం. కోడి పందాలు సాంప్రదాయ క్రీడలే: కోడిపందాలు సాంప్రదాయ క్రీడలేనని తెదేపానాయకుడు, పారిశ్రామికివేత్త కనుమూరి రఘురామకృష్ణం రాజు, ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు తదితరులు వాధించడం విశేషం. తమిళనాడులో ప్రాణాంతకమైన జల్లికట్టు క్రీడకు అనుమతులు ఇచ్చినపుడు పూర్వకాలం నుండి సాంప్రదాయ క్రీడగా వస్తున్న కోడిపందాలు ఆటలను చూడటంలో తప్పేంటని అంటున్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన బిజెపి సమావేశంలో ప్రధాని మోడీని గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

బదలీలకు శ్రీకారం

≫ వెళతారని నమ్మకంతో ఉపాధ్యాయ ఉద్యోగాలలో చేరారు. రాష్ట్ర విభజనతో 610జీవో బదిలీలకు అనుమతించదు. ఇరు రాష్ట్ర ప్రభుత్వాలకు బదిలీలపై దరఖాస్తు చేసుకొని సుదీర్ఘ పోరాటంచేసి ఉపాధ్యాయులు, కొంతమంది న్యాయ స్థానాలను ఆశ్రయించుకొన్న విభజన చట్టంలో ఉన్న నిబంధనల మేరకే బదిలీలు చేయాలి స ఉంటుంది. ఇరు రాష్ట్రాలకు చెందిన విభజన చట్టంతో పరిశీలించే కమిటీలు పరస్పరం సంప్రదింపులు, ఇరువురు ప్రభుత్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, జిఏడిల కసరత్తు అనంతరం బదిలీలు ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈనేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌నుంచి 20మంది తెలంగాణాకు, తెలంగాణ నుంచి 17మంది ఆంధ్రాకు బదిలీపై సంబంధిత ప్రభుత్వాల ఉత్తర్వులు జారీ చేశారు. అదే తరహాలో రెండు రాష్ట్రాల్లో ఇంకా 200మందిపైబడి బదిలీల కోసం నిరీక్షిస్తున్నారు. అలాగే రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు డిఎస్సీలు నిర్వహించడం పరీక్షల ముందే ఖాళీలను ప్రకటించి ఆమేరకుఉపాధ్యాయుల ఎంపిక చేస్తున్నారు. మధ్యలో ఇరురాష్ట్రాలకు చెందిన ఉపాధ్యాయుల బదిలీలతో సంబంధిత రాష్ట్రాలకు ఉపాధ్యాయులు వస్తుండడంతో ఆ ఉపాధ్యాయుల భర్తీ విషయంలో రెండు రాష్ట్రాలకు తలనొప్పిగా మారింది. అంతేకాకుండా విద్యార్థుల ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం, మిగిలిపోయిన ఉపాధ్యాయులనే డిఈఓ పూలింగ్ కింద కొంతమందిని, వర్క్ సర్దుబాటు కింద మరికొంతమందిని, ప్రభుత్వ నిబంధనల మేరకు జీతాలు చెల్లించే విధానంలో కూడా అడ్డగోలుగా ఉపాధ్యాయులు పనిచేసే చోటుకాకుండా ఇతర ప్రాంతాల్లో జీతాలు చెల్లిస్తున్నారు.
అస్తవ్యస్తంగా ఉన్న ఉపాధ్యాయుల నియమకాలు, పాఠశాలల నిర్వహణ, తాజాగా అంతర్ రాష్ట్రాలఉపాధ్యాయులబదిలీలతో సంబం ధిత అధికారులు తలలు పట్టుకొంటున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరుమాసాలు గడిచినా ఇంతవరకు ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకాలు, సర్దుబాటు, అంతర్‌రాష్ట్రాల ఉపాధ్యాయుల బదిలీలతో రెండురాష్ట్రాల్లో విద్యా ర్థుల భవితం గాలిలో దీపంగా మారి ప్రైవేట్ విద్యా సంస్థలకు అధికారులే ఊతమిస్తున్నట్లుగా పరిస్థితులు తయారైయ్యాయి.

జర్నలిస్టు హత్యకేసులో డేరాబాబా దోషి

మరో ముగ్గురూ దోషులేనని తీర్పు.. 17న శిక్షలు ఖరారు

పంచకుల: కొన్ని నెలలుగా సున్నితంగా సాగిన డేరాబాబా కేసు విచారణలో ముందడుగు పడింది. మరోమారు గుర్మీత్ రామ్ రహీంకు న్యాయస్థానంలో ఎదురుదెబ్బ తగిలింది. 2002లో ఓ జర్నలిస్టు హత్యకు సంబంధించిన కేసులో డేరా బాబా గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను దోషిగా తేలుస్తూ పంచకుల సిబిఐ న్యాయస్థానం శుక్రవారం తీర్పునిచ్చింది. గుర్మీత్‌తో పాటు మరో ముగ్గురుని దోషులుగా నిర్ధారిస్తూ సిబిఐ ప్రత్యేక న్యాయమూర్తి జగ్దీప్ సింగ్ తీర్పునిచ్చారు. దోషులకు జనవరి 17న శిక్షలు ఖరారు చేయనున్నారు. 2002లో సిర్సాకు చెందిన జర్నలిస్టు రాంచందర్ ఛత్రపతిని హత్య చేసినందుకుగాను గుర్మీత్‌పై కేసు నమోదు అయ్యింది. తీర్పు నేపథ్యంలో పంచకుల, హరియాణా ప్రాంతాల్లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ కేసు విచారణకు దోషులుగా తేలిన ముగ్గురు వ్యక్తులు న్యాయస్థానానికి హాజరయ్యారు. కాగా గుర్మీత్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యాడు. ప్రస్తుతం డేరాబాబా అంతకు ముందు కేసులో విధించిన 20ఏళ్ల జైలు శిక్ష రోహ్‌తక్‌లోని సునారియా జైలులో అనుభవిస్తున్నారు. తీర్పురావడంతో హర్యానాలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆగస్టు 2017లో డేరాబాబా నేరస్థుడని కోర్టు తీర్పు చెప్పడంతో పంజాబ్, హర్యానాలో పలుచోట్ల హింస చెలరేగింది. పంచకులలో పెద్దఎత్తున అల్లర్లు చోటు చేసుకొని 40మంది ప్రాణాలుకోల్పోయిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో పంచకులతో పాటు పలుప్రాంతాల్లో శుక్రవారం గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

అసలు కేసు పూర్వాపరాలు...
డేరా ఆశ్రమంలో గుర్మీత్ చేస్తున్న అకృత్యాలను 'పూరా సచ్' వార్తాపత్రికకు చెందిన జర్నలిస్ట్ రాంచందర్ ఛత్రపతి వెలుగులోకి తీసుకొచ్చాడు. సిర్సాలోని డేరా సచ్చా సైద హెడ్ క్వార్టర్లలో మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను రామచంద్ర బయిటపెట్టాడు. ఆశ్రమానికి వచ్చిన మహిళలను లైంగికంగా వేధిస్తూ వారిపై అత్యాచారాలకు ఒడిగడుతున్నట్లు ఛత్రపతి వార్తలు రాసుకొచ్చారు.
డేరాబాబా ఆశ్రమంలో అమ్మాయిలను ఎలా లోబర్చుకొని వారిని లైంగికంగా వేధించి ఆపై డేరాబాబా అత్యాచారం చేసేవాడో తను పూసగుచ్చినట్లు పత్రిక 'పూరా సచ్' ద్వారా వెలుగులోకి తీసుకొచ్చాడు. డేరాబాబా అరాచకాలపై ఎన్నో కథనాలు వచ్చాయి. దీంతో డేరాబాబా మనుషులు అక్టోబర్ 24, 2002న ఛత్రపతిని ఆయన ఇంట్లోనే దారుణంగా కాల్చారు.
మూడువారాల పాటు చికిత్స పొందిన అనంతరం ఛత్రపతి మృతిచెందాడు. ఈకేసులో ప్రధాన నిందితుడిగా గుర్మీత్‌తో పాటు ఆయన అనుచరులు కుల్దీప్ సింగ్, నిర్మల్ సింగ్ ఉన్నారు. సిబిఐ చార్జ్ షీటు ప్రకారం డేరా మేనేజర్ కృష్ణలాల్ డేరాబాబాకు చెందిన లైసెన్స్ రివాల్వర్, వాకీటాకీలను ఇద్దరి షూటర్లకు ఇచ్చినట్లు ఉంది. కుల్దీప్ సింగ్, నిర్మల్‌సింగ్ అనే వ్యక్తులకు ఇచ్చి ఛత్రపతిని చంపాల్సిందిగా పురమాయించినట్లు సిబిఐ చార్జ్‌షీటులో పేరొంది. కృషన్‌లాల్‌కు చెందిన రివాల్వర్‌తో కుల్దీప్, నిర్మల్....జర్నలిస్టును హత్య చేశారు. 2003లో వీరందిరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణను 2006లో సిబిఐ చేతికి అప్పగించారు. అప్పటినుంచి కొనసాగిన ఈ కేసు విచారణలో శుక్రవారం తుది తీర్పు వెలువడింది. ఈ కేసు విచారించిన న్యాయస్థానం గుర్మీత్‌తో పాటు కుల్దీప్, నిర్మల్, కృషన్‌ను దోషులుగా తేల్చింది.

పెట్టుబడులు

≫ అన్ని రా ష్ట్రాలకు చెందిన ప్రభుత్వాలు ఆశ్చర్యాన్ని వ్యక్తంచేస్తున్నారు. సోలార్, ఐటి, విద్యారంగం, వాణిజ్య, పారిశ్రామిక, ఇతర రంగాల్లో దేశంలోనే దూసుకెళుతున్న అదాని గ్రూప్‌లు ఏపిలో ఏకంగా రూ.70వేల కోట్లు పెట్టుబడులు పెట్టి డేటాసెంటర్‌ను నెలకొల్పుతున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రభుత్వ ప్రతినిధులు, ఇతర రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్రాల్లో అదాని గ్రూప్‌లు నెలకొల్పాలని గౌతంఅదానీని కోరినా ఏపినే ఐటి, పరిశ్రమలకు అనువైన ప్రాంతాలుగా గుర్తించి అదాని గ్రూప్ అధినేత ప్రత్యేక విమానంలో శుక్రవారం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న ఐటి మంత్రి లోకేష్ ఆయనకు సాదర స్వాగతం పలికి నేరుగా ఉండవల్లి నివాసానికి తీసుకొచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అదానికి అమరావతిలో నిర్మిస్తున్న కార్యాలయాల వివరాలు, నూతన రాజధాని భవనాలు, హైకోర్టు నిర్మాణం ఐకాన్ భవనాలు, ఐదు టవర్ల ఏర్పాటుపై వివరిస్తూ వైజాగ్‌లో ఇప్పటివరకు నెలకొన్న కంపెనీలు, పరిశ్రమలపై వివరించారు. దీంతో గౌతం అదాని ముందుగానే ఊహించుకున్న విధంగా రూ.70వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయులను కుదుర్చుకొని రాష్ట్ర ఐటి కార్యదర్శి కె.విజయానంద్ సమక్షంలో ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ తరహాలో భారీ కంపెనీలకు చెందిన అదాని గ్రూప్‌లు ఏపిలో నెలకొల్పడంపై మేధావులంతా లోకేష్ కృషిని అభినందించారు.

పింఛన్ల పెంపు

≫ రాష్ట్ర సంక్షేమ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించనుంది. ఇప్పటికే ఎన్‌టిఆర్ భరోసా దేశంలోనే పెద్ద సంక్షేమ పథకంగా రికార్డు సృష్టించింది. ఏ రాష్ట్రంలోనూ లేని రీతిలో 54 లక్షల మందికి జీవనభృతి అందిస్తోంది. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రు.24,618 కోట్లను ఖర్చు చేసింది. జన్మభూమి ఆరవ విడతలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్తగా మరో 3,50,000 మందికి పెన్షన్ మంజూరు చేయాలని నిర్ణయించింది. తాజాగా పెంచిన అదనపు పెన్షన్‌ను ఫిబ్రవరి నెల కొత్త పెన్షన్‌తో కలిపి చెల్లిస్తారు. మొత్తం 24,22,444 మంది వృద్ధులు, 20,13,808 మంది వితంతువులు, 6,41,820 మంది దివ్యాంగులు, 6,41,820 మంది చేనేత కార్మికులు, 28,011 మంది కల్లుగీత కార్మికులు, 32,979మంది హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు, 1665 మంది ట్రాన్స్‌జెండర్లు, 45,358 మంది మత్స్యకారులు, 1,12,471మంది ఒంటరి మహిళలు, 8,044మంది డయాలసిస్ వ్యాధిగ్రస్తులు వెరసి 54లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ అందజేస్తోంది.

ప్రాణాలు తీసిన కోడిపందాలు

పోలీసుల దాడితో బోరుబావిలో పడి ఇరువురు మృతి

విజయవాడ, జనవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి: పోలీసుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ పందాల నిర్వహణకు అనుమతులు వున్నాయంటూ ప్రచారం చేసి అర్ధరాత్రి వేళ ఫ్లడ్‌లైట్ల వెలుగులో నిర్వహిస్తున్న కోడిపందాలు తిలకించడానికి వెళ్లిన ఇరువురు వ్యక్తులను పోలీసులు వెంబడించడంతో తమ ప్రాణాలను కోల్పోయిన విషాధ సంఘటన కృష్ణా జిల్లాలో తీవ్ర సంచలనం రేకెత్తించింది. గత కొన్నేళ్ళుగా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని చిత్తపూరు, జనార్ధనవరం గ్రామాల్లో భారీ ఎత్తున పోలీసుల అనాధికార అనుమతులతో కోడిపందాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో కొందరు నిర్వాహకులు తమకు పోలీసుల అనుమతులు వున్నాయంటూ విస్తృతంగా ప్రచారం నిర్వహించి సంక్రాంతికి ముందే కోడి పందాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. చాట్రాయి మండలానికి చెందిన చిట్టూరి శ్రీనివాసరావు (20), విసన్నపేట మండలం కొండపర్వ గ్రామానికి చెందిన కుక్కల చెన్నకేశరావు (26)లు కోడిపందాలు తిలకించేందుకు వెళ్లారు. అయితే చిత్తపూరులో కోడిపందాలు జరుగుతున్నాయనే సమాచారం అందుకున్న పోలీసులు చాట్రాయి ఎస్ఐ షబ్బీర్ అహ్మద్ ఆధ్వర్యంలో సిబ్బంది ఆకస్మిక దాడులు జరిపారు. ఈ తరుణంలో అక్కడున్న వారంతా చెల్లాచెదురుగా ఉరుకులు పరుగులు పెట్టారు. చిట్టూరి శ్రీనివాసరావు, కుక్కల చెన్నకేశరావులు పరుగులు తీస్తూసమీపంలో వున్న బోరు బావిలో పడి పోయారు. వారి ఆర్తనాధాలు ఎవరికీ తెలియకపోవడంతో ప్రాణాలు కాపాడుకోవడానికి వారు చేసిన ప్రయత్నం విఫలమైంది.

భారీ బ్రిడ్జి

≫ ఐకానిక్ వంతెన నిర్మాణం జరగనుంది. పైలాన్ ఎత్తు 170 మీటర్లుంటుంది. ఈ వంతెన కింది భాగంలో జల రవాణాకు వీలుగా నిర్మాణాలు చేపట్టనున్నారు. కృష్ణానదిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్మించబోయే ఈ ఐకానిక్ వంతెన నిర్మాణం ద్వారా బహుళ ప్రయోజనాలు సమకూరనున్నాయి. రాజధాని అమరావతి నుండి హైదరాబాద్, జగదల్‌పూర్ తదితర ప్రాంతాలకు చక్కటి అనుసంధానం కలగనుంది. అంతేకాకుండా ప్రయాణదూరం 40 కిమీ తగ్గుతుంది. ప్రయాణసమయం రెండు గంటలు ఆదాఅవుతుంది. దీనిద్వారా విజయవాడపై వున్న ట్రాఫిక్ తీవ్రత తగ్గనుంది. అమరావతిలోని స్టార్టప్ ఏరియాతో పాటు ఏపి సచివాలయాన్ని ఈ ఐకానిక్ బ్రిడ్జ్ అనుసంధానం చేస్తుంది. ఐకానిక్ బ్రిడ్జ్ ఇన్లాండ్ వాటర్ వేస్ సంస్థ ద్వారా అనుమతులు పొందింది. రాబోయే రెండేళ్ళల్లో ఐకానిక్ బ్రిడ్జ్‌ను నిర్మిస్తారు. బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన యంత్ర సామాగ్రిని జాకబ్ బార్జ్‌లపై భారీవాహనాల ద్వారా చేరవేయనున్నారు. దేశంలోనే అతిపెద్ద పైలాన్ కలిగివుండేలా ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణం జరగనుంది. ఈ బ్రిడ్జ్ నిర్మాణాన్ని ఎల్అండ్‌టి సంస్థ చేపట్టనుంది.

బదలీలకు శ్రీకారం

≫ ఎంపికైన ఉపాధ్యాయులు ఎప్పిటికైనా 610జీవోతో తమసొంత ప్రాంతాలకు వెళతారని నమ్మకంతో ఉపాధ్యాయ ఉదో ్యగాలలో చేరారు. రాష్ట్ర విభజనతో 610జీవో బదిలీలకు అనుమతించదు. ఇరు రాష్ట్ర ప్రభుత్వాలకు బదిలీలపై దరఖాస్తు చేసుకొని సుదీర్ఘ పోరాటం చేసి ఉపాధ్యాయులు, కొంతమంది న్యాయస్థానాలను ఆశ్రయించుకొన్న విభజన చట్టంలో ఉన్న నిబంధనల మేరకే బదిలీలు చేయాల్సి ఉంటుంది. ఇరు రాష్ట్రాలకు చెందిన విభజన చట్టంతో పరిశీలించే కమిటీలు పరస్పరం సంప్రదింపులు, ఇరువురు ప్రభుత్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, జిఏడిల కసరత్తు అనంతరం బదిలీలు ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈనేపథ్యంలో ఆం ధ్రప్రదేశ్‌నుంచి 20మంది తెలంగాణాకు, తెలంగాణ నుంచి 17మంది ఆంధ్రాకు బదిలీపై సంబంధిత ప్రభుత్వాల ఉత్తర్వులు జారీచేశారు. అదే తరహాలో రెండు రాష్ట్రాల్లో ఇంకా 200మందిపైబడి బదిలీల కోసం నిరీక్షిస్తున్నారు. అలాగే రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు డిఎస్సీలు నిర్వహించడం పరీక్షల ముందే ఖాళీలను ప్రకటించి ఆమేరకు ఉపాధ్యాయుల ఎంపిక చేస్తున్నారు.
మధ్యలో ఇరురాష్ట్రాలకు చెందిన ఉపాధ్యాయుల బదిలీలతో సంబంధిత రాష్ట్రాలకు ఉపాధ్యాయులు వస్తుండడంతో ఆ ఉపాధ్యాయుల భర్తీ విషయంలో రెండు రాష్ట్రాలకు తలనొప్పిగా మారింది. అంతేకాకుండా విద్యార్థుల ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం, మిగిలిపోయిన ఉపాధ్యాయులనే డిఈఓ పూలింగ్ కింద కొంతమందిని, వర్క్ సర్దుబాటు కింద మరికొంతమందిని, ప్రభుత్వ నిబంధనల మేరకు జీతాలు చెల్లించే విధానంలో కూడా అడ్డగోలుగా ఉపాధ్యాయులు పనిచేసే చోటుకాకుండా ఇతర ప్రాంతాల్లో జీతాలు చెల్లిస్తున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న ఉపాధ్యాయుల నియమకాలు, పాఠశాలల నిర్వహణ, తాజాగా అంతర్‌రాష్ట్రాల ఉపాధ్యాయుల బదిలీలతో సంబంధిత అధికారులు తలలు పట్టుకొంటున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరుమాసాలు గడిచినా ఇంతవరకు ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకాలు, సర్దుబాటు, అంతర్ రాష్ట్రాల ఉపాధ్యాయుల బదిలీలతో రెండు రాష్ట్రాల్లో విద్యార్థుల భవితం గాలిలో దీపంగా మారి ప్రైవేట్ విద్యా సంస్థలకు అధికారులే ఊతమిస్తున్నట్లుగా పరిస్థితులు తయారైయ్యాయి.

కోర్టుకు హాజరు

≫ దాఖలు చేసిన పిటీషన్‌పై లిఖితపూర్వకంగా వ్రాసి ఇచ్చాడు. తదుపరి కస్టడీ పిటీషన్ కాపీని నిందితుడైన శ్రీనివాస్‌కు అందచేశారు. అనంతరం కేసులో నిందితుడైన శ్రీనివాస్‌ను తదుపరి దర్యాప్తు నిమిత్తం 7 రోజుల పాటు ఎన్ఐఎ అధికారుల కస్టడీకిస్తూ మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. నిందితుడైన శ్రీనివాస్‌పై థర్డ్ డిగ్రీ పద్దతులు అవలంభించరాదని, విధిగా అతనికి 3 రోజులకొకసారి వైద్య పరీక్షలను నిర్వహించాలని, అతను కోరితే న్యాయవాది సమక్షంలో విచారించాలని తదితర షరతులను విధిస్తూ న్యాయమూర్తి తన ఉత్తర్వులలో స్పష్టంగా పేర్కొన్నారు. కేసును ఈ నెల 25కు వాయిదా వేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు నిందితుడు శ్రీనివాస్‌ను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. శ్రీనివాస్‌ను కస్టడీ నిమిత్తం ఎన్ఐఎ అధికారులకిస్తే ఈ కేసు పలు కీలకమలుపులు తిరుగుతుందని, ఎన్ఐఏ అధికారుల విచారణలో ఈ కేసులో తెర వెనుక ఉన్న పెద్ద తలకాయలు బయటపడతాయని పలువురు న్యాయవాదులు వ్యాఖ్యానించుకుంటున్నారు.

అడకత్తెరలో సిబిఐ

≫ నమోదుచేసారు. ఈకేసునుంచి తప్పించేందుకు తాను లంచం ఇచ్చినట్లు సతీష్ సానా వెల్లడించాడు. అయితే సతీష్‌బాబు ఆస్తానాపై అవినీతి, దౌర్జన్యం, తీవ్రస్థాయి అవకతవకలు వైఖరి ఉందని ఆరోపణలుచేసిన సంగతి తెలిసిందే. ఓవైపు ఆస్తానాపై పదివారాల్లోపు కేసు దర్యాప్తునుపూర్తిచేయాలని హైకోర్టు ఆదేశించడం, డైరెక్టర్‌గా అలోక్‌వర్మ కొత్త కొలువులోచేరేందుకు విముఖత తెలిపి రాజీనామా లేఖను పంపించడం వంటి పరిణామాలు ఇపుడు తాత్కాలిక డైరెక్టర్‌గా సిబిఐలో చేరిన ఎంఎన్ రావుకు సంక్లిష్టపరిస్థితులు ఎదురవుతున్నాయి. అలోక్‌వర్మ జారీచేసిన బదిలీ ఉత్తర్వులను ఆయన రద్దుచేసారు. అవాస్తవాలు, నమ్మశక్యంకాని నిరాధారమైన ఆరోపణలు చేసినందున ఆయన్నుబదిలీచేయాల్సి వచ్చిందని తెలిపింది. అంతేకాకుండా ఆస్తానా చేసిన ఆరోపణలపై సివిసి నివేదికలో వర్మపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని విశ్వసిస్తున్నట్లు సెలక్షన్ కమిటీ అభిప్రాయపడింది.
దీనితో ఆయన్ను వెంటనే బదిలీచేస్తున్నట్లు వెల్లడించింది. అయితే వర్మ కొత్త కొలువులో చేరేందుకు విముఖత వ్యక్తంచేసారు. అంతేకాకుండా తనకు సివిసి రికార్డుచేసిన వివరాలపై వివరణ ఇచ్చేందుకుసైతం అవకాశం ఇవ్వలేదని, ఒకనిర్ణయానికి వచ్చేముందు తన వాదన వినాల్సి ఉండగా అలా చేయలేదని అన్నారు. సహజన్యాయ సూత్రాలకు గండిపడిందని, మొత్తం విధివిధానాలనే మార్చారని పేర్కొన్నారు. ముందురోజు తీసుకున్న నిర్ణయాలు తన పనితీరుపై ఎంతమాత్రం ప్రభావంచూపించబోవని, సివిసి సాయంతో సిబిఐ వంటి అత్యున్నతస్థాయి దర్యాప్తుసంస్థను ప్రభుత్వం ఎలా పరిగణిస్తున్నదో అవగతం అవుతుందని వెల్లడించారు. తాను2017 జులై 31వ తేదీ నియామకం జరిగిందని, తనకు 2019 జులై 31వ తేదీవరకూ పదవీకాలం ఉందని, అంతేకాకుండా డిజిఫైపర్‌సర్వీస్, విభాగానికి అవసరమైన వయసు సైతం దాటిందని ఈరోజునుంచే తనుక సూపరాన్యుయేషన్ అమలవుతుందని వర్మ డిఒపిటి కార్యదర్శికిరాసిన రాజీనామాలేఖలో వివరించారు. అధికారుల వివరాలప్రకారం వర్మపై సివిసి పివేదికలో ఎనిమిది ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలనివేదికను ప్యానెల్‌ముందు ప్రస్తావనకు తెచ్చారు.
మాంసం వ్యాపారి మోయిన్‌ఖురేషి, ఐఆర్‌సిటిసి కుంభకోణం దర్యాప్తులకు సంబంధించిన ఆరోపణలున్నట్లు సెలక్షన్‌కమిటీ అభిప్రాయ పడింది. స్పెషల్ డైరెక్టర్ రాకేష్ ఆస్తానాతో నెలకొన్న విభేదాలు కారణంగా ఒకరిపై ఒకరు సివిసికి పరస్పర అవినీతి ఆరోపణలు చేసుకున్నారు. పోలీస్ శాఖాపరంగా తనకు మంచి రికార్డు ఉందని అండమాన్, నికోబార్ దీవులు, పుదుచ్చేరి, మిజోరమ్, ఢిల్లీ శాఖల్లో పనిచేసానని, ఢిల్లీ జైళ్ల లో కూడా పనిచేసి అనంతరం సిబిఐకి వచ్చానన్నారు. సిబిఐకి తన పదవీకాలాన్ని ముందుగానే నిర్ణయించి నియమించారని, పైగా డిజిఫైర్, హోంగార్డుల విబాగానికి తనకు సూపరాన్యుయేషన్ వయసు దాటిపోయానని అందువల్ల తాను ఆపదవికి రావడంలేదని స్పష్టంచేసారు. మరోపక్క ఆస్తానా గడచిన ఆగస్టులో కేబినెట్ కార్యదర్శికి అలోక్‌వర్మపైనే గడచినఒక ఫిర్యాదును చేసారు. ఈపరిణామాల నేపథ్యంలో సిబిఐకి కొత్త డైరెక్టర్‌వ చ్చేంతవరకూ ప్రస్తుత తాత్కాలిక డైరెక్టర్‌గా ఎంనాగేశ్వరరావు మళ్లీ తెరపైకి వచ్చారు. ఇదిలా ఉంటే ఆస్తానాపై నమోదయిన కేసును సిబిఐలో ఎవరు దర్యాప్తుచేస్తారని సమాజ్‌వాదిపార్టీఅధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ప్రశ్నిం చారు. అత్యున్నతదర్యాప్తు సంస్థలోనే అవినీతిపై అంతర్యుద్ధం జరిగిన క్రమంలో ఇపుడు కోర్టు ఆదేశించినా ఆకేసును ఎవరు దర్యాప్తుచేస్తారని ప్రశ్నించారు.

ప్రమాదకరంగా పెరుగుతున్న కాలుష్యం

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త: కాలుష్య కాసారాలుగా మారిపోతూ మానవాళికి ముప్పుగా పరిణమిస్తున్న పలు ప్రాంతాల్లో కాలుష్యాన్ని తగ్గించి, మానవ జీవితాలను కాపాడేందుకుగాను కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం(ఎన్.సి.ఎ.పి)' ప్రారరంభించింది. 2019 నుంచి అయిదేళ్లపాటు ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రోజురోజుకూ దిగజారిపోతున్న వాయు స్వచ్ఛతను కాపాడేందుకు ఇప్పటివరకు అమలు చేసిన అనేకరకాల చర్యలు ఎలాంటి సత్ఫలితాల నివ్వలేకపోయాయి. పరిశ్రమలు, వాహనాలు, అడవుల నరికివేత, పోడు వ్యవసాయం, భూమి కోత, తదితర అనేక కారణాల వల్ల నానాటికి పెరిగిపోతున్న కాలుష్యం మన జీవితాలనే ప్రశ్నార్థకంగా మార్చుతున్న సంగతి తెలిసిందే. అభివృద్ధి పేరుతో పచ్చదనంపై గొడ్డలివేటు పడుతూ ఉండటం ఆందోళనకరంగా మారింది. పోడు వ్యవసాయం, భూములఆక్రమణలు వంటి కారణాలతో అడవుల వినాశనం విపరీతంగా పెరిగిపోతోంది. ఈ పరిస్థితులు పర్యావరణా నికి హాని చేస్తూ మానవాళి మనుగడకు పెనుముప్పుగా పరిణమించాయి. భూమిపై కేవలం 3 శాతం విస్తీర్ణంలోనే ఉన్న నగరాలు 82శాతం జిడిపితో 78శాతం కార్బన్ ఉద్గారాలను విడుదల చేస్తున్నాయని నిపుణులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల దేశంలో వాయు కాలుష్యం పరిమాణంపై జరిపిన అధ్యయనం ఆందోళనకర వాస్తవాలను కళ్లకుకట్టింది. దేశంలో 'స్మార్ట్‌సిటీ'లుగా గుర్తించిన 102 ప్రాంతాల్లోనూ వాయు కాలుష్యం తీవ్రంగా పెరిగిపోయినట్లు సర్వే నివేదికలు వెల్లడించాయి. ప్రధానంగా మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో ఇలంటి ప్రాంతాల సంఖ్య అధికంగా ఉంది. ఈ ప్రాంతాల్లో మన రెండు తెలుగురాష్ట్రాల పరిధిలోని 8ప్రాంతాలు కూడా ఉన్నాయి. తెలంగాణలోని హైదరాబాదు, నల్గొండ, పటాన్‌చెరు ప్రాంతాలతోపాటు, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, విజయవాడ, విశాఖపట్టణం కర్నూలు, నెల్లూరు ప్రాంతాల్లో కాలుష్యం పరిమితిని మించి ఉన్నట్లు గుర్తించారు.

వారం - వర్జ్యం

12-1-2019 శనివారం
శ్రీ విళంబినామ సంవత్సరం, దక్షిణాయణం,
పుష్యమాసం, శుక్లపక్షం, కార్తె పూర్వాషాఢ
షష్ఠి రా. 10.05
పూర్వాభాద్ర ఉ. 8.44
వ. రా. 7.15-9.02వ
రా. ఉ. 9.00-10.30
యమ మ. 1.30-3.00

వార్తాఫలం

మేషం: నూతన వస్తుప్రాప్తి. సంఘములో కలయిక పరువు మర్యాదతో సంచారములు చేస్తారు.

వృషభం: రాజకీయ నాయకులు నిందలు పొందుతారు. వృత్తులందు అధిక ధనలాభాలు కలుగుతాయి.

మిథునం: ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా నుండును. ధైర్యసాహసాలతో ముందుకు పోతారు.

కర్కాటకం: నూతన వస్తుప్రాప్తి. సంఘంలో పరువు, మర్యాదలతో సంచారములు చేస్తారు.

సింహం: కుటుంబంలో కలహాలు పెరుగుతాయి. వ్యవహారములందు అపజయం చవిచూస్తారు.

కన్య: నూతన వస్తుప్రాప్తి. సంఘములో పరువు మర్యాదలతో సంచారములు చేస్తారు.

తుల: కొత్త వస్త్రములు, బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఆర్థిక లాభాలు అధికం.

వృశ్చికం: నూతక వస్తుప్రాప్తి. సంఘములో కలయిక. పరువు మర్యాదలతో సంచారములు చేస్తారు.

ధనస్సు: కొత్త వస్త్రములు బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఆర్థిక లాభాలు అధికం.

మకరం: నూతన వస్తుప్రాప్తి, సంఘములో కలయిక పరువు మర్యాదలతో సంచారములు చేస్తారు.

కుంభం: కొత్త వస్త్రములు, బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఆర్థిక లాభాలు అధికం.

మీనం: పెద్దల వల్ల ముఖ్య ప్రయోజనాలను సాధిస్తారు. ధనాభివృద్ధి కలుగును.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

కడప జిల్లాలో జగన్‌కు ఘనస్వాగతం



శుక్రవారం కుక్కలదొడ్డి వద్ద జగన్‌కు స్వాగతం పలుకుతున్న ప్రజలు

- 3 నెలలు ఆగండి, మన ప్రభుత్వం వస్తుంది: జగన్

పెద్దదర్గాలో ప్రత్యేక ప్రార్థనలు,ఇడుపులపాయలో బస

కడప, జనవరి 11ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డికి కడప జిల్లాలో జనం ఘనస్వాగతం పలికారు. ఉదయం తిరుమల నుంచి జిల్లా సరిహద్దు అయిన కుక్కలదొడ్డి వద్ద ఉదయం 9 గంటలకు జగన్‌మోహన్‌రెడ్డి రావడం జరిగింది. రైల్వేకోడూరు శాసన సభ్యుడు కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ స్వాగతం పలికారు. అక్కడి నుంచి వందలాది వాహనాలతో జగన్ కాన్వాయి బయల్దేరింది. ప్రతి గ్రామంలో జగన్ కాన్వాయిని అడ్డగించి హారతులు పట్టి స్వాగతం పలికారు. రైల్వేకోడూరు పట్టణంలో భారీ సంఖ్యలో జనం రావడంతో ట్రాఫిక్ సుమారు గంటసేపు అంతరాయం ఏర్పడింది. అక్కడి నుంచి అనంతరాజుపేటలోనే అగ్రికల్చర్ యూనివర్సిటీ వద్దకు రాగానే విద్యార్థులు జగన్‌మోహన్‌రెడ్డి వద్దకు చేరుకొని తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. విద్యార్థుల సమస్యలకు స్పందించిన జగన్‌మోహన్‌రెడ్డి మూడు నెలలు ఆగండి మన ప్రభుత్వం వస్తోంది. మీ సమస్యలను పరిష్కరించడమే కాకుండా ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థి సమస్యలపై స్పందించడంతో విద్యార్థులు ఒకసారిగా తబ్బిబ్బై కన్నీరు కార్చారు. వారిని ఓదారుస్తూ జగన్ ముందుకు కదిలారు. ఓబులవారిపల్లె మండలం మంగంపేట, కొర్లకుంట, ముక్కావారిపల్లి, చిన్నఓరంపాడు క్రాస్ వద్ద ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ప్రతిచోట జగన్‌మోహన్‌రెడ్డి నిలబడుతూ అందరిని పలకరిస్తూ ముందుకు సాగారు. రాజంపేట నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఘనస్వాగతం పలికారు. రాజంపేట పట్టణమంతా ఒక సారిగా జనసమూహంతో నిండిపోయింది. జగన్‌మోహన్‌రెడ్డి రాకతో ఎటుచూసిన పట్టణమంతా జనాభే కనిపించారు. వేలాది మంది అభిమానులు బైక్‌లతో, వాహనాలతో ఆయన స్వాగతం పలుకుతూ ఆయన వెంట రావడం జరిగింది. కడప నగరంలోనే జెఎంజె కాలేజి వద్దకు జగన్ రాగానే కమలాపురం, కడప, మైదుకూరు, ప్రొద్దుటూరు శాసన సభ్యులు రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, రఘురామిరెడ్డి, రవీంద్రనాథ రెడ్డి, అంజద్‌బాషా, పార్లమెంట్ అధ్యక్షులు మేయర్ సురేష్‌బాబులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి వందలాది మంది అభిమానులు బైక్ ర్యాలీలు నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు నగరంలోని అమీర్‌పీర్ దర్గాకు చేరుకున్నారు. దర్గాలో మతపెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సుమారు అరగంట సేపు ఆయన దర్గాలోనే గడిపారు. అక్కడి నుండి కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఇంటికి చేరుకున్నారు. రాత్రికి ఇడుపులపాయకు చేరనున్నారు.


ఎన్టీఆర్ కథానాయకుడు దర్శకుడు క్రిష్, హీరో బాలకృష్ణను సిఎం చంద్రబాబును కలిసిన దృశ్యం

ఎన్‌టిఆర్ చరిత్రను బాగా తెరకెక్కించారు

సిఎం చంద్రబాబు ప్రశంసలు

విజయవాడ, జనవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్‌టిఆర్ జీవిత చరిత్రను బాగా తెరకెక్కించారంటూ సిఎం చంద్రబాబు నాయుడు ప్రశంసలందించారు. శుక్రవారం సిఎంను మర్యాద పూర్వకంగా కలిసిన చిత్ర కథానాయకుడు బాలకృష్ణ, దర్శకులు క్రిష్‌లకు సిఎం ప్రశంసలందించారు. ఎన్‌టిఆర్ కథానాయకుడు సినిమాలో అద్భుతంగా నటించారంటూ బాలకృష్ణను సిఎం అభినందించారు

20 లోపు టిడిపితో పొత్తుపై క్లారిటీ

ఎపి శ్రేయస్సు కోరి పార్లమెంటుకు ప్రాంతీయ పార్టీలు

పోటీ చేయొద్దు: పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి


శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రఘువీరారెడ్డి

హిందూపురం, జనవరి 11 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ సహా దేశంలో ఏ రాష్ట్రాల్లో ఏ పార్టీతో కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకోవాలన్న అంశంపై ఈనెల 20వ తేదీలోపు తమ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో జాతీయ స్థాయి కాంగ్రెస్ పార్టీ సదస్సులో పాల్గొని ఆయన నేరుగా అనంతపురం జిల్లా హిందూపురానికి శుక్రవారం వచ్చారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు. టిడిపితో పొత్తు అంశాన్ని మీ పార్టీలోని కొందరు నాయకులు వ్యతిరేకిస్తున్నారు కదా అని ప్రభాతవార్త ప్రశ్నించగా ఈ అంశాలన్నీ అధిష్టానికే ఇప్పటికే వివరించామని నిర్ణయం వారే తీసుకుంటారన్నారు. ముఖ్యంగా రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు టిడిపి, వైసిపి, జనసేన పార్లమెంటు స్థానాలకు పోటీ చేయరాదని ఎందుకంటే ఎపి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక హోదా, విభజన హామీలన్నీ నెరవేరుస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎంపి స్థానాలకు ఒంటరిగా పోటీ చేసి 25 స్థానాలు గెలవడం వల్ల కేంద్రంలో యుపిఎ సర్కారు వచ్చేందుకు సహకరించినట్లు అవుతుందని అన్నారు. ఈ పార్టీలకు ఇది తన విజ్ఞప్తి అని పరిశీలించాలని కోరారు. ఎపికి హోదా ఇచ్చే పార్టీ, వ్యతిరేకించే పార్టీ మధ్యే ఎన్నికలు ఉంటాయని ప్రజల్లో ఇదే నినాదం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కోటా సత్యం, హిందూపురం ఇన్‌ఛార్జి బాలాజీమనోహార్, నాయకులు ఆదిమూర్తి, అబ్దుల్లా, శైవలి రాజు, నాగేంద్ర, యూనుస్, హరిత, రాధ, చిలమత్తూరు నాగరాజు, జమిల్, జబీ, రహమత్, మొదలగు వారు పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలోని వివేకానంద మిలినీయం స్కూల్‌లో జరిగిన సంక్రాంతి సంబరల్లో రఘువీరా గోళికాయలు, కర్రాబిళ్ల, బొంగరం ఆటలు ఉత్సాహంగా ఆడారు.

అధికార నిఘా ఉన్నా వెనక్కితగ్గని నిర్వాహకులు

- కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవంటున్న ఎస్పీ

- పశ్చిమలో 450 మందిపై బైండోవర్ కేసులు

- 26 బరులు ధ్వంసం, 48 కమిటీలు ఏర్పాటు


శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ ఎం.రవిప్రకాష్


ప్రభాతవార్త-ఏలూరు: పశ్చిమగోదావరి జిల్లాలో కోడి పందాల నిర్వహణను అడ్డుకునేందుకు పోలీసు శాఖ సర్వశక్తులు ఒడ్డుతుంది. ఒకవైపు ఎలాగైనా కోడిపందాలు నిర్వహించి తీరుతామని ప్రజాప్రతినిధులు వారి ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంటే మరోవైపు వాటిని నిలుపుదల చేసేలా పోలీసు శాఖ తీవ్ర కృషి చేస్తుంది. జిల్లాలో కోడి పందాల నివారణకు అధికార నిఘా ఏర్పాటు చేసినప్పటికీ నిర్వాహకులు మాత్రం వెనక్కి తగ్గడం లేదు. పోలీసు శాఖ ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రజాప్రతినిధుల అండదండలతో జిల్లాలో యధేశ్చగా కోడిపందాల నిర్వహణకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం పోలీసుల నిఘా అధికంగా వుండటంతో కొంత వెనక్కు తగ్గినప్పటికీ 13వ తేదీ నుండి జిల్లాలో భారీ ఎత్తున కోడి పందాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గుట్టుచప్పుడు కాకుండా ప్రతీ ఏడాది కోడిపందాలకు హాజరయ్యే బడా పారిశ్రామికవేత్తలకు, వ్యాపారులకు, విఐపిలతో ఫోన్‌లో నిర్వాహకులు సంభాషణలు జరుపుతూ బరులు ఎక్కడెక్కడ సిద్ధం చేస్తున్నారనేది సమాచారం అందిస్తున్నారు. ప్రధానంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో నేరుగా ఎమ్మెల్యేల కనుసన్నలలోనే కోడి పందాలు జరుగుతుండటంతో అధికారులు సైతం మిన్నకుండిపోయే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కోడి పందాలు నిర్వహించకూడదని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ప్రజాప్రతినిధుల అభయహస్తంతో నిర్వాహకులు తమ ఏర్పాట్లలో పూర్తిగా నిమగ్నమయ్యారు. ఇప్పటికే జిల్లాలో గత 15 రోజుల నుండే అనేక ప్రాంతాల్లో కోడి పందాలు జరుగుతుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో కోడి పందాల నిర్వహణపై శుక్రవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసిన విలేకరులతో పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ మాట్లాడారు. ప్రజలకు రక్షణ కల్పించడం కోసమే పోలీసులున్నారని అన్నారు. ఈ ఏడాది సాంప్రదాయం ముసుగులో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా కోడి పందాలు నిర్వహించాలని చూస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఇప్పటికే 450 మందిని కోడి కాళ్ళకు కత్తులు కట్టే వారు, కోడి కత్తులు తయారు చేసే వారిని బైండోవర్ చేసుకున్నామన్నారు. అలాగే జిల్లాలో ఇప్పటి వరకు 26 కోడి పందాలు నిర్వహించే బరులను గుర్తించి ధ్వంసం చేశామన్నారు. జిల్లాలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడిపందాలు నివారణకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. సంక్రాంతి సంబరాలను సాంప్రదాయ పద్ధతిలో మంచి వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కోడి పందాలు నిర్వహించడం, గుండాట, పేకాట, కోతాట వంటివి చట్టరీత్యా నేరమన్నారు. ఇప్పటికే జిల్లాలో సెక్షన్ 30 యాక్టు అమలులో వుందన్నారు. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను జిల్లాలో అమలు చేస్తామన్నారు. జిల్లాలో కోడి పందాల నివారణ కోసం ఇప్పటికే మండలానికి ఒకటి చొప్పున 48 జాయింట్ ఇన్‌స్పెక్షన్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీలో తహశీల్దార్, ఎస్‌ఐలతో పాటు రెవెన్యూ, పోలీసు సిబ్బంది వుంటారన్నారు. ఈ కమిటీలు జిల్లాలో ఎక్కడెక్కడ కోడి పందాలు నిర్వహణకు ఏర్పాట్లు చేశారో వాటిని గుర్తించి అడ్డుకోవాల్సి వుంటుందన్నారు. అదే విధంగా కోడి పందాల నిర్వహణకు స్థలం, పొలం ఇచ్చే యాజమానులకు నోటీసులు కూడా జారీ చేస్తున్నామన్నారు. 9(1), 9(2) గ్యాంబిలింగ్ యాక్టు క్రింద జిల్లాలో ఇప్పటి వరకు 100 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు, జూదం, కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని వివిధ ప్రాంతాలకు వెళ్ళే వారు పోలీసు శాఖ ఏర్పాటు చేసిన లాక్ హౌస్ మానిటరింగ్ సిస్టంను వినియోగించుకోవాలని సూచించారు.

భార్యను దారుణంగా హతమార్చి ఆత్మహత్య చేసుకున్న భర్త

- అనంతపురం జిల్లాలో దారుణం

- ఊరికి 2 కిలోమీటర్ల దూరంలో చెట్టుకు ఊరివేసుకున్న వైనం

-అమ్మా నాన్నలేని అనాధలైన ఐదేళ్ల మూగ బాలుడు, ఏడాది చిన్నారి


ఆత్మహత్యకు పాల్పడిన మారెన్న, అనాథలైన మూగ బాలుడు వంశీ, చిన్నారి హేమాంజలి

ఉరవకొండ, జనవరి 11 ప్రభాతవార్త: ఎంతో అన్యోన్యంగా జీవనం సాగిస్తున్న వారి కాపురంలో అనుమానమనే పెనుభూతమై భార్యా భర్తలిద్దని బలిగొన్న దారుణఘటన అనంతపురం జిల్లా ఉరవకొండ మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకొంది. భార్య నడవడికపై అనుమానం పెంచుకున్న భర్త మద్యం వ్యసనానికి బానిసై తెల్లవారుజాము ఒకటిన్నర గంటల సమయంలో గొడవపడి భార్య బోయ విశాలాక్షి (26)ను అతి దారుణంగా కత్తితో విచక్షణారహితంగా నరికి హతమార్చిన అనంతరం భర్త మారెన్న (30) గ్రామానికి దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలోని పొలంలో చెట్టుకు ఉరివేసు కున్నాడు. ఉరవకొండ ప్రాంతంలో సంచలనం రేపిన ఈ ఘటనలో అభం శుభం తెలియని ఏదేళ్ల వయస్సుగల మూగ బాలుడు, ఏడాది వయస్సుగల చిన్నారిలు తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయి అనాథలుగా మిగలడం అందరినీ కలిచివేస్తోంది. ఘటనకు సంబంధించి గ్రామస్థులు, ఉరవకొండ సీఐ సయ్యద్ చిన్నగౌస్, ఎస్ఐ జి.సుధాకర్ యాదవ్‌ల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే... వ్యాసాపురం గ్రామానికి చెందిన మారెయ్య, దేవమ్మల కొడుకైనా బోయ మారెన్నకు అదే గ్రామానికి చెందిన వన్నూరప్ప, వెంకటలక్ష్మి కుమార్తె విశాలాక్షితో గత 7 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. తమకున్న 10 ఎకరాల భూమిలో పంటలు పండించుకొంటూ మొన్నటివరకుఎంతో అన్యోన్యంగా కాపురం చేసుకొంటున్న వారి కుటుంబాల్లో అనుమానమనే పెనుభూతం ప్రవేశించింది. దీంతో భర్త భార్యపై అనుమానం పెంచుకొని చీటికీ మాటికి గొడవ పడటం, మద్యానికి బానిసవ్వడంతో వారి కుటుంబంలో కలహాలు పెరిగిపోయాయి. కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడని భార్య పలు సందర్భాల్లో భర్తను నిలదీసేదని అయినా అతని నడవడికలో మార్పు రాలేదని సమాచారం. గత ఏడాది మార్చిలో మద్యం మత్తులో పురుగుల మందుతాగి రెండు సార్లు ఆత్మహత్యకు యత్నించిన మారెన్న ఒకసారి మంచినీటిని సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్‌ను గొడ్డలితో నరకడంతో ఆ సమయంలో గ్రామస్థుల అప్రమత్తతో అతను బయటపడగలిగాడని తెలిసింది. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున ఒకటిన్నర గంటల సమయంలో ఇంట్లోని లోపలి గదిలో తల్లిదండ్రులు మనవడు, మనమరాళ్లతో గాడ నిద్రలోవున్న సమయంలో వరండాలో నిద్రిస్తున్న భార్య విశాలాక్షితో గొడవపడిన భర్త మారెన్న ఆమెపై విరుచుకుపడి ముఖం, ఇతరత్రా శరీర భాగాలపై కత్తితో విచక్షణారహితంగా దాడిచేసి గాయపర్చడంతో ఆమె కుప్పకూలిపోయి మరణించడంతో అక్కడి నుండి వెళ్లిపోయాడు. రాత్రే గ్రామానికి దాదాపు 3 కిలోమీటర్ల దూరంలోని నెరమెట్ల లింగారెడ్డి అనే రైతుకు చెందిన పొలానికి చేరుకొని తనకు తానే కత్తితో శరీరాన్ని గాయపర్చుకొని చీకట్లోనే వేపచెట్టుకు చొక్కా, బనియన్లతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం పలు అనుమానాలు రేకెత్తించడంతో పాటు అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. భార్యను హత్యచేసి మారెన్న పరారయ్యాడని తొలుత అందరూ భావించగా ఆ తరువాత ఆత్మహత్య చేసుకున్నట్లు కొద్దిసేపటికే వెలుగుచూసింది. కాగా ఆ దంపతులిద్దరికీ ఐదేళ్ల వయస్సుగల వంశీ అనే మూగ బాలుడితోపాటు ఏడాది వయసుగల హేమాంజలి అనే చిన్నారి వున్నారు.

మారెన్న ఆత్మహత్యపై పలు అనుమానాలు: భార్యను చంపిన తరువాత మారెన్న రాత్రి రెండు గంటల సమయంలో చీకట్లో గ్రామానికి దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలోని పొలానికి వెళ్లి అక్కడ చింతచెట్టుకు తన చొక్కా, బనియన్లతో ఉరి బిగించుకొని చనిపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

27నుంచి కన్యాకుమారి భక్తులకు శ్రీవేంకటేశ్వరుని దర్శనం



తిరుమల,జనవరి 11ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఇకపై కన్యాకుమారిలో వుంటున్న భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈనెల 27వతేదీ కన్యాకుమారిలోని టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో విగ్రహప్రతిష్ట, మహాసంప్రోక్షణ వైదిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతినిస్తారు. తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రం కన్యాకుమారిలో 22.50 కోట్ల రూపాయలతో టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నూతనంగా నిర్మించింది. ఈ ఆలయంలో 27వతేదీ ఆదివారం ఉదయం 7.30గంటల నుంచి 9గంటల మధ్య కుంభలగ్నంలో మహాసంప్రోక్షణ ఘనంగా జరగనుంది. జనవరి 23వతేదీ బుధవారం నుంచి 27వతేదీ ఆదివారం వరకు శ్రీవారి విగ్రహప్రతిష్ట,మహాకుంభాభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

'నలభై ఏళ్లలో చేయని అభివృద్ధి నాలుగేళ్లలో చేశాం'

జన్మభూమి సభలో మంత్రి శిద్దా


మాట్లాడుతున్న మంత్రి శిద్దా

చీమకుర్తి, జనవరి 11, ప్రభాతవార్త: గత నలభై ఏళ్లలో చేయలేని అభివృద్ధి పనులను కేవలం నాలుగేళ్లలోనే తెలుగుదేశం ప్రభుత్వం చేసి చూపిందని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖామాత్యులు శిద్దా రాఘవరావు అన్నారు. చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం జరిగిన 6వ విడత జన్మభూమి మా ఊరు బహిరంగ సభకు చీమకుర్తి నగర పంచాయతీ చైర్మన్ కొత్రపు రాఘవరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి శిద్దా మాట్లాడుతూ జన్మభూమి సభలలో అర్జీలు ఇచ్చే వారి సంఖ్య తగ్గిపోయి, ప్రజలలో సంతృప్తి శాతం అధికంగా పెరిగిపోయిందన్నారు. ఎటువంటి రాజధాని, నిధులు లేకుండా బయటకు వచ్చిన మనం రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తిగా ప్రతి ఒక్కరం కష్టపడాలన్నారు. 2029 కల్లా దేశంలో నెంబర్ వన్, 2050 కల్లా ప్రపంచంలో నెంబర్‌వన్‌గా మనల్ని నిలబెట్టేందుకు సియం ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నారని, పనిచేసే ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో అండగా నిలవాలన్నారు. పేదరికం లేని సమాజం కోసం పలు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, అమరావతి, పోలవరం నిర్మాణం వేగవంతంగా జరుగుతోందని మంత్రి అన్నారు. అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మిస్తున్నామని, ప్రతిపక్షాల కువిమర్శలు మానుకోవాలన్నారు. జిల్లాలో సంతనూతలపాడు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు సాధించి చేయించడంలో బియన్ విజయకుమార్ ముందున్నారని, చీమకుర్తి నగర పంచాయతీ పరిధిలో ఈ నాలుగున్నరేళ్లలో సుమారు 200 కోట్ల రూపాయల పనులు చేయించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కిందన్నారు. వాటర్‌సీ౭ం, అందరికీ గృహాలు, బైపాస్‌రోడ్డు, సిసి రోడ్లు, అన్న క్యాంటీన్ వంటి పథకాలు ఇందులో ఉన్నాయన్నారు. చీమకుర్తి బైపాస్ రోడ్డుకు సమాంతరంగా సాగర్ కాల్వ దక్షిణ కట్టపై మరొక రోడ్డు నిర్మించేలా చర్యలు తీసుకుంటానన్నారు.

నవ్యాంధ్రప్రదేశ్‌కు రిక్తహస్తం చూపిన నరేంద్రమోడీ

టిడిపి రాష్ట్ర కార్యదర్శి డా. సిపాయిసుబ్రమణ్యం


గ్రామసభలో మాట్లాడుతున్న రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం

శ్రీకాళహస్తి, జనవరి 10 ప్రభాతవార్త: రాష్ట్రం విడిపోయిన తర్వాత నవాంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించాల్సిన కేంద్రప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలో రిక్తహస్తం చూపించిందని రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం బోనుపల్లిలో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడానికి ప్రతిష్టాత్మకంగా అధికారులను గ్రామాల్లోకి పంపుతున్నారని వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇదొచక్కని వేదిక అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్రంలో పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో కృషిచేస్తున్నారని ఇందులో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు పరిశ్రమలు వచ్చాయంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోపాటు మాజీ మంత్రి, ఎంఎల్‌ఏ బొజ్జలగోపాలకృష్ణారెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. దేశ ప్రధాన మంత్రిగా ఉన్న నరేంద్రమోడీ దిగజారి మాట్లాడడం ఆయనకు తగదన్నారు. కేంద్రం సహకరించకపోయినా అపరభగీరథుడుగా సిఎం శరవేగంగా ప్రాజెక్టులు పూర్తిచేస్తున్నారన్నారు. కడపలో స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన చేయడంతో పాటు అనంతపురం లోకియా మోటార్ల పరిశ్రమను ఏర్పాటు రాష్ట్రాభివృద్ధికి చిహ్నం అన్నారు. ఇక ప్రతిష్టాత్మకంగా ఉన్న పోలవరం ప్రాజెక్టు పనులు చకచకా సాగుతున్నారు. ఇటీవలే ఈప్రాజెక్టు నిర్మాణం గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం సాదించిందన్నారు. కేంద్రం సహకరించకపోయినా రాష్ట్రం రెండంకెల అభివృద్ధి సాధిస్తోందన్నారు. నదుల అనుసంధానం చేయడం అభినందనీయం అని రాష్ట్రంలో ఉన్న నదులను అనుసంధానం చేసి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడం గొప్ప విషయమన్నారు. త్వరలోనే పులివెందులకు కూడా మంచినీటిని అందించిన ఘనత సిఎం సాధించనున్నారన్నారు

వినాయకుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు..!

ఉరవకొండ, జనవరి 11 ప్రభాతవార్త: అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి అనుకొనివున్న డ్రైవర్స్ కాలనీలోని అశ్వర్థనారాయణుని కట్టలో కొలువుదీరివున్న వినాయకుడి విగ్రహాన్ని శుక్రవారం తెల్లవారుజామున దుండగులు ధ్వంసం చేయడం కలకలం రేపుతోంది. విగ్రహం ధ్వంసం చేయడానికి వచ్చిన దుండగుల్లో ఒకరిని పోలీసులతో కలిసి కాలనీవాసులు పట్టుకోగా మరొకరు పరారీ అయ్యాడు. వివరాల్లోకి వెళితే... కాలనీ ఏర్పాటు సమయంలో పదుల సంవత్సరాల క్రింతం రావి, వేపచెట్లకు అశ్వర్థనారాయణుడి కట్టను నిర్మించి అక్కడ నాగుల విగ్రహాలతోపాటు శ్రీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని డ్రైవర్స్, లక్ష్మినరసింహ కాలనీవాసులు పూజిస్తూ వస్తున్నారు. నిత్యం వేలాది వాహన రాకపోకలతో రద్దీగా వుండే జాతీయ రహదారికి పక్కనే అశ్వర్థ కట్ట వుండగా శుక్రవారం తెల్లవారుజామున దాదాపు 2 గంటల ప్రాంతంలో అక్కడికి చేరుకున్న ఇద్దరు దుండగులు తమవెంట తెచ్చుకున్న రాడ్లతో వినాయకుడి విగ్రహాన్ని ధ్వంసం చేస్తుండగా శబ్దాలు విన్న ఆ ప్రాంతంలో నివశించేవారు తేరుకొని దొంగలు ఏ ఇంటికో కన్నం పెడుతున్నారని భావించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలోనే కొందరు బయటికి వచ్చి చూడగా వారిని చూసిని దుండగులు అక్కడినుండి పారిపోవడానికి యత్నించారు. ఈక్రమంలో దీంతో పోలీసులు అక్కడికి చేరుకోగా కాలనీవాసులు, పోలీసులు దండగులను వెంబడించి ఒకరి పట్టుకోగా మరొకరు పరారయ్యాడు. పట్టుబడ్డ దుండగున్ని కాలనీవాసులు చితకబాది విగ్రహాన్ని ఎందుకు ధ్వంసం చేస్తున్నారని ప్రశ్నించగా తమని కుందుర్పి మండలమని నాకు 5వేల రూపాయలు ఇస్తే విగ్రహం ధ్వంసం చేయడానికి వచ్చానని చెప్పుకురాగా అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

ఆద్యంతం భక్తిభావంతోనే....

తిరుమలలో గడిపిన వైఎస్ జగన్

తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి: ప్రజా సంకల్పయాత్ర విజయవంతంగా ముగించుకుని తిరుమలేశుని దర్శించుకున్న వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆద్యంతం భక్తిభావంతోనే మెలిగారు. తన తిరుమల యాత్రలో ఎక్కడా కూడా అటు మీడియాతోగానీ ఇటు పార్టీ నేతలతో గానీ ఎలాంటి విషయాలు చర్చించలేదు. గురువారం సాయంత్రం 5గంటలకు తిరుమలకు చేరుకున్నప్పటి నుంచి శుక్రవారం ఉదయం 8గంటలకు తిరుమ లలోని శ్రీకృష్ణ అతిధిగృహం నుంచి ఇడుపులపాయకు బయలుదేరి వెళ్ళేవరకు పూర్తిగా భక్తిభావంతోనే వున్నారు. తనపాద యాత్రలో ప్రజల సమస్యలు, తెలుగుప్రజలు సంతోషంగా వుండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిసింది. గురువారం రాత్రి సామాన్య భక్తుడిలా సర్వదర్శనం క్యూలైన్‌లోనే వెళ్ళి శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం అతిధిగృహం నుంచి బయలుదేరి వెళ్ళేముందు అభిమానులు, కార్యకర్తలు పలకరించినా రెండు చేతులు జోడించి నమస్కరించారు. అందరినీ నవ్వుతూ పలకరించి కారులో బయలుదేరి వెళ్ళారు. వైఎస్ జగన్ తిరుమల యాత్రలో ఆయన వెంట వైకాపా నేతలు భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి వున్నారు.

తెలుగురాష్ట్రాల్లో వైభవంగా గోపూజ

నేడు తమిళనాడు,కర్ణాటక.కేరళలో

తిరుమల,జనవరి11ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి హిందూధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉభయ తెలుగురాష్ట్రాల్లో గోపూజ ఘనంగా జరిగింది. ధర్మప్రచారంలో భాగంగా సంక్రాంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణా రాష్ట్రాల్లో ఒక్కో జిల్లాలో 10 ఎంపికచేసిన ఆలయాల్లో గోపూజ కార్యక్రమాన్ని చేపట్టారు. సకల దేవతాస్వరూపమైన గోవు హిందువులకు ఆరాధ్యదేవత. పుణ్యనదీనదాలన్నీ గోవులో మూర్తీభవించి వున్నాయి. గోవు పుణ్యానికి నిలయం, ఈకారణంగానే గోపూజను ఎంతో పవిత్రంగా భావించి నిర్వహించారు. గోవులకు పుసుపు,కుంకుమ రాసి పూలుపెట్టి పూజలుచేశారు. కాగా శనివారం ఉభయతెలుగురాష్ట్రాల్లోని జిల్లా కేంద్రాలతోబాటు తమిళనాడు, కర్నాటక,కేరళ రాష్ట్రాల రాజధానుల్లో గోపూజ మహోత్సవం నిర్వహించనున్నారు. భక్తులు పవిత్రమైన పుణ్యకార్యక్రమంలో పాల్గొనాలని టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్ కార్యదర్శి డాక్టర్ రమణప్రసాద్ కోరారు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం



శుక్రవారం నెల్లూరు జిల్లాలోని బోగోలులో జన్మభూమి-మావూరు ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

❑ 60,596 మందికి డికెటి పట్టాలు పంపిణీ
❑ జన్మభూమి-మావూరు ముగింపు సభలో ఏపి సిఎం

నెల్లూరు(కార్పొరేషన్), జనవరి 11, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజలు తనకు సంపూర్ణ సహకారాలు అందించినందువల్లే అభివృద్ధిని సాధించగలుగుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. గత ఎన్నికల్లో తన మీద నమ్మకంతోనే ప్రజలు టిడిపిని గెలిపించారని పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు జిల్లాలోని బోగోలులో జన్మభూమి-మావూరు ముగింపు కార్యక్రమంలో సిఎం చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 60,596 మందికి డికెటి పట్టాలను అందజేశారు. అనంతరం సిఎం చంద్రబాబు మాట్లాడుతూ 1975లో 66,276 ఎకరాలను పేదలకు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఆయా భూములన్నీ ఇప్పటి వరకు సొసైటీ అధీనంలో ఉన్నాయని తెలిపారు. వీటిని డికెటి పట్టాలుగా మార్చి లబ్ధిదారులకు అందజేశామన్నారు. మొత్తం ఆయా భూముల విలువ 8వేల కోట్లు చేస్తుందని అన్నారు. దీని ద్వారా 60,596కుటుంబాలు లబ్ధిదారులుగా మారారని పేర్కొన్నారు. వీరిలో ఎస్‌సిలు 29,966, ఎస్‌టిలు 8,341, బిసిలు 18,204, ఓసిలు 4,024మంది ఉన్నారని వివరించారు. జిల్లాలోని 10నియోజక వర్గాలకు చెందిన ఆడపడుచులకు పసుపు-కుంకుమ పేరుతో ఈ పట్టాలను గౌరవ ప్రదంగా ఇస్తున్నామన్నారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమం మరెక్కడా జరగలేదని సియం అన్నారు. రక్షా పథకం కింద 120కోట్ల ఖర్చుతో మహిళలకు శానిటరీ న్యాప్‌కిన్స్ అందజేస్తున్నారు. దీని వల్ల మహిళలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. గతంలో జన్మభూమి కార్యక్రమాలకు అనేక అర్జీలు, ఫిర్యాదులు వచ్చాయని, ఇయితే ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు 24వేల 500 కోట్ల రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రుణమాఫీ 4, 5 విడతలకు సంబంధించిన 8వేల కోట్లను త్వరలో ఒకేసారి రైతుల ఖాతాలో జమ చేస్తామన్నారు. రాష్ట్రంలో 2.70కోట్ల మంది జీవితాలకు భీమా సౌకర్యం కల్పించామన్నారు.

ఫిబ్రవరి నుండి పింఛన్ 2వేలకు పెంపు

ఈ యేడాది సంక్రాంతి కానుకగా ఫిబ్రవరి నుంచి వేయి రూపాయల పింఛన్‌ను 2వేల రూపాయలకు పెంచుతున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారా చంద్రబాబునాయుడు వెల్లడించారు. జనవరి నెలతో కలిపి ఫిబ్రవరిలో 3వేల రూపాయలు ఇస్తానని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇంటింటికి స్మార్ట్ ఫోన్లు ఇస్తానని హామీ ఇచ్చారు. దీని ద్వారా తమ పనులను సులువుగా చేసుకోవచ్చని వివరించారు. ఏప్రిల్ నెల నుంచి ఎన్టీఆర్ వైద్య సేవల ఖర్చు 5లక్షలకు పెంచుతున్నట్లు సియం ప్రకటించారు. మత్స్యకారులకు 50సంవత్సరాలకే పింఛన్ సదుపాయం కూడా కల్పించనున్నామన్నారు.

గోదావరి, పెన్నా అనుసంధానం

గోదావరి, పెన్నా అనుసంధానం చేసేందుకు చర్యలు చేపట్టామని సియం చంద్రబాబు అన్నారు. గోదావరి నీళ్ళు సోమశిలకు తేనున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు పనులు 64శాతం పూర్తి అయ్యాయని తెలిపారు.

మోదీ, జగన్‌ల కుట్రలను తిప్పికొడదాం

రాష్ట్రాభివృద్ధిని ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత వైయస్ జగన్‌లు తెలంగాణ సిఎం కెసిఆర్‌తో కలసి అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కష్టకాలంలో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన మోదీ కుట్రపూరితంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. రాజధాని నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టామన్నారు. మోదీ కేవలం మట్టి, నీళ్ల ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. అయినప్పటికీ రాష్ట్రాభివృద్ధితో పాటు పోలవరం రాజధాని నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు సాగుతున్నామన్నారు. అనుభవం లేని వాళ్లను అందలం ఎక్కిస్తే రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతుందని ప్రతిపక్ష నేత జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

నళిని చిదంబరంపై సిబిఐ ఛార్జిషీటు



నళిని చిదంబరం

న్యూఢిల్లీ, జనవరి 11: కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం సతీమణి నళినీ చిదంబరంపై సిబిఐ శారదా చిట్‌ఫండ్ కేసుకు సంబంధించి ఛార్జిషీటును దాఖలుచేసింది. శారదాగ్రూప్ కంపెనీలనుంచి ఆమె రూ.1.4కోట్లు సొమ్మును తీసుకున్నారని, చిట్‌ఫండ కుంభకోణం కేసు నుంచి సుదీప్తసేన్‌ను బైటపడేసేందుకుగాను ఈ మొత్తం స్వీకరించినట్లు సిబిఐ ఆరోపించింది. శారదాసంస్థ అధిపతి సుదీప్తాసేన్‌తో ఆమె నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని, ఇతర నిందితులు కూడా శారదాగ్రూప్‌కంపెనీల నిధులను దుర్వినియోగంచేసేందుకు కైంకర్యంచేసేందుకు ప్రయత్నించారని సిబిఐ ప్రతినిది అభిషేక్ దయాల్ వెల్లడించారు. కేంద్ర మాజీ మంత్రి మాతంగ్ సింహ్ మాజీ భార్య మనోరంజనా సింహ్ సుదీప్తసేన్‌ను నళిని చిదంబరానికి పరిచయం చేసారని, సెబీ, ఆర్‌ఓసి వంటి సంస్థలు చేస్తున్న దర్యాప్తులనుంచి ఆయన్ను కాపాడేందుకుగాను నళిని 1.4 కోట్ల రూపాయలు సొమ్ములు పొందారని 2010-12 సంవత్సరాలమధ్యకాలంలో ఈ తతంగం నడిచిందని అన్నారు.

కోల్‌కత్తాలోని సిబిఐ ప్రత్యేకకోర్టులో ఛార్జిషీటును దాఖలుచేసినట్లు ప్రతినిధి వెల్లడించారు. శారదా గ్రూప్ రూ.2500 కోట్లు ప్రజలనుంచి అత్యధిక వడ్డీ ఇస్తామన్న ఆశచూపించి సేకరించిందని అయితే ఆ మొత్తాన్ని తిరిగి ఇవ్వలేదని సిబిఐ కేసులునమోదుచేసింది. కంపెనీ కార్యకలాపాలను సేన్ 2013లోనే మూసివేసారు.

దీనితో ప్రజలనుంచి వసూలుచేసిన సొమ్మును తిరిగి చెల్లించలేదు. శారదా కుంభకోణానికి సంబంధించి సిబిఐ వరుసగా ఆరవ ఛార్జిసీటును దాఖలుచేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు 2014లో శారదా కేసును సిబిఐ దర్యాప్తుచేపట్టింది.



కూడారై విశేషాలను వివరిస్తున్న ఆలయ ప్రధానార్చకులు

పారిజాతగిరిలో కూడారై మహోత్సవం

జంగారెడ్డిగూడెం, జనవరి 11, ప్రభాతవార్త: జంగా రెడ్డిగూడెం లోని గోకుల తిరుమల పారి జాతగిరి దేవస్థానంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా 27వ రోజు శుక్రవారం కూడారై మహోత్సవాన్ని నేత్ర పర్వంగా, వైభవంగా నిర్వహిం చారు. కూడారై విశేషాలను ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు వివ రించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కూడారై ఉత్సవాన్ని తిలకిం చారు. జంగారెడ్డిగూడేనికి చెందిన నడిపల్లి అంజనరావు దంపతులు ఉభయ దారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్ర మంలో పేరిచర్ల జగపతిరాజు, పోడూరి వెంకట్రావు, దండు ధనరాజు, వికాస తరంగణి సభ్యులు, కార్యనిర్వహణాధికారి ఎంఎస్ఎస్ సంగమేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాదయాత్రకు రాష్ట్రప్రజల బ్రహ్మారథం: కొడాలి నాని

విజయవాడ, జనవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి: 14నెలల పాటు రాష్ట్రంలోని ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర చేసిన వైఎస్సార్సీ అధినేత జగన్ మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా బ్రహ్మ రథం పట్టారని కొడాలి నాని తెలిపారు. శుక్రవారం విజయవాడ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్ ప్రతిపక్ష నేతగా వున్నప్పుడు పాదయాత్ర చేసినప్పుడు చంద్రబాబు వైఎస్‌ను ముఠానాయకుడు, రౌడీ అని ఇష్టంవచ్చినట్లు దుష్ప్రచారం చేశారన్నారు. కానీ 2004లో ప్రజలు వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని గెలిపించి చంద్రబాబుకు బుద్ధి చెప్పారన్నారు.

అదే రీతిలో ఇప్పుడు జగన్ పాదయాత్ర సందర్భంగా ఆ చరిత్ర తిరగ రాయనున్నారన్నారు. 2014 ఎన్నికల్లో వైసిపి పార్టీలో గెలిచిన 23 మంది ఎమ్మెల్యేలను పార్టీలు ఫిరాయిం పులకు ప్రోత్సహించిన సిఎంచంద్రబాబు వారితో రాయించిన లేఖల్లో కొత్తగా ఏమీ చెప్పలేదన్నారు. నరేంద్రమోడీకి నాలుగేళ్లపాటు ఊడిగం చేసిన వ్యక్తి చంద్రబాబు కాదా అని నిలదీశారు. రోశయ్య జగన్ గురించి చెప్పారంటూ నాలుగు గోడల మధ్య జరిగిన అంశాన్ని చెప్పడం తగదన్నారు. చంద్రబాబు అవినీతిపై రు.6లక్షలకోట్లు అవినీతి జరిగిందంటూ వైఎస్ జగన్ పుస్తకాన్ని రిలీజ్ చేశరన్నారు. జగన్ ప్రకటించిన తరువాత రు.2వేలకు పెన్షన్లు చంద్రబాబు పెంచా రన్నారు. వైఎస్ సంకల్పయాత్రను చూసి ఎంత భయపడ్డారో అదే రీతిలో జగన్ పాదయా త్రను చూసి చంద్రబాబు భయపడ్డారన్నారు.

అసెంబ్లీకి వెళ్లకుండా జీతాలు తీసుకుంటున్నారని విమర్శిస్తున్న మీ పోటు గాళ్లు 365 రోజులు అసెంబ్లీలోనే వుంటున్నారా అని ప్రశ్నించారు. మీరు అసెంబ్లీకి వెళ్లని రోజులకు తీసు కున్న జీతాలు తిరిగిస్తే మా జీతాలు మేం తిరిగివ్వడానికి సిద్ధమని సవాల్ విసిరారు. ఇక స్పీకర్ పై వ్యాఖ్యానిస్తూ ఇటువంటి స్పీకర్‌ను ఎక్కడైనా చూశామా అని ప్రశ్నించారు. నాదెండ్ల మనోహర్ మమ్మల్ని 11 నెలలు డిస్క్వాలిఫై చేశారు. దానిపై ఈ సభలో మాకు న్యాయం జరగదని చెప్పి ప్రజలవద్దకు వెళ్లామన్నారు. ఇక జగన్ ఇచ్చిన మాట తప్పని వ్యక్తి అన్నారు. తెలంగాణ ఎన్నికలకు పోటుగాడినంటూ వెళ్లిన నిన్ను తెలంగాణ ప్రజలు గుడ్డలూడదీసి పంపారు. కెసిఆర్ 20 ప్రశ్నలు సంధిస్తే ఒక్క దానికి కూడా నీవు సమా ధానం చెప్పలేదని చంద్రబాబును తూర్పారబట్టారు. ఎన్నికలు దగ్గరకొస్తున్న సందర్భంగా కడప స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారని ఆరోపించారు. ఎక్కడ పడితే అక్కడ శంకుస్థాపన రాళ్లేస్తున్నారని టిడిపిపై ధ్వజమెత్తారు. ఇకపై చిల్లరమాటలు ఆపుచేయాలని చంద్రబాబుకు హితవు పలికారు.

శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, జనవరి11 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో శుక్రవారం భక్తులు మోస్తరుగా వున్నారు. శుక్రవారం ఉదయానికి తిరుమలలో వైకుంఠం-2లో 11 కంపార్టుమెంట్లులో భక్తులు వుండగా సాయంత్రానికి కొంత పెరిగారు. ఎప్పటి కప్పుడు టిటిడి ప్రసారసాధనాల ద్వారా దర్శనసమయం తెలియ జేస్తోంది. సాయంత్రానికి సర్వదర్శనం కోసం భక్తులు వైకుంఠం-2లో 16 కంపార్టుమెంట్లలో నిండివున్నారు. 10 గంటలు దర్శనానికి కేటాయిస్తున్నారు. సాయంత్రం వరకు 42వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

ఎపి దేవదాయ గౌరవ సలహాదారునిగా రామకోటయ్య

విజయవాడ, జనవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి. బిజెపికి చెందిన మాజీ నేతల చెరువు రామకోటయ్యను ఆంధ్రప్రదేశ్ దేవదాయ, ధర్మాదాయ శాఖ కు గౌరవ సలహాదారులుగా ఏపి ప్రభుత్వం శుక్రవారం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

సర్పంచ్‌లకు ఫిబ్రవరి నుంచి మే వరకు శిక్షణ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి / హైదరాబాద్,జనవరి11: ప్రస్తుతం జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు,ఉప సర్పంచు లకు ఫిబ్రవరి,మార్చి,ఏప్రిల్,మే నెలల్లో పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని, గ్రామాలను అద్భుతంగా తీర్చిదిద్దే విష యంలో వారికి సంపూర్ణ అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చే అంశంపై సిఎం కెసిఆర్ ప్రగతి భవన్‌లో శుక్రవారం సమీక్షించారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంచడం లక్ష్యంగా కొత్తగా రూపొందించిన చట్టంపై పంచాయితీలకుఉ అవగాహన కల్పించా లని, ప్రతీ గ్రామ పంచాయతీకి కొత్త చట్టం తెలుగు ప్రతులను పంపించాలని ఆయన సూచించారు. కొత్తగా నియామకమయ్యే పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు కలిసి కట్టుగా పనిచేయడానికి అవసరమైన అవగాహన కల్పించాలని చెప్పారు. కొత్తగా ఎన్నికయ్యే సర్పంచులు మూస పద్దతిలో కాకుండా,గ్రామాల సమగ్ర వికాసానికి పాటు పడే ఉద్యమకారులుగా మారాలని సిఎం ఆకాంక్షిం చారు. 'ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రతీగ్రామానికి ఒక కార్యదర్శిని నియమించడం కోసం పంచా యతీ కార్యదర్శులు నియామకం కూడా జరుగుతున్నది. గ్రామాభివృద్ధిలో వీరిద్దరి పాత్ర చాలా కీలకం. గ్రామ పంచాయితీలకు విధులు,బాధ్యతలు అప్పగించే విషయంలో కొంత జాప్యం అనివార్యమవుతుంది. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలు జరుగుతు న్నాయి. కేంద్ర ప్రభుత్వం ఓట్ ఆన్ అకౌంట్‌కు పొయే ్య అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం కూడా ఓట్ ఆన్ అకౌంట్‌కే పోతుంది. ఏప్రిల్,మే నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతాయి.ఆ తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెడతాం. ఆ బడ్జెట్ లోనే పంచాయతీలకు నిధులు కేటాయించడం సాధ్యమవుతుంది. ఆలోగా సర్పంచులు,కార్యదర్శులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి, గ్రామాభివృద్ధి కోసం పాటు పడే కార్యకర్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ, ఆస్కి,ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డి తదితర సంస్థల ద్వారా శిక్షణ ఇప్పించాలి' అని సిఎం కెసిఆర్ కోరారు. సిఎం వద్ద జరిగిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, మర్రి జనార్ధన్‌రెడ్డి,కాలే యాదయ్య సిఎంఓ ప్రత్యేక కార్యదర్శి భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎపి సిఆర్‌డిఎ ఎంప్లాయీస్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

విజయవాడ, జనవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి: ఏపిసిఆర్‌డిఏ ఎంపా్లయిస్ అసోసియేషన్ వారు రూపొందించిన 2019 సంవత్సరం డైరీని విజయవాడ ఏపిసిఆర్‌డిఏ కార్యాలయంలో శుక్రవారం నాడు ఏపిసిఆర్‌డిఏ డా చెరుకూరి శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగసంఘనేతలకు, కార్యవర్గానికి, ఉద్యోగులకు అభినందనలందించారు. గతేడాది డైరీ ఆవిష్కరణ సందర్భంగా సంస్థ పురోభివృద్ధికి తీసుకున్న తీర్మానాలు అమలు చేయడానికి కృషి చేశామని, ఈసారి రెండు ఘనవిజయాలు సాధించి చరి త్ర సృష్టించామన్నారు. అమరావతి బాండ్లు-2018 ప్రకటించిన గంటలోపే రు.2వేలకోట్లు నిధులు సమకూరాయని, ఇక హ్యాపీనెస్ట్ తొలివిడత బుకింగ్ రెండు దశల్లో 1200 ప్లాట్లు కొన్ని గంటల్లోనే బుక్కయ్యాయని ఇది ప్రపంచ రికార్డు అన్నారు. ఉద్యోగులంతా శ్రమించి ఎన్నోమైలురాళ్ళు అధిగమించామన్నారు. సిఆర్‌డిఏ స్పెషల్ కమీషనర్ వి రామమనోహరరావు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పనితీరుతోనే సంస్థ ఈ స్థాయికి వచ్చిందన్నారు. ఏపిఎన్‌జిఓ సంఘం పశ్చిమ కృష్ణా అధ్యక్షులు ఏ విద్యాసాగర్‌రావు, సెక్రటరీ ఇక్బాల్, ఏపిసిఆర్‌డిఏ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి ప్రభాకరరావు, జనరల్ సెక్రటరీ ఎం నాగేంద్రరావులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY : Draw No:187 DrawDate on:11/01/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 134160
2nd Prize Rs.7,000/- 50074
3rd Prize Rs.3,500/-
05663 14717 29508 34374 45242
46919 56933 61178 62882 97163
4th Prize Rs.200/-
0064 2769 3125 4273 5205 6326 6619
7426 9023 9161
5th Prize Rs.100/-
1658 2454 2660 3016 3573 4416 5066
9376 9618 9874
6th Prize Rs.50/-
0324 1646 3550 4995 6435 7776 9101
0384 1730 3562 5004 6642 7915 9149
0548 1910 3687 5082 6778 8000 9187
0583 2107 3738 5208 6895 8198 9270
0637 2620 3832 5231 7084 8238 9317
0804 2908 3943 5467 7113 8301 9474
1069 2917 4005 5617 7134 8470 9658
1128 2928 4298 5675 7142 8547 9659
1147 2975 4362 5768 7174 8620 9891
1154 3041 4496 5857 7187 8739 9940
1189 3111 4730 5862 7260 8781
1191 3126 4778 5939 7272 8799
1308 3132 4837 6098 7327 8820
1405 3311 4921 6127 7342 8944
1481 3351 4932 6149 7719 8947

KUIL SERIES
1st Prize Rs.50,000/- 666533
2nd Prize Rs.7,000/- 90713
3rd Prize Rs.3,500/-
00128 08577 38944 47247 53072
54183 55971 83892 85338 94293
4th Prize Rs.200/-
0310 1932 2603 4834 4848 5885 6480
6634 6791 9342
5th Prize Rs.100/-
0483 1218 1976 2263 2810 4508 7026
7428 7845 9132
6th Prize Rs.50/-
0006 1816 3335 4756 6090 7363 9244
0243 1823 3381 4769 6276 7544 9312
0250 1890 3636 4933 6291 7605 9336
0274 2062 3674 4938 6345 7629 9448
0279 2332 3710 5067 6422 7831 9647
0399 2431 3719 5202 6431 8190 9661
0460 2616 3720 5234 6464 8243 9712
0591 2692 3786 5275 6602 8501 9714
0939 2728 3917 5377 6885 8518 9729
1133 2783 4062 5396 7009 8678 9843
1195 2921 4238 5543 7035 8770
1244 2965 4338 5558 7100 8892
1336 3005 4665 5707 7110 8902
1391 3067 4666 5882 7250 9007
1645 3327 4698 5913 7294 9229

ROSA DEER GOLD FRIDAY : Draw No:187 DrawDate on:11/01/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 436745
2nd Prize Rs.7,000/- 01124
3rd Prize Rs.3,500/-
25598 35365 44341 52239 74810
77894 86505 87560 91900 93810
4th Prize Rs.200/-
0601 0624 4439 5579 5963 6151 6181
6230 8241 8659
5th Prize Rs.100/-
0095 0612 0805 0806 1184 5454 6324
6911 7679 9141
6th Prize Rs.50/-
0063 1032 2824 4687 5662 7333 8625
0076 1153 2898 4692 5800 7351 9074
0113 1295 3128 4774 5817 7541 9106
0118 1361 3176 4805 6142 7568 9240
0201 1400 3563 4914 6173 7580 9563
0255 1571 3667 4953 6283 7671 9586
0360 1740 3675 5030 6302 7720 9660
0391 1827 3867 5046 6404 7803 9757
0402 2065 4030 5048 6498 7867 9836
0410 2150 4079 5089 6560 7940 9994
0551 2192 4136 5097 6591 7971
0664 2196 4157 5243 6640 7998
0841 2357 4365 5312 6646 8025
0859 2448 4459 5399 6689 8431
0961 2543 4683 5536 6757 8499

DEER SERIES
1st Prize Rs.50,000/- 354352
2nd Prize Rs.7,000/- 99379
3rd Prize Rs.3,500/-
00617 45560 51148 57135 68641
75872 80576 88193 95974 98112
4th Prize Rs.200/-
0581 3252 3379 3961 4916 5419 5926
6059 9204 9803
5th Prize Rs.100/-
1116 1825 1933 3602 3715 5794 6205
6397 8756 9926
6th Prize Rs.50/-
0027 0819 2180 3130 5020 6313 9217
0092 1012 2190 3198 5091 6695 9338
0159 1042 2201 3297 5101 6972 9370
0248 1083 2238 3318 5113 7146 9485
0299 1129 2377 3565 5247 7262 9510
0329 1156 2435 3615 5253 7324 9559
0334 1322 2495 3654 5375 7381 9603
0370 1413 2510 3932 5387 7465 9650
0509 1453 2516 3997 5442 7592 9804
0522 1553 2608 4124 5528 8108 9957
0527 1578 2744 4184 5612 8296
0538 1595 2745 4214 5652 8612
0677 1617 2805 4482 5823 8680
0717 1710 2950 4500 5916 8827
0795 1875 2999 4980 6270 9061

THANGAM NALLANERAM CHARM FRIDAY
Draw No:187 DrawDate on:11/01/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 917948
2nd Prize Rs.7,000/- 57012
3rd Prize Rs.3,500/-
04830 12016 17201 18119 41640
51656 54296 83103 91200 93572
4th Prize Rs.200/-
0003 0322 0824 4015 5025 7274 7397
7640 7898 9120
5th Prize Rs.100/-
0222 1783 2575 2623 4067 4212 5347
5747 5865 6997
6th Prize Rs.50/-
0091 1608 3092 4444 6307 8005 9202
0148 1792 3346 4539 6334 8050 9261
0406 1919 3458 5017 6558 8055 9409
0426 1936 3516 5038 6652 8169 9491
0605 2038 3585 5076 6693 8230 9680
0737 2092 3606 5116 6907 8260 9740
0845 2125 3683 5549 7037 8331 9743
1082 2218 3814 5763 7308 8619 9802
1316 2714 3921 5815 7369 8673 9823
1347 2742 3973 5831 7412 8732 9866
1401 2782 3987 5859 7444 8785
1403 2799 4133 5986 7487 8945
1450 2807 4169 6101 7597 8988
1480 2979 4261 6177 7698 9038
1535 2981 4403 6221 8002 9162

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 921494
2nd Prize Rs.7,000/- 01596
3rd Prize Rs.3,500/-
14147 17841 19751 23532 25349
36344 50597 57471 81172 96857
4th Prize Rs.200/-
0278 4547 5368 5856 6888 7062 7864
8776 9081 9371
5th Prize Rs.100/-
2078 2084 3286 3706 4024 4877 6524
6753 7129 9026
6th Prize Rs.50/-
0189 1844 3504 4876 5906 7570 8917
0349 1881 3520 4883 5935 7637 8929
0389 1894 3649 4899 6103 7757 8986
0712 1972 3709 4943 6110 7761 9055
0926 2141 3893 4949 6360 7942 9264
1360 2224 3905 5032 6624 8076 9268
1394 2265 4125 5098 6747 8172 9414
1439 2271 4204 5270 6863 8258 9541
1452 2369 4220 5277 6883 8326 9682
1505 2647 4527 5305 6945 8373 9700
1562 2656 4536 5330 7015 8479
1572 2754 4545 5773 7063 8522
1597 3054 4609 5792 7211 8541
1599 3062 4713 5806 7313 8565
1776 3406 4852 5879 7321 8689

KUMARAN VISHNU STORM FRIDAY
Draw No:187 DrawDate on:11/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 465571
2nd Prize Rs.7,000/- 11916
3rd Prize Rs.3,500/-
27635 31958 39310 49343 52502
68821 78245 85519 87824 96047
4th Prize Rs.200/-
0780 2143 2183 4213 5762 6413 6802
7584 7815 8752
5th Prize Rs.100/-
0105 0301 0341 3055 3248 3678 3826
6460 6717 7083
6th Prize Rs.50/-
0065 1699 2989 4655 5705 6828 8349
0094 1716 3057 4744 5782 6916 8474
0202 1822 3112 4753 5807 7115 8697
0396 1882 3239 4884 5845 7159 8904
0630 2012 3365 4898 6094 7303 8946
0726 2015 3404 4954 6239 7316 8949
0807 2050 3503 5015 6269 7602 9057
0933 2051 3755 5035 6351 7706 9080
0996 2221 3923 5107 6466 7779 9339
1179 2337 4011 5248 6545 8004 9938
1491 2544 4012 5280 6675 8051
1521 2642 4101 5327 6702 8063
1628 2704 4319 5342 6756 8319
1666 2727 4576 5506 6763 8339
1689 2909 4619 5507 6796 8345

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 769883
2nd Prize Rs.7,000/- 19605
3rd Prize Rs.3,500/-
08539 24049 24791 29859 76554
85610 89594 90937 93021 95643
4th Prize Rs.200/-
0789 2558 4072 4130 6418 6687 8212
8569 9207 9332
5th Prize Rs.100/-
0156 1866 3326 4656 5957 6395 6590
8062 8220 9602
6th Prize Rs.50/-
0078 1444 2778 4522 5925 8033 9447
0176 1502 2902 4550 5990 8114 9529
0296 1523 2915 4639 6349 8202 9556
0304 1557 2970 4712 6368 8368 9662
0440 1625 2992 4772 6442 8371 9691
0479 1753 3528 4796 6532 8426 9769
0567 1863 3758 5002 6537 8449 9788
0671 1930 3767 5018 6809 8484 9833
0828 1941 3770 5085 6958 8485 9868
0918 2323 3859 5100 7139 8527 9893
0997 2359 4028 5181 7180 8791
1077 2485 4262 5215 7372 8888
1131 2533 4308 5260 7641 8951
1186 2683 4332 5441 7767 9122
1258 2712 4441 5911 7866 9128

SWARNALAXMI DIAMOND FRIDAY
Draw No:187 DrawDate on:11/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 741910
2nd Prize Rs.7,000/- 17668
3rd Prize Rs.3,500/-
18354 29941 32807 33303 43984
47155 53280 83062 86268 91047
4th Prize Rs.200/-
0080 0229 0472 2723 3829
4412 5198 7040 8692 9821
5th Prize Rs.100/-
1952 2099 2186 2820 3480
4043 4975 7045 8079 9599
6th Prize Rs.50/-
0085 0620 1512 2925 3374 3765 4372 5210 5826 6434 7317 7729 8707 9311 9962
0186 0685 2006 2947 3411 3773 4615 5216 6131 6568 7344 8038 8709 9440 9978
0306 0797 2206 2967 3445 3815 4674 5263 6163 6751 7352 8167 8805 9461
0320 0833 2225 3035 3456 4023 4870 5404 6219 6903 7354 8240 8851 9471
0335 1299 2411 3200 3537 4275 4964 5525 6362 6906 7502 8250 8860 9531
0390 1312 2507 3271 3570 4305 5014 5625 6382 6930 7644 8303 8886 9651
0545 1482 2722 3275 3594 4343 5064 5750 6421 6966 7712 8705 9096 9884

శ్రీకాకుళం సీతంపేటలో రేపటి నుంచి 15 వరకు ఏరో స్పేస్ ఫెస్టివల్

ప్రభాతవార్త, విశాఖపట్నం: శ్రీకాకుళం జిల్లా సీతంపేటలో ఎన్టీఆర్ అడ్వంచర్ పార్కులో జనవరి 13 నుంచి 15 దరకూ ఏరో స్పేస్ ఫెస్టివల్స్ నిర్వహి స్తున్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా కలెక్టరు ధనుం జయరెడ్డి, జిల్లా టూరిజం కౌన్సిల్, సీతంపేట ఐటీడీఏ సంయుక్తంగా నిర్వహి స్తున్నారు.

నిర్వహణ నిమిత్తం శ్రీకాకుళం కలక్టరేట్ రూ. 50 లక్షలు, సీతంపేట ఐటీడీఏ రూ. 30 లక్షలు ఖర్చు చేస్తున్నారు. పారామోటరింగ్ యూనిట్లు 6, పవర్డ్ హ్యాంగ్డ్ గ్లైడర్, హాట్ ఎయిర్ బెలూన్లు, పారా సెయిలింగ్, రిమోట్ కంట్రోల్ ఫ్లైయింగ్ తదితర వాటిలో పాల్గొనేందుకు దేశం నలుమూలల నుంచి 15 మంది పైలట్లు, 40 మంది సహాయక సిబ్బంది పాల్గొంటున్నట్లు ఐటీడీఏ పీఓ లోతేటి శివశంకర్ శుక్రవారం విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. పర్యాటకుల అభిరుచి మేరకు తగిన రుసుముతో పారా మోటరింగ్, పవర్డ్ హ్యాండ్ గ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్, పారా సెయిలింగ్ తదితర అంశాలలో పాల్గొనవచ్చని చెప్పారు. టికెట్స్‌ను సీతంపేటలోని పార్కు వద్ద గానీ ఆన్‌లైన్‌లో గానీ తీసుకోవచ్చని పీవో చెప్పారు. సమావేశంలో పాల్గొన్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఈ కార్యక్రమానికి సంబంధించి సాహసం సేయరా డింభకా అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో విశాఖ జేసీ సృజన కూడా పాల్గొన్నారు.

ఇక బిజెపికి సిన్మా చూపిస్తాం

జగన్ కేసుల మాఫీ కోసమే మోడీని విమర్శించడం లేదు : మంత్రి లోకేష్

అమరావతి,జనవరి11,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర విభజనహామీ చట్టాన్ని,ప్రత్యేకహోదాని విస్మరించిన బిజేపికి ఇక ఏపిలో సిన్మా చూపిస్తామని,ప్రధాని నరేంద్ర మోదీ ఒక నియంతలా ఒక మోనార్క్‌లా వ్యవహరిస్తున్నారని,ప్రతిపక్ష నేత వైసీపీ అధినేత వైఎస్ జగనో ్మహనరెడ్డి కేసుల నుంచి బయట పడడానికి మోదీపై నోరుమెదపడం లేదని శుక్రవారం ఐటి,పంచాయితీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నిప్పులు చెరిగారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్ళు శ్రమిస్తుంటే కొత్త రాష్ట్రాని ్న అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలు అర్హులందరికి దక్కే విధంగా ఆహర్నిశలు కృషిచేస్తున్నారని ప్రధాని మోదీ ప్రతిపక్షనేత జగన్‌లు విమర ్శలకే పరిమితమయ్యారని లోకేష్ ఆరోపించారు.వైసీపీ అధినేత రాష్ట్రానికి మోదీ అన్యాయం చేస్తున్నారని తెలిసికూడా మోదీపై ఒక్క విమర్శ కూడా చేయకుండా రాష్ట్ర సమస్యలపై కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై జగన్‌కు ప్రశ్నించే దమ్ము,ధైర్యం లేదని ఆయన చేసిన పాదయాత్రలన్నీ ప్రజలకు ఉపయోగపడేవి కావని ఎంతసేపు ప్రభుత్వంపై విమర్శలు చేయడమే ఆయన పనికట్టుకున్నట్లు లోకేష్ ఆరోపించారు.ప్రజాసంకల్పయాత్ర ముగింపు సందర్భంగా ప్రధానిపై పల్లెత్తుమాట కూడా మాట్లాడకుండా విభజనచట్టం అమలుకాని ప్రత్యేకహోదాపై మోదీ అనుసరిస్తున్న తీరుపై కాని జగన్ ప్రస్తావించకపోవడంపై ఆయనకు కేసులపై ఉన్న భయమేనని లోకేష్ స్పష్టంచేశారు.

ఒఆర్ఆర్‌పై ప్రమాదం

అంబులెన్స్‌కు ఢీకొట్టిన కారు: ముగ్గురు మృతి

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి: హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: ఔటర్ రింగ్‌రోడ్డుపై శుక్రవారం తెల్లవారుజామున ఘోరరోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో నలుగురు తీవ్ర గాయలకు గురికాగా వారిని వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్‌స్టేషన్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా గంగావతి పట్టణానికి చెందిన దంపతులు వెంకటేశ్వరరావు(60), సుబ్బలక్ష్మి(55), డ్రైవర్ శివ(35)లుగా గుర్తించారు. ఏలూర్‌లో వైద్యం చేయించుకుని గంగావతికి వెళ్తుండగా మార్గమధ్యంలోనే ఔటర్ రింగ్ రోడ్డు రావిరాల -బొంగులూర్ గేటు సమీపంలో కారు అదుపు తప్పి అంబులెన్స్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అంబులెన్స్‌లో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురు తీవ్రగాయాలకు గురయ్యారు. ఈప్రమాదానికి గల కారణం శంషాబాద్ నుంచి బొంగులూర్ వస్తున్న కారు డ్రైవర్ అజాగ్రత్త, నిద్రమత్తులో ఉండడం వలనే కారు అతివేగంతో అంబులెన్స్‌లను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమిక అంచనకు వచ్చినట్లు సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ఆధిభట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈప్రమాదానికి పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన అంబులెన్స్ వాహనం

నేడే ఆసీస్-భారత్ తొలి వన్డే



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: ఆసీస్ గడ్డపై మూడు వన్డేల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. సిడ్నీ వేదికగా శనివారం ఉదయం 7.50గం.ల నుంచి తొలి వన్డే ప్రారంభం కానుంది. ఈ వన్డేకోసం ఆతిథ్య జట్టు తుది జట్టును శుక్రవారం ప్రకటించగా.... టీమిండియా తుదిజట్టుపై డైలమాలో ఉంది.

జట్టును ప్రకటించిన ఆస్ట్రేలియా...

టీమిండియా తుదిజట్టుపై డైలమా...



జట్టును ప్రకటించిన ఆస్ట్రేలియా....

8ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా క్రికెటర్ పీటర్ సిడ్డిల్ వన్డే ఆడబోతున్నాడు. ఆరోన్‌ఫించ్‌తో కలిసి అలెక్స్ క్యారీ ఓపెనింగ్ బ్యాటింగ్‌కు రానున్నాడు. తుది జట్టుకు ఎంపికైన పీటర్ సిడ్డిల్ అరుదైన ఘనత సాధించాడు. చాలారోజుల అనంతరం ఆస్ట్రేలియా జట్టు తరుపున ఆడబోతున్న క్రికెటర్‌గా నిలిచాడు. పీటర్ సిడ్డిల్ చివరగా ఆస్ట్రేలియా తరుపున వన్డే మ్యాచ్ నవంబర్ 9, 2010లో ఆడాడు. పీటర్ సిడ్డిల్ తన చివరి వన్డేని ఏ మైదానంలో అయితే ఆడాడో అదే మైదానంలో తిరిగి బరిలోకి దిగుతుండటం విశేషం. అంతకుముందు ఈ రికార్డు టిమ్ జోహ్రెర్ పేరిట ఉంది. 1986ఆసీస్ తరుపున వన్డే ఆడిన టిమ్ ఆతర్వాత మళ్లీ 1994లో తుది జట్టుకు ఎంపికయ్యాడు. అంటే ఆరు సంవత్సరాల 282రోజుల తర్వాత మళ్లీ తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. అదే పీటర్ సిడ్డిల్ విషయానికి వస్తే ఎనిమిదేళ్ల గ్యాప్ ఉండటం విశేషం.

తొలివన్డేకు ఆసీస్ జట్టు: అలెక్స్ క్యారీ, ఆరోన్ ఫించ్ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, షాన్ మార్ష్, పీటర్ హ్యాండ్స్ కోంబ్, మార్కస్ స్టోయినిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, జాసన్ బెహ్రాన్‌డార్ఫ్, పీటర్ సిడ్డిల్, నాథన్ లియాన్, రిచర్డ్‌సన్.

డైలమాలో టీమిండియా...

సిడ్నీ వన్డేకి భారత్ తుదిజట్టుపై డైలమా ఇంకా కొనసాగుతోంది. ఇటీవల 'కాఫీ విత్ కరణ్' టాక్ షోలో వివాదాస్పద వ్యాఖ్యలు



చేసిన హార్థిక్ పాండ్యా, కెఎల్ రాహుల్‌పై రెండు వన్డేల నిషేధం విధించిన నేపథ్యంలో తుది జట్టు ఎంపికపై టీమిండియాకి స్పష్టత రావడం లేదు. ఈ ఇద్దరిని తప్పించడంతో దినేశ్‌కార్తీక్, కేదార్ జాదవ్‌కి మార్గం సుగమం కానుంది. హార్థిక్ పాండ్యా, కెఎల్ రాహుల్‌ని పక్కన పెడితే...తొలి వన్డేకి భారత జట్టు ఇలా ఉండే అవకాశం ఉంది. ఓపెనర్లుగా రోహిత్ శర్మ, శిఖర్ ధావన్...ఆ తర్వాత మూడో స్థానంలో కోహ్లి, నాలుగో స్థానంలో అంబటి రాయుడు,ఆ తర్వాత దినేశ్ కార్తీక్, కేదార్ జాదవ్, మహేంద్రసింగ్ ధోని బ్యాటింగ్ ఆర్డర్‌లో వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇక బౌలింగ్ విభాగంలో భువనేశ్వర్, ఖలీల్ అహ్మద్, మహ్మద్ షమీ లేదా సిరాజ్‌తో పాటు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఉండే అవకాశం ఉంది. ఇటీవల నాలుగు టెస్టుల సిరీస్‌ని 2-1తో చేజిక్కించుకున్న టీమిండియా పూర్తి ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంది.

భారత వన్డే జట్టు: విరాట్ కోహ్లి (కెప్టెన్), రోహిత్ శర్మ (వైస్‌కెప్టెన్),

ఒక్కసారి రిటైరైతే మళ్లీ బ్యాట్ పట్టను: కోహ్లి



సిడ్నీ: అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాక ఎంతోమంది ఆటగాళ్లు లీగ్ టోర్నీలు ఆడుతుండటం చూస్తూనే ఉంటాం. దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఎబి డివిలియర్స్, న్యూజిలాండ్ మాజీ ఆటగాడు బ్రెండన్ మెక్ కల్లమ్ ఈకోవలోకి వస్తారు. అయితే టీమిండియా సారథి విరాట్ కోహ్లి మాత్రం ఇందుకు భిన్నమట. ఒక్కసారి అంత ర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాక ఇక మ్యాచ్‌ల వైపు కన్నెత్తయినా చూడనని అంటున్నాడు. ఆసీస్‌తో వన్డే సిరీస్ శనివారం నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోహ్లి పాల్గొని మాట్లాడాడు. అక్కడ మీడియా అడిగిన ప్రశ్నకు కోహ్లి ఈవిధంగా సమాధానమిచ్చాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాక మైదానం వైపు కన్నెత్తయినా చూడను. వీడ్కోల ం పలికారు. లీగ్ టోర్నీలు ఆడటానికి నాకు ఆసక్తిలేదు. ఇప్పటివరకు నేను సరిపడా క్రికెట్ ఆడేశాను. గత ఐదేళ్లలో నేను ఆడాలనుకున్న దానికంటే ఎక్కువేఆడాను. ఇక రాబోయే మ్యాచ్‌లనుబాగానే ఆడతాను. ఇప్పుడు ఇంతకంటే ఎక్కువగా ఏం మాట్లాడలేను. వీడ్కోలు పలికాక మాత్రం ఇక బ్యాట్ ఎత్తుకోనని తెలిపాడు. టీమిండియా గురించి మాట్లాడుతూ...వన్డే ఫార్మట్లో టీమిండియా బ్యాటింగ్ ధృడంగా ఉంది. జట్టులో ఎంతోమంది ప్రతిభావంతులున్నారు.

పాండ్యా, రాహుల్‌పై వేటు...



సిడ్నీ: ఎంత ఎదిగినా ఒదిగి లేకపోతే అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందనేది భారత క్రికెటర్లు హార్థిక్ పాండ్యా, కెఎల్ రాహుల్‌ల విషయంలో రుజువైంది. అంతర్జాతీయ క్రికెటర్లమనే సోయి మరిచిన ఈ యువ ఆటగాళ్లు ఓ టివి షోలో మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి సర్వత్రా విమర్శలు ఎదుర్కొంటున్నారు. విమర్శలే కాదు....కెప్టెన్ కోహ్లి, బిసిసిఐ అధికారుల ఆగ్రహానికి కూడా గురయ్యారు. అంతేకాకుండా ఇప్పుడు జట్టులో చోటు కూడా కోల్పోయినట్లు తెలుస్తోంది. శనివారం ఆస్ట్రేలియాతో జరగబోయే తొలి వన్డేకు టీమ్ మేనేజ్‌మెంట్ ఈ ఇద్దరి ఆటగాళ్లను పక్కన పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఇక ఇప్పటికీ ఈ తరహా వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదని వారిపై వెంటనే రెండు వన్డేల నిషేధం విధించాలని పరిపాలక కమిటీ (సిఓఏ) ఛైర్మన్ వినోద్ రాయ్ బిసిసిఐకి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే పాండ్యా,రాహుల్‌పై తొలి వన్డేలో వేటుపడినట్లు తెలుస్తోంది. ఇక ఆసియాకప్‌లో గాయపడిన పాండ్యా...వెస్టిండీస్, ఆస్ట్రేలియాలతో సిరీస్‌లకు దూరమైన విషయం తెలిసిందే. ఆసీస్‌తో మూడో టెస్టుకే సెలెక్టర్ల నుంచి పిలుపునందుకున్నప్పటికీ తుది జట్టులో అవకాశం లభించలేదు. ఈనేపథ్యంలో శనివారం ప్రారంభమ్యే వన్డే సిరీస్‌తోనైనా తన పునరాగమనాన్ని ఘనంగా చాటాలని భావించిన పాండ్యాకు నిరాశ ఎదురైంది.

రెండో ఏడాది కోహ్లినే టాప్...

న్యూఢిల్లీ: దేశంలో అత్యధిక బ్రాండ్ విలువ కలిగిన సెలబ్రిటీల జాబితాలో వరుసగా రెండో ఏడాది విరాట్ కోహ్లి అగ్రస్థానంలో నిలిచాడు. గతేడాదితో పోలిస్తే 2018లో కోహ్లి బ్రాండ్ విలువ 18శాతం పెరిగి 170.8 మిలియన్ డాలర్లకు (సుమారు రూ.1200కోట్లు) చేరింది. డఫ్ అండ్ ఫెల్ప్స్ అనే సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం...గతేడాది నవంబర్ వరకు కోహ్లి ఖాతాలో 24 బ్రాండ్లు ఉన్నాయి. వివిధ వాణిజ్య సంస్థలకు చేస్తున్న ప్రచారాన్ని లెక్కలోకి తీసుకుంటూ ప్రముఖ గ్లోబల్ వాల్యూయేషన్, కార్పొరేట్ ఫైనాన్స్ సలహాదారు సంస్థ' డఫ్ అండ్ ఫెల్ప్స్' తాజా నివేదిక ఇచ్చింది. దీని ప్రకారం 18 శాతం పెరుగుదలతో కోహ్లి తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు.ఇక ధోని (రూ.189కోట్లు) 12వ స్థానంలో, బ్యాడ్మింటన్ స్టార్ పివి సింధు (రూ.152కోట్లు) 15వ స్థానంలో ఉన్నారు. కాగా, మొత్తం 20సెలబ్రిటీలతో కూడిన ఈజాబితాలో బాలీవుడ్ నటులే ఉండటం విశేషం.

ఆకట్టుకున్న సత్యసాయి విద్యార్థుల క్రీడా విన్యాసాలు

పుట్టపర్తిటౌన్, జనవరి 11 ప్రభాతవార్త: సత్యసాయి విద్యార్థులు నిర్వహించిన క్రీడా విన్యాసాలు సభికులను ఆకట్టుకున్నాయి. శుక్రవారం పుట్టపర్తిలోని హిల్‌వివ్ స్టేడియంలో 38వ క్రీడా విన్యాసాలు ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యాయి. సత్యసాయి బృందావన్ క్యాంపస్ విద్యార్థులు బ్రాస్‌బాండ్‌తో సత్యసాయినాతున్ని సభాప్రాంగణానికి తీసుకురాగా అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలు ప్రారంభించారు. ప్రశాంతి నిలయం క్యాంపస్‌తోపాటు అనంతపురం బృందావన్, మొద్దనహళ్లి, వైట్‌ఫీల్డ్ క్యాంపస్‌లకు చెందిన విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు. క్రీడా జ్యోతి అనంతరం అన్ని క్యాంపస్‌లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పతాకాలతో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం సత్యసాయి ప్రశాంతి నిలయం విద్యార్థులు నిర్వహించిన జిమ్నాస్టిక్ చూపరులను అమితంగా ఆకట్టుకుంది. బృందావన్ క్యాంపస్ విద్యార్థులు నిర్వహించిన ద్విచక్రవాహన విన్యాసాలు ఒళ్లు గగ్గురు పొడిచే విధంగా చూపరులకు కనువిందు చేసింది. 8 గంటల నుంచి 10 గంటల వరకు పలు రకాల క్రీడా విన్యాసాలు నిర్వహించిన తీరు సబికులను అబ్బురపరిచాయి. అనంతరం సాయంత్రం 4 గంటల నుంచి 6.30 గంటల వరకు శ్రీమతి ఈశ్వరమ్మ హైస్కూల్ విద్యార్థులు, ప్రైమరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, ముద్దనహళ్లి విద్యార్థులు అనేక క్రీడా విన్యాసాలు నిర్వహించారు. ఈ క్రీడా వినాయసాలు తిలకించడానికి విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు పుట్టపర్తి పట్టణ వాసులు సమీప గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో హిల్వ్యూ స్టేడియం కితకితలాడింది.

విశాఖలో వరల్డ్ బీచ్ వాలీబాల్ టోర్నీ

ప్రభాతవార్త, విశాఖపట్నం : బీచ్ వాలీబాల్ డబుల్ జెండర్ వరల్డ్ టూర్ ఈవెంట్ విశాఖలో జరుగనుంది. ఫిబ్రవరి 28 నుంచీ మార్చి 3వ తేదీ వరకూ విశాఖ రామకృష్ణా బీచ్‌లో వరల్డ్ బీచ్ వాలీబాల్ టోర్నీ నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టోర్నీ లోగో మస్కట్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భారత వాలీబాల్ సమాఖ్య కార్యదర్శి జనరల్ రామావతార్ సింగ్ జాఖర్ టోర్నీ వివరాలను వివరించారు. ఈ టోర్నీలో 32 దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. ప్రపంచ వాలీబాల్ సమాఖ్య నిబంధనల మేరకు జరిగే ఈ పోటీలకు నాలుగు వాలీబాల్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. రెండు కోర్టులు మ్యాచ్‌లకు, రెండు కోర్టులు సాధనకు వినియోగిస్తామని చెప్పారు. భారత వాలీబాల్ రంగానికి విశేష సేవలందించడమే కాకుండా విశాఖలో వరల్డ్ బీచ్ వాలీబాల్ టోర్నీ నిర్వహించాలని తపించిన దివంగత క్రీడాకారుడు కోదండరామయ్యకు ఈ టోర్నీని అంకితమిస్తున్నామన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.